వారసత్వ గత వారంలో జరిగిన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 196 పేజీలు: 10+4 వెల: 6.50

కోలకతా డాక్టర్ హత్య కేసుపై సిబిఐ దర్యాప్తు 5లో

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై హత్య కేసు

# 8నెలలు నైపుణ్య గణన

## రాష్ట్రంలో 3.54 కోట్ల మంది పనిచేసే వయసున్న ప్రజలు

## అవసరమైన శిక్షణతో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

## విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబర్ ఇచ్చేందుకు యత్నం

## సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్త ప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి రంగంపై యువత దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఉద్బోదించారు. స్కిల్స్, క్రియేటివ్‌ను పెంపొందించే దిశలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వస్తోందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపర్చే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో వివిధంశాలపై మంగళవారం చంద్రబాబు వరుస సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో స్కిల్ డెవల్మెంట్ పై సమీక్ష చేస్తూ వివిధ వర్గాల నైపుణ్యాలను లెక్కించాలన్నారు. అవసరమైన శిక్షణ ద్వారా వారికి మంచి ఉపాధి, ఉద్యోగాలు మెరుగైపర్చాలన్నది నైపుణ్య గణన లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నైపుణ్య గణన చేపట్టబోతోంది. ఇందుకు రూపొందించిన విదివిధానాలపై అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణనపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.60 కోట్ల కుటుంబాల్లో 3.54 కోట్ల మంది పనిచేసే వయసు ఉన్న ప్రజలు ఉన్నారు. వారి నైపుణ్యాన్ని గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీనికోసం 40 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అన్నారు. స్కిల్ గణన కోసం మొత్తం 8 నెలల సమయం పడుతుందని దీనిలో కేవలం సర్వేకి 55 నుంచి 70 రోజులు పడుతుందని అంచనా వేసినట్టు అధికారులు వివరించారు. బేసిక్ స్కిల్ ప్రొఫైల్,డొమైన్ స్కిల్స్ క్రాస్ ఫంక్షనల్ స్కిల్స్ పై గణన చేయాలని అన్నారు. డోర్ టుడోర్, మీ సేవ కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్ వంటి 4విధానాల ద్వారా స్కిల్ సెన్సస్ చేయవచ్చని ప్రతిపాదించారు. ఇప్పటికే ఉన్న నిపుణ అనే పోర్టల్ ద్వారా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టవచ్చని అధికారులు వివరించారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కూడా సంప్రదించి నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. మరికొంత కసరత్తు తరువాత నైపుణ్య గణన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చేపట్టనుంది. విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబరు ఇచ్చేలా చూడాలి అని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఉస్తామని చెప్పాం. ప్రస్తుతం వర్చువల్ ఉద్యోగాలకు డిమాండ్‌ఉంది. ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలి. కనీసం, సరాసరి జీతం నిర్ణయించి, అంత ఇస్తే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. నైపుణ్యాలు అందించి మరో స్థాయికి ఉద్యోగులను తీసుకెళ్తే అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ తరహా ఇన్నోవేటివ్ పథకాన్ని తీసుకురావాలి. తద్వారా 5-10 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. దేశంలో ఎవ్వరూ దీన్ని రూపొందించలేదు. దేశంలో ముఖ్యమైన 100మందిని పిలిచి ముందు వర్క్ షాపు పెడదాం. అందరూ ఆమోదం తెలిపిన తర్వాత పాలసీ తయారు చేద్దాం. గతప్రభుత్వం ఈ టెక్నాలజీని వినియోగించుకోలేదని రాష్ట్రంలో కాగితరహిత క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వంనిర్ణయించిందని సీఎంచంద్రబాబు నాయుడు >>2



న్యూఢిల్లీలో పంద్రాగస్టుకు ముస్తాబైన ఎర్రకోట

# పంద్రాగస్టుకు ప్రధాని కానుక?

### వరుసగా 11వ సారి జాతీయపతాకం ఎగురవేయనున్న ప్రధాని

### వేడుకలకు ముస్తాబైన ఎర్రకోట

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** పంద్రాగస్టు వేడుకలకోసం ఎర్రకోట ప్రాంతం ముస్తాబు అవుతోంది. 78వ స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి ప్రత్యేక స్నిఫర్ రైఫిల్స్ వినియోగిస్తున్నారు. ఎర్రకోట బురుజుమీదినుంచే ప్రధాని నరేంద్రమోడీ ఈసారి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. ప్రతిసారి ఏదో ఒక >>2

# మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో సోదాలు

### కుమారుడు రాజీవ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు



జోగి రాజీవ్(ఫైల్)

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం తెల్లవారు జాము నుంచి సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్టణంలోని ఆయన నివాసంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పలు అభియోగాలపై జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేటి ఉదయం 5గంటల ప్రాంతంలో ఆకస్మికంగా జోగి రమేష్ ఇంటిని ఏసీబీ అధికారులు చుట్టుముట్టారు. తరువాత తలుపులు తట్టి ఇంట్లోకి ప్రవేశించి తాము ఏసీబీ అధికారులమని తెలిపి తనిఖీలు ప్రారంభించారు. అంబాపురంలోని అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంపై ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సీఐడీ జప్తులో ఉన్న భూములను కొనుగోలు చేసి విక్రయించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలను ఏసీబీ కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ను అదుపులోకి తీసుకుని, గొల్లపూడిలోని ఏసీబీ కార్యాలయానికి తీసుకుని వెళ్ళారు. అక్కడ రాజీవ్‌ను విచారిస్తున్నారు. ఎసీబీ కార్యాలయానికి తరలిస్తున్న సందర్భంలో రాజీవ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసు ఓ కట్టుకథ అన్నారు. తన తండ్రిపై కక్షతో ఈ కేసు పెట్టారన్నారు. జప్తులో ఉన్న భూమిని ఎవ్వరైనా కొంటారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే అంబాపురం అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ పరిధిలో ఏసీబీ సెక్షన్లను చేర్చింది. దాంతో ఏసీబీ తన పని ప్రారంభించింది. ఈ కేసులో ఏ1గా రాజీవ్, ఏ2గా జోగి రమేష్ చిన్నాన్న వెంకటేశ్వరరావు ఉన్నారు. వీరిపై ఐపిసి 420,409, 467,471,120(బి) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి, ఈ కేసులో విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, విజయవాడ తహసీల్దార్ జ్నాహవి, డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, మండల సర్వేయర్ దేదీప్య, వెంకట సీతామహాలక్ష్మి, అడుసుమిల్లి మోహనరంగదాసును నిందితులగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జోగి రమేష్‌తో సహా మరికొంతమందిని ఈ కేసుపరిధిలో చేర్చే అవకాశం ఉన్నట్లు ఏసీబీ వర్గాలు >>2



మంగళవారం శ్రీహరికోటలోని అంతరిక్షకేంద్రంలో నేషనల్ స్పేస్‌డేలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్

# శాస్త్రవేత్తలే అసలైన హీరోలు

### ఇస్రో నిధులతో గ్రామాల అభివృద్ధి కూడా అవసరం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### షార్‌లో జరిగిన నేషనల్ స్పేస్ డే విజయవంతం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 13 ప్రభాతవార్త:** అంతరిక్షంలోకి అలవోకగా ఉపగ్రహాలు పంపిస్తున్న శాస్త్రవేత్తలు అసలైన హీరోలని ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో జరిగిన నేషనల్ స్పేస్ డే-2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సంస్కృతి శ్లోకంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం మన దేశ శాస్త్ర సాంకేతిక రంగానికి మరింత గౌరవం తీసుకొచ్చిందన్నారు. శాస్త్రవేత్తలంటే తనకు చిన్ననాటి నుంచి అపారమైన గౌరవం ఉందని, ఇక్కడి శాస్త్రవేత్తలు విదేశీ మోజులో పడకుండా మన దేశ అభివృద్ధి, గౌరవం కోసమే పాటుపడుతున్నారని చెప్పారు. తమ జ్ఞానాన్ని భారతదేశానికి అందిస్తున్న శాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను చిన్నప్పుడు షార్‌కు సమీపంలోని నెల్లూరులో చదువుకున్నానని, అయితే శ్రీహరికోటకు ఇప్పటిదాకా రాలేకపోయానని, ఒకసారి గేటు వరకు మాత్రమే వచ్చి వెళ్లిపోయానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ రోజు కన్నకలలు నిజమయ్యాయని, శాస్త్ర సాంకేతిక శాఖ మాత్రమే కాకుండా పర్యావరణ శాఖ మంత్రిగా సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌లో పర్యటించినట్లు చెప్పారు. ఇక్కడ కనిపించిన అడవులు, వాటి అభివృద్ధి పట్ల కూడా ఇస్రో యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందని తెలుసుకున్నానన్నారు. ఈ సందర్భంగా భారతదేశంలో ఇస్రో సాధించిన విజయాలను, ముఖ్యమైన ప్రయోగాలను ఆయన వివరించారు.

**కనిపించే దేవతలు శాస్త్రవేత్తలని అమ్మ చెప్పింది:** తన తల్లి శాస్త్రవేత్తలను ఎప్పుడూ గౌరవించేదని, కనిపించే దేవతలుగా కీర్తించేదని పవన్ కల్యాణ్ అన్నారు. సాయంత్రంపూట ఇంట్లో లైటువేసి దండం పెట్టుకుంటే ఏ దేవుడికి పెడుతున్నావమ్మా.. అని అడిగానని విద్యుత్ లైటును కనుగొన్న థామస్ ఆల్వాఎడిసన్ పేరును ఆమె ప్రస్తావించడంతో ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన అంతరిక్ష దినోత్సవం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగం జరుగుతున్నప్పుడు చిన్న పిల్లలతో పాటు శాస్త్రవేత్తలు కూడా పలుమార్లు చప్పట్లు చరిచారు. ఆ చప్పట్ల మధ్యలోనే ఆయన తాను తెరమీద కనపడే వాడినే అని, అయితే శాస్త్రవేత్తలు కనిపిస్తున్న హీరోలని చెప్పారు. శ్రీహరికోటను స్పూర్తిగా తీసుకొని తక్కువ నిధులతో ఏ విధంగా అభివృద్ధి సాధించవచ్చో తెలుసుకోవచ్చని కూడా ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం సుదీర్ఘంగా సాగిన ప్పటికీ ఆకట్టుకుంది. **రాష్ట్రప్రభుత్వంతో ఎంఓయు** >>2

# కౌన్సిల్ ఎన్నికకు టిడిపి దూరం

### సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్దానిక సంస్దల కోటా శాసనమండలి ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. పలు పర్యాయాలు ఈ నియోజకవర్గ పరిధిలోని టీడీపీ. జనసేన పార్టీ, బిజెపి నేతలతో పలు పర్యాయాలు చర్చలు జరిపిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అనుహ్యంగా ఇక్కడ కూటమి అభ్యర్థిని పోటీకి నిలపరాదని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ప్రకటించారు. ఆ మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఓ ప్రకటన చేసింది. విశాఖ జిల్లాల నేతలతో రాత్రి ఒక పర్యాయం వర్చువల్‌గా మాట్లాడిన తరువాత సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియోజకవర్గంలో వాస్తవానికి వైకాంగ్రెస్ పార్టీకి స్దానిక సంస్దల బలం అధికంగా ఉంది. ఆ పార్టీ అభ్యర్థిగా ఇప్పటికే బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేసారు. స్వతంత్ర అభ్యర్థి షేక్ షఫీ కుడా ఇక్కడ నామినేషన్ దాఖలు చేసారు. మంగళవారం సాయంత్రం >>2

# కాకినాడ పోర్టు అవినీతిపై కొరడా

### నిఘా కోసం మరిన్ని చెక్ పోస్టులు ఏర్పాటు, పోర్టును పరిశీలించిన మంత్రి నాదెండ్ల



మంగళవారం కాకినాడపోర్టులో పర్యటించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 13,ప్రభాతవార్త :** కాకినాడ పోర్టు అడ్డాగా రేషన్ బియ్యం రవాణా జరిగిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. కాకినాడ పోర్టులో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు, ప్రత్యేక నిఘా కోసం కార్మికులకు ఇబ్బంది కలగకుండా అదనంగా రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రోజువారి జరిగే పోర్టు కార్యకలాపాలకు, కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎటువంటి అవినీతి కార్యకలాపాలు జరగకుండా ప్రక్షాళన చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వీసీ, ఎండీ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ,కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబులతో కలిసి కాకినాడ యాంకరేజ్ పోర్టు కార్యకలాపాలు, చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు, ఎగుమతి దారులు, కార్మికులు పడుతున్న ఇబ్బందులపై కాకినాడ పోర్టు అధికారులు, ఎక్స్పోర్టర్స్, లేబర్ యూనియన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 1.45 కోట్ల రేషన్ల కార్డుల లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం ఇతర సరుకులు పౌరసరఫరాల సంస్థ ద్వారా ప్రతీనెలా పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాల పరిపాలనలో యాంకరేజ్ పోర్టును పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారన్నారు. పేదలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని (రీసైక్లింగ్ చేసి, అక్రమంగా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు. కాకినాడలో పోర్టు ఏర్పాటు చేసింది ఏ ఒక్కరికోసమో కాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం కాకినాడలో పోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాకినాడ పోర్టులో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత జూలై నెల తన పర్యటనలో భాగంగా 50వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. ఇందులో 26వేల మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించినట్లు ఆయన వివరించారు. పేదవానికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కిలో బియ్యం సుమారుగా రూ.43లకు కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తుంటే ఇందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో ఆ బియ్యాన్ని ఆరు నుంచి ఏడు రూపాయలకు అడ్డగోలుగా కోనుగోలు చేస్తున్నారన్నారు. రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని, రీసైక్లింగ్ చేసి అవినీతికి పాల్పడుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం 6ఏ ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేయడం >>2



మంగళవారం తుంగభద్ర డ్యామ్ వద్ద కొట్టుకుపోయిన గేటు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు తదితరులు

# తుంగ'భద్రత'కోసం పటిష్ట చర్యలు

### నీరుపారుతుండగానే గేటు ఏర్పాటుకు యత్నాలు

### డ్యామ్‌ను పరిశీలించిన ఎపి మంత్రులు పయ్యావుల, నిమ్మల

### కర్ణాటక సిఎం సిద్దరామయ్యతో ఎపి మంత్రులు

**ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఏదైనా జలాశయానికి గేట్ డిజైన్‌చేసి అమర్చడానికి ఎంతలేదన్నా 3 నుంచి 4నెలల సమయం పడుతుందని అయితే కేవలం 3 రోజుల్లోనే గేటు అమర్చడానికి జరుగుతున్న ప్రక్రియ ఇంజనీరింగ్ చరిత్రలోనే అద్భుతం, సాహసమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నీరు వృధా అయి సాగు,తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా కాపాడుకొంటూనే గేటు ఏర్పాటుకు ముందుకెళుతున్నామన్నారు. మంగళవారం వారు అనంతపురం కర్నాటక రాష్ట్రంలోని హాస్పేట్ వద్దగల తుంగభద్ర జలాయాన్ని సందర్శించి గత 3 రోజుల క్రితం వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన జలాశయం 19 గేటు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మరమ్మతు పనుల్లో నిమగ్నమైన ఏపీ, కర్నాటక రాష్ట్రాల ఇంజనీరింగ్ అధికారులు, అనుభవజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్ కన్నయ్యనాయుడు తదితరులతో మాట్లాడి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈక్రమంలోనే జలాశయం పరిశీలనకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆ రాష్ట్ర మంత్రులు అక్కడికి రాగా వారితో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక చిన్న నీటిపారుదలశాఖమంత్రి భోసరాజు, మంత్రి శివరాజ్ తంగడిగే, అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్, కళ్యాణదుర్గం, గుంతకల్లు,రాయదుర్గం, డోన్ ఎమ్మెల్యేలు అమిలినేని >>2



కీర్తి (ఫైల్)

# నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

### చున్నీతో ఫ్యాన్‌కు ఉరి చేసుకుని మృతి

**గుంతకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఓ ప్రైవేటు నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం ప్రాంతానికి చెందిన కీర్తి (21) అనే విద్యార్థిని స్థానిక రమ్య ఎడ్యుకేషనల్ నర్సింగ్‌కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ చదువుతోంది. పట్టణశివారులోని పద్మావతి శ్రీనివాస ఆయుర్వేదిక్ కళాశాలలోని వసతి గృహంలోని 3వ అంతస్తులో విద్యార్థిని కీర్తి ముగ్గురు విద్యార్థినిలతో కలిసివుండేది. ఉదయం తనకు మనసు బాగలేదని >>2



మంగళవారం షార్ అంతరిక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డి.సీ.ఎం పవన్ కల్యాణ్

# శాస్త్రవేత్తలే అసలైన హీరోలు

>> **చేసుకుందాం:** రాష్ట్రంలోని యువత అభి వృద్ధి కోసం ఇస్రో కూడా ఒప్పందం చేసుకుంటే భవిష్యత్ ప్రయోజనాలు ఉంటాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఎవరైనా భవిష్యత్ అభివృద్ధి కోసమే పని చేస్తున్నారు కాబట్టి యువతలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించి తద్వారా రూరల్, అర్బన్ ఏరియాలకు కూడా ఉపయోగపడేలా చేద్దామ న్నారు. సూళ్లూరుపేట నుంచి మన్నారుపోలూరు మీదుగా బుచ్చినాయుడుకండ్రిగ అనే గ్రామానికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా తన దృష్టికి వచ్చిన సమస్యను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేసినట్లు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు సమీక్ష కూడా జరి పామన్నారు. ఇటువంటి రోడ్లు శ్రీహరికోటకు సమీపంలోనే ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని కూడా ఆయన చెప్పారు. మరో సందర్భంలో ఇంత చేస్తున్న శాస్త్రవేత్తల కోసం మనం రోడ్లు వేయలేమా అని పవన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పలు పోటీలలో విజేతలకు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఇప్పటిదాకా జరిగిన స్పేస్ డే కార్యక్రమాల మీద వీడియో విడుదల చేశారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరా జన్, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రఘురామ్, జనరల్ మేనేజర్ ఎస్.శం భుప్రసాద్‌లు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెం కటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.

# కాకినాడ పోర్టు అవినీతిపై కొరడా

>> తెలిపారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ పోర్టు కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ పోర్టు కార్యకలాపాల ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందన్నారు. రోజుకు వెయ్యి నుంచి పదకొండ వందల లారీలు ఎగుమతులకు జరిగేలా కాకినాడ పోర్టులో అదనంగా మరో రెండు చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేయడం జరు గుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్యకలాపాలకు నష్టం వాటిల్లకుండా ప్రజలకులో భాగం గా కొంతమేర జాప్యం జరుగుతుందని దీనిని అధిగమించేందుకు మరో రెండు కొత్త చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు టెక్నికల్ సిబ్బందిని అదనంగా నియమించడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ స్థానిక ఎమ్మెల్యే కొండబాబు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, కస్టమ్స్, లీగల్ మెట్రాలజీ, పోలీస్ అధికారులతో కలిసి కాకినాడ యాంకరేజ్ పోర్టు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మరో రెండు చెక్‌పోస్టులను అనువైన ప్రదేశం నిమిత్తం కాకినాడ పోర్టుకు వెళ్లే ఇతర మార్గాలను మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ డి.రాంకుమార్, డీసీ లీగల్ మెట్రాలజీ ఎన్ జనార్ధన్‌రావు, కాకినాడ ఆర్డీఒ ఇట్ల కిషోర్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ బి.బాల సరస్వతి, జిల్లా పౌరసరఫరాల అధికారి డివిఎస్ ప్రసాద్, కాకినాడ పోర్టు అధికారి కె ధర్మ శాస్త్ర , డీఎస్సీ డాక్టర్ కె హనుమంతరావు, జిల్లా పౌర సంబంధాల శాఖ డీడీ డీ నాగార్జున, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సీ బాబురావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టుకు ప్రధాని కానుక?

>> కొత్త పథకం ప్రకటించే మోడీ ఈసారి ఏయం కొత్తంక్షేమ పథకం, లేదా ఉత్తత్తి రంగానికి ఊతం ఇచ్చే పథకం ఏం ప్రకటి స్తారన్నదే ఉత్కంఠగా మారింది. దేశ మొట్ట మొదటిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత 11 సార్లు జాతీయ పతాకావిష్కరణలో పాల్గొంటున్న మొట్టమొదటి ప్రధాని నరేంద్రమోడీయే కావడం విశేషం. ముందురాజ్‌ఘాట్ వద్ద బాపూజీ సమాధివద్ద నివాళులర్పించిన అనంతరం ప్రధాని సాంప్రదాయంగా ఎర్రకోటకు చేరుకుని అక్కడ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. కేంద్ర పురావ స్తుశాఖ ఆధ్వర్యంలో 250 మంది కార్మికులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పెయింటింగ్ పనులు పూర్తిచేసారు. పెద్ద ఎత్తున విద్యుదీకరణ ఏర్పాట్లు కూడా పూర్తి అయ్యాయి. ఈసారి వేడు కల్లో జాగిలాల పర్యవేక్షణను కూడా ఏర్పాటు చేసారు. విదేశీ ప్రముఖుల కోసం జి20 సదస్సు సందర్భంగా కొనుగోలుచేసిన డ్రాగనోవ్ ఎస్‌వీడి తుపాకులను వినియోగిస్తున్నారు. 800 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని కూడా ఈ తుపాకులు ఛేదిస్తాయి. రష్యాయ తయారీ ఈ తుపాకుల వినియోగానికై ప్రత్యేక శిక్షణ పొందిన కమాం డోలకు ఎర్రకోట వద్ద విధులకు నియమించారు. కీలక కూడళ్లలో వీరు గస్తీ నిర్వహిస్తారు. ముఖ కవళికల గుర్తింపు వ్యవస్థ, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు వంటి వాటిని ఇప్పటికే సిద్ధంచేసారు. ఈసారి వేడుకల్లో సుమారు వెయ్యికిపైగా ముఖగుర్తింపు స్కానర్లతో ఉన్న కేమెరాలను ఏర్పాటుచేస్తున్నారు. అలాగే వచ్చే అతిథుల గుర్తింపుకోసం ప్రత్యేక యాప్ ద్వారా వెరిఫికేషన్ వ్యవస్థను ఏర్పాటుచేసారు. ఈఐరిక్షన్ పేరుతో యాప్‌ను డెవలప్‌చేసామని భద్రతను, షాప్ కీపర్లు మొత్తం అందరినీ పరిశీలిస్తామని డిప్యూ టి కమిషనర్ ఎంకె మీనా వెల్లడించారు. ఈ వ్యవస్థ కేవలం పోలీసుల అంతర్గత విధులకోసం మాత్రమేనని, ఈ టెక్నాలజీతో సులువుగా గుర్తిం చే అవకాశం ఉంటుందని, సమీపంనుంచే వ్యక్త లను గుర్తించే వ్యవస్థ ఈ యాప్‌లోను కేమెరా ల్లోను ఉందని ఆయన తెలిపారు. పదివేలమం దితో బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. ఎర్రకోట చుట్టూ కూడా పారామిలిటరీ జవాన్లు, ఇతర సాయుధ పోలీసులు గస్తీ ఉంటారని ఆయన అన్నారు. భారీ సంఖ్యలో ఇసుక బస్తాలను కూడా తర లించారు. సుదూర లక్ష్యాన్ని ఛేదించే ఆయుధాల కోసం వీటిని వినియోగిస్తున్నట్లు తెలి పారు. నిఘా ఏజెన్సీలు, పారామిలిటరీ విభా గాలు ఎలాంటి ముప్పు ఉన్నా సరే వెనువెంటనే ఛేదించే వీలుగా అన్ని ఏర్పాట్లుచేసారు. ఈసంద ర్భంగా పలు ఉత్పత్తులపై నిషేధం వేయిచేసారు. చతికిలబండారాలు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, రేడియో, ట్రాన్సిస్టర్, టేప్‌రికార్డర్, పేజర్, కెమేరా, బైనాక్యులర్లు, హ్యాండీకామ్, థర్మో ఫ్లాస్క్, వాటర్ బాటిళ్లు, క్యాన్లు, గొడుగు, టాయ్‌గన్, మండించే మ్యాచ్‌బాక్స్ లాంటి ఉత్ప త్తులు, డిజిటల్ డైరీలు, పామ్‌టాప్ కంప్యూ టర్లు, పెన్‌డ్రైవ్‌లు, సిగరెట్, బీడీ లైటర్లు వంటివి నిషేధించారు. అలాగే ఇతర ఎలాంటి మారణా యుధాలను కూడా అనుమతించబోమని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

# 8 నెలలు నైపుణ్య గణన

>> తెలిపారు. ఈ రోజు సమావేశంలో ప్రాథ మి కంగా చర్చించారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా మంత్రులను ఇప్పుడేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇకపై క్యాబినెట్ సమా వేశాలు ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లోనే జరుగుతాయని సీఎం గత కేబినెట్‌లో మంత్రులకు తెలిపారు. 2017 లోనూ సీఎం గా చంద్రబాబు కాగిత రహిత క్యాబినెట్ సమావేశాలకు శ్రీకారం చుట్టారు. అజెండా అంశాల ఆధారంగా ప్రతి క్యాబినెట్ సమావేశానికి ప్రభుత్వం 40 సెట్ల నోట్స్ ముద్రిస్తున్నారు. ఇకపై ఆ నోట్స్ అన్ని సాఫ్ట్ కాపీల రూపంలో మంత్రులకు, సంబం ధిత అధికారులకు ప్రభుత్వం అందజేయనుంది. ఈకేబినెట్ వల్ల ప్రింటింగ్ ఖర్చులు ఆదా కావ డంతో పాటు లీకేజీల నియంత్రణ సాధ్య మవు తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**ఓడరేవులు, విమానాశ్రయాలు, ఇండస్ట్రియల్ పార్కులు రహదార్లు అభివృద్ధికి 100రోజుల కార్యాచరణ ప్రణాళికపై సీయం సమీక్ష:** రాష్ట్రంలో ఓడరేవులు విమానాశ్రయాలు, రహదారులు, ఇం డస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి సంబంధించి 100 రోజుల కార్యాచరణపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో మనం రహదారు ల విస్తరణ చేసుకోవాలన్నారు. జాతీయ రహదా రుల అనుసంధానంతో వివిధ పట్టణాలు, నగరాలకు రవాణా వ్యవస్థను మెరుగుపర్చుకో వాలన్నారు. పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్ లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్లు మొదటి స్థానంలో ఉన్నాం. రోడ్ల నిర్మాణానికి సంబం ధించి అటవీశాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోంది. అడవులు తవ్వుకుపోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారు. రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. పరిశ్రమలకు కేటాయించాల్సిన భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారు. ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయి. పోర్టుల నిర్మాణంలో టీడీపీ హయాంలో పీపీపీ తీసుకొస్తే గత ప్రభుత్వం ఈపీసీ విధానం తీసుకొచ్చింది. పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలి. 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి. 4 కొత్త పోర్టులు వస్తున్నాయి. మరో 3 విమానాశ్రయాలు వస్తాయి. మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ లో నెంబర్ వన్‌గా ఉండాలి. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఏ ప్రాజెక్టైనా ఆలస్యం అయితే ఖర్చు అదనం అవుతుంది. గతంలో పీపీఏలు రద్దు చేశారు. పీపీఏలు రద్దు చేసినందుకు ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ రాష్ట్ర ఎంఎస్ఇ, సెర్ప్ శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్, సీయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్. శ్రీధర్, ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం తుంగభద్ర డ్యామ్ వద్ద కర్ణాటక సిఎం సిద్దరామయ్యతో మాట్లాడుతున్న మంత్రులు పయ్యావుల, నిమ్మల తదితరులు

# తుంగ'భద్రత'కోసం పటిష్ట చర్యలు

>> సురేంద్రబాబు, గుమ్మనూరు జమరాం, కా లవ శ్రీనివాసులు, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

**ఏ ఒక్క పరిష్కార మార్గాన్ని కూడా వదలడంలేదు:** తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన గేటు స్థానంలో మరొక గేటు ఏర్పాటు చేయడానికిగల ఏ ఒక్క పరిష్కార మార్గాన్ని కూడా వలడంలేదని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం గేట్లు ఏర్పాటుకు ఎంత సుదీర్ఘకాలం పట్టిందో మనం చూశామని ఇక్కడ అతితక్కువ సమయంలో డిజైన్ చేసి ప్రక్రియను పూర్తి చేయాలని ముందుకెళుతున్నామన్నారు. చిన్న చిన్న ప్యానల్స్‌గా ఒక గేటు మీద మరొక గేటు దించే పరిస్థితులు కూడా లేవని ఒక గేటును రెండు ముక్కలు చేసుకొని కిందకు దించి నీరు పారు తుండగానే నీటి మడుగు ఎత్తులో ప్లాట్‌ఫామ్ కట్టుకొని పనులు చేయడాన్ని నేడు దేశం మొత్తం చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియ విజయవంతం కావాలని ప్రార్థించాలన్నారు. నీళ్లన్నీ వదిలేసిన తరువాత మరమ్మతులు చేసుకోవడం ఒక మార్గమైతే నీళ్ల ఉండగానే పనులు పూర్తి చేయాలనే విషయమై నిపుణులు ఇప్పుడిప్పుడే అంచనాలకు వస్తున్నా రన్నారు. సీడబ్ల్యూసీ వారితో మాట్లాడుతు న్నారని ప్రభుత్వ పరంగా వారికి పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. లైవ్ రన్నింగ్ వాటర్‌లో గేటు ఏర్పాటుకై సీడబ్ల్యూసీ, ఏపీ, కర్నాటకకు చెందిన ఇంజనీర్లు, అనుభజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్లు శ్రమిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

**ఛాలెంజ్‌గా తీసుకొని గేటు ఏర్పాటు పనులు:** తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన గేటు స్థానంలో కొత్త గేటు ఏర్పాటు పనులను ఛాలెం జ్‌గా తీసుకొని చేపట్టామని బుధవారం నుండి పనులు మొదలవుతాయని రాష్ట్ర జలవ నరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రన్నింగ్ వాటర్‌లో స్టాప్ లాగ్ ఏర్పాటు చేయడం కష్టతరమైన పని అన్నారు. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 1,633 అడుగులు కాగా 1,613 అడుగులకు నీటిని తగ్గింపు చేసిన తరువాత గేట్ అమర్చడం సులు వుగా ఉంటుందని అలా చేస్తే జలాశయంలో నీటి మట్టం 105 టీఎంసీల నుండి 45 టీఎంసీలకు పడిపోతుందన్నారు. భవిష్యత్తులో వరదలు రాక పోతే ఖరీఫ్ పంట కాలంలో రైతాంగానికి సాగు నీరు, ప్రజలకు తాగునీరు ఇచ్చే పరిస్థితులు ఉండ వన్నారు. జలాశయంలో 1,625 అడుగుల నీరు ఉండగానే గేట్ అమర్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ సక్సెస్ చేస్తే 30 నుండి 40 టీఎంసీల నీటి వృధాను అరికట్టగలుగుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ సీయం నారా చంద్రబాబునాయుడు, కర్నాటక సీయం సిద్దరామయ్య ఆదేశాలకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదిక పనులు చేపట్టామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జలాశయంలోని ఒక చుక్క నీటిని వృధా కానీయమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో చర్చించిన మంత్రులు:** రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు తుంగభద్ర జలాశ యాన్ని పరిశీలిస్తున్న క్రమంలోనే జలాశయం సందర్శనకు కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య అక్కడికి చేరుకోగా వారు ఆయనతో కాసేపు చర్చించారు. జలాశయంలో నీరు వృధా కాకుండా గేటు ఏర్పాటు పనులు పూర్తికై జరుగుతున్న ఏర్పాట్లను వారు సమీక్షించారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 13/08/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 518922
2nd Prize Rs.7000/- 28154
3rd Prize Rs.3500/-
11380 19047 25474 46590 55329
59577 69208 71574 75744 94688
4th Prize Rs.200/-
0818 2018 4031 5227 6275
7156 7528 7603 7712 9046
5th Prize Rs.100/-
1170 2404 2550 3520 5808
6081 7629 7876 9215 9687
6th Prize Rs.50/-
0050 1920 3417 5105 6296 8938
0072 2001 3488 5201 6450 8964
0229 2075 3807 5330 6753 9060
0235 2168 4367 5378 6982 9114
0324 2175 4499 5418 7144 9148
0533 2216 4504 5534 7154 9223
0773 2260 4525 5560 7155 9245
0833 2540 4630 5612 7506 9297
0924 2584 4653 5722 8115 9337
1147 2762 4689 5729 8117 9342
1335 3073 4776 5746 8142 9477
1339 3134 4873 5793 8356 9518
1470 3238 4879 5893 8366 9876
1535 3251 4889 6003 8430 9920
1716 3352 4931 6057 8458 9980
1744 3372 4951 6230 8621
1804 3405 5041 6254 8667

**SINGAM SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 291338
2nd Prize Rs.7000/- 19978
3rd Prize Rs.3500/-
17273 20165 23708 24016 39801
50049 54539 64873 70782 77944
4th Prize Rs.200/-
0646 1125 1905 3519 4407
5092 5342 7445 8149 9199
5th Prize Rs.100/-
1061 1311 3085 4669 4710
7988 8012 8092 8864 9334
6th Prize Rs.50/-
0002 1636 3394 4890 7047 8175
0109 1857 3717 5050 7095 8537
0152 2029 3730 5065 7108 8550
0264 2037 3814 5298 7146 8699
0311 2063 3940 5547 7155 8836
0328 2205 4161 5553 7177 9181
0375 2238 4162 5693 7274 9330
0467 2400 4203 5732 7327 9351
0500 2571 4319 5846 7626 9437
0653 2760 4356 5850 7727 9541
0789 2770 4380 5981 7757 9614
0988 2854 4561 6016 7789 9734
0993 2858 4667 6084 7830 9784
1013 2937 4673 6184 8001 9797
1090 3024 4684 6675 8037 9979
1144 3034 4725 6678 8071
1558 3282 4832 6685 8164

**ABBLE SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 843928
2nd Prize Rs.7000/- 30051
3rd Prize Rs.3500/-
15221 17482 31430 54758 58583
71684 77172 79512 82348 98081
4th Prize Rs.200/-
0194 2759 5536 5910 5979
6059 6406 6669 7208 9819
5th Prize Rs.100/-
0298 2577 4143 4938 6136
6493 7340 8025 8306 8817
6th Prize Rs.50/-
0198 1881 3420 5385 7349 8606
0271 1890 3429 5543 7372 8665
0334 1953 3466 5603 7403 8709
0350 1967 3566 5701 7426 8838
0666 2223 3634 5817 7493 9006
0786 2299 3653 5880 7556 9154
0819 2327 3964 6077 7586 9158
0886 2712 3967 6120 7671 9488
0937 2832 4361 6189 7683 9583
1084 2970 4392 6218 7686 9639
1210 3134 4507 6258 7695 9743
1291 3204 4517 6370 7736 9782
1296 3219 4845 6634 7952 9816
1444 3283 5078 6822 7982 9911
1597 3302 5141 6931 7994 9947
1776 3326 5198 7005 8123
1854 3343 5380 7092 8280

**NALLANERAM SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 592140
2nd Prize Rs.7000/- 97886
3rd Prize Rs.3500/-
08285 13237 22514 35054 61929
73152 88589 91057 92937 98609
4th Prize Rs.200/-
0478 0584 1581 3295 5213
5554 6850 8770 9336 9963
5th Prize Rs.100/-
0185 0341 3680 4170 4422
4735 5036 6202 8036 9600
6th Prize Rs.50/-
0037 2191 3745 5541 6805 8749
0088 2245 3775 5587 6852 8798
0170 2339 3859 5838 7164 9077
0381 2433 3875 5876 7265 9141
0390 2451 3893 5880 7280 9178
0401 2653 3926 5969 7309 9377
0805 2663 4017 5977 7348 9467
0916 2850 4090 6004 7454 9534
1114 2897 4384 6013 7523 9569
1701 2963 4607 6015 7526 9595
1748 2995 4766 6023 7645 9603
1780 3065 4769 6071 7705 9693
1951 3323 4826 6205 7811 9826
1964 3428 4929 6545 8003 9895
1992 3444 5132 6571 8408 9916
2084 3700 5148 6598 8419
2153 3726 5300 6646 8458

**KUIL SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 408861
2nd Prize Rs.7000/- 73872
3rd Prize Rs.3500/-
08017 21747 31500 36559 50900
51702 52399 55319 59875 87535
4th Prize Rs.200/-
1469 1824 2013 3339 6572
7996 8773 8793 8943 9334
5th Prize Rs.100/-
0375 1367 2419 3706 4384
4419 4832 6404 7400 7415
6th Prize Rs.50/-
0012 1739 3435 4960 6709 8435
0023 1798 3653 5107 6843 8437
0131 1857 3785 5150 7124 8686
0192 1868 3843 5178 7159 8749
0209 1959 3903 5206 7261 8805
0244 2065 4075 5523 7376 9035
0391 2070 4326 5743 7424 9041
0446 2298 4386 5756 7472 9348
0558 2323 4480 5804 7627 9360
0562 2589 4561 5807 7677 9490
0580 2750 4590 5896 7693 9521
0730 2825 4719 5940 7733 9763
1136 2867 4731 6064 7745 9771
1337 2883 4886 6252 7802 9914
1371 2976 4896 6265 7917 9926
1404 3378 4902 6369 7939
1534 3407 4954 6590 8415

**ROSA SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 988523
2nd Prize Rs.7000/- 52175
3rd Prize Rs.3500/-
13446 20120 29338 29962 41241
50489 57125 69561 80967 93178
4th Prize Rs.200/-
2093 2515 3913 4915 5319
5376 5500 5962 7851 9071
5th Prize Rs.100/-
0307 1795 3320 4803 5031
5339 6721 7140 9042 9795
6th Prize Rs.50/-
0275 1708 3792 4908 7321 9005
0395 1876 3797 4918 7340 9044
0414 1889 3812 4990 7404 9090
0457 2002 3818 5021 7550 9205
0558 2075 3852 5271 7640 9314
0754 2167 3853 5683 7732 9431
0768 2315 3912 5950 8076 9506
0992 2347 3921 5963 8126 9518
1005 2517 3962 6040 8233 9543
1211 2580 3974 6194 8320 9630
1212 2589 4008 6221 8536 9651
1323 2824 4189 6413 8700 9686
1448 3030 4234 6513 8790 9704
1451 3203 4366 6533 8806 9746
1531 3551 4418 6773 8902 9856
1561 3555 4438 7049 8918
1696 3611 4489 7233 8990

**KUMARAN SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 766876
2nd Prize Rs.7000/- 15055
3rd Prize Rs.3500/-
01405 15251 17378 19281 22908
39304 46961 47881 67194 72864
4th Prize Rs.200/-
0569 1457 4192 4986 5879
7794 8299 8651 9679 9924
5th Prize Rs.100/-
0842 3293 3408 4631 4703
4881 6717 7391 9663 9946
6th Prize Rs.50/-
0025 2272 3535 5122 6292 7906
0165 2353 3558 5216 6329 7998
0319 2436 3657 5240 6345 8452
0354 2544 3840 5277 6377 8554
0428 2563 3863 5309 6492 8566
0598 2586 3864 5439 6497 8635
0702 2653 3895 5490 6536 8689
0744 2684 3905 5553 6548 8740
0963 2771 3917 5740 6625 8929
1382 2800 4085 5933 6666 9350
1548 2898 4482 5951 6743 9451
1760 3178 4520 6015 6807 9573
1762 3238 4646 6027 6821 9743
1851 3341 4828 6151 6861 9913
2000 3446 4887 6162 7053 9931
2040 3486 4974 6194 7199
2143 3510 5070 6230 7771

**VISHNU SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 457429
2nd Prize Rs.7000/- 35174
3rd Prize Rs.3500/-
26606 33584 48006 54528 61653
66977 69479 72788 82916 98768
4th Prize Rs.200/-
0261 2852 3716 4663 5039
5362 5415 5804 6083 8475
5th Prize Rs.100/-
0533 2182 2756 4744 5132
5152 5501 5988 7108 9949
6th Prize Rs.50/-
0030 1673 3589 5395 7618 8586
0061 1769 3625 5444 7647 8630
0088 1865 3630 5816 7683 8807
0237 2135 3655 5923 7708 8820
0240 2630 4023 6085 7751 8876
0285 2764 4057 6165 7794 9086
0313 2842 4070 6264 7859 9190
0314 2870 4188 6540 7860 9411
0487 3072 4459 6758 7951 9413
0544 3157 4501 6798 8122 9425
0741 3180 4702 6905 8268 9708
0838 3321 4753 6984 8298 9805
0869 3325 4908 7081 8317 9850
1049 3352 5061 7178 8386 9865
1478 3431 5140 7243 8447 9890
1581 3546 5279 7275 8483
1592 3552 5344 7442 8550

**DEAR SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 711648
2nd Prize Rs.7000/- 25730
3rd Prize Rs.3500/-
03940 05431 35487 51292 51705
56737 57950 74187 77861 85114
4th Prize Rs.200/-
0364 1255 1543 2404 3259
3306 3349 3797 7758 9571
5th Prize Rs.100/-
0401 0525 1154 1367 2386
4776 5333 5491 7969 8326
6th Prize Rs.50/-
0021 1702 3229 5023 6567 8633
0104 1771 3600 5085 6594 8692
0112 1798 3620 5093 6711 8754
0187 1807 3633 5145 6764 8790
0451 2022 3779 5293 6989 8843
0632 2242 3878 5331 7237 9101
0682 2244 3942 5344 7243 9145
0721 2440 3994 5459 7734 9150
0791 2500 4087 5537 8001 9499
0837 2700 4186 5590 8018 9567
0884 2805 4396 5821 8185 9665
1032 2883 4609 6014 8207 9781
1099 3045 4651 6018 8222 9927
1153 3088 4707 6318 8274 9951
1232 3169 4850 6375 8297 9974
1388 3172 4854 6494 8420
1608 3198 5018 6527 8437

**THANGAM SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 676711
2nd Prize Rs.7000/- 77003
3rd Prize Rs.3500/-
02072 04666 19757 22305 45360
52463 62545 72150 86561 94893
4th Prize Rs.200/-
0897 1085 1092 1450 1620
1881 4289 8205 9639 9929
5th Prize Rs.100/-
0020 1094 2636 4254 4473
5504 6188 6299 8469 9370
6th Prize Rs.50/-
0074 1974 3993 5199 7124 8315
0561 2159 3997 5226 7316 8372
0617 2395 4130 5305 7385 8684
0627 2436 4147 5324 7502 8739
0792 2568 4284 5486 7541 8860
0824 2611 4299 5533 7682 9012
1021 2735 4305 5546 7768 9116
1043 2835 4343 5644 7816 9206
1052 2895 4383 5654 7866 9347
1254 3308 4392 6381 7876 9357
1298 3396 4394 6392 7893 9632
1372 3504 4453 6463 7979 9732
1549 3605 4493 6560 8060 9845
1578 3648 4806 6721 8206 9864
1607 3652 4897 6897 8250 9903
1704 3886 5077 7010 8253
1939 3904 5087 7023 8309

**SWARNALAXMI SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 241407
2nd Prize Rs.7000/- 63665
3rd Prize Rs.3500/-
17595 17815 28891 39366 41567
52219 52902 74333 96715 96919
4th Prize Rs.200/-
0197 1492 3093 3202 3222
3452 4856 8744 8880 9273
5th Prize Rs.100/-
0606 2242 2389 3511 4091
4094 5950 6075 6412 7974
6th Prize Rs.50/-
0318 2009 3241 5454 6920 8810
0390 2156 3344 5633 7065 8843
0575 2406 3401 5860 7196 8922
0861 2408 3534 5917 7292 9002
0928 2518 3559 6007 7361 9097
0946 2583 3637 6024 7499 9110
1088 2617 3700 6101 7609 9200
1617 2660 4247 6109 7646 9555
1679 2688 4408 6119 7675 9583
1686 2871 4445 6138 7797 9606
1757 2937 4532 6280 7798 9646
1786 3008 4609 6377 7876 9663
1790 3078 4781 6478 7952 9726
1804 3114 4823 6501 8044 9753
1891 3130 4866 6515 8124 9833
1897 3143 5003 6828 8369
1950 3213 5168 6845 8530

**LION SERIES Dr No:7**
1st Prize Rs.100000/- 638474
2nd Prize Rs.7000/- 73822
3rd Prize Rs.3500/-
16199 16837 27295 38898 49401
51720 62194 73978 84677 95509
4th Prize Rs.200/-
0710 3059 5794 5837 5952
6058 8019 8144 9190 9895
5th Prize Rs.100/-
0732 0814 1228 1233 1873
2162 6504 7061 7801 8823
6th Prize Rs.50/-
0022 2175 4018 5402 7351 8549
0240 2211 4066 5500 7435 8659
0439 2267 4132 5535 7449 8825
0691 2305 4138 5689 7512 8985
0706 2497 4279 5780 7514 9040
0770 2588 4357 5890 7564 9048
0791 2811 4506 5997 7687 9083
0829 2910 4596 6229 7728 9101
1021 2987 4844 6296 7769 9319
1347 3074 4927 6312 8005 9343
1516 3213 4965 6379 8158 9423
1577 3268 5109 6425 8185 9458
1627 3293 5174 6531 8196 9517
1827 3389 5235 6602 8233 9596
1915 3433 5246 6883 8386 9642
1948 3559 5285 7244 8463
2095 3781 5305 7249 8538

# కౌన్సిల్ ఎన్నికకు టిడిపి దూరం

>> 3గంటలకు నామినేషన్ల గడువు ముగి యనున్నది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు విశాఖ కూటమి నేతలతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ ఎన్నిక విషయంలో మనం గెలవాలంటే పెద్ద కష్టం కాదని, హుందా రాజకీ యాలు చేద్దామని సీఎం చంద్రబాబునాయుడు వారితో వ్యాఖ్యానించారు. చంద్రబాబు నిర్ణయా నికి తెలుగుదేశం, కూటమి నేతలు ఆమోదం తెలిపారు. ఉప ఎన్నిక నామినేషన్ల దాఖలకు నేటితో గడువు ముగిసింది. ఈ క్రమంలో చంద్ర బాబు తన నిర్ణయాన్ని పార్టీ నేతలకు తెలి పారు. ఇక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్‌ను ఉప సంహరించుకుంటే బొత్సా ఎన్నిక ఏకగ్రీవమవు తుంది. విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఎ టీసీలు. జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కలిపి మొత్తం 838 ఓట్లు ఉన్నాయి. వాటిలో 636 మంది ఎంపీటీసీలు, 36 మంది జెడ్పీటీసీలు, 97 మంది కార్పొ రే టర్లు, 53 మంది కౌన్సిలర్లు, మరో 16 బంది ఎక్ఆఫిషియో సభ్యులుగా ఉన్నారు. మరో ము గ్గురు వైకాంగ్రెస్‌పార్టీ ఎక్స్‌అఫీషియా కింద దర ఖాస్తుచేసుకున్నారు. ఇందులో టీడీపీకిఇ 200 కుపైగా ఓట్లుఉన్నాయి. వైకాంగ్రెస్ పార్టీకి 543కు పైగా ఓట్లు ఉన్నట్లు ఆయా పార్టీలు లెక్క వేసుకున్నాయి. కచ్చితంగా చెప్పాలంటే వైకాంగ్రెస్ పార్టీకి 615మంది ప్రజాప్రతినిధులు ఉండగా, టీడీపీకి 214మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఇరుపార్టీల నడుమ 400మంది తేడా ఉంది. ఈ నియోజకవర్గంలో టీడీపీ పోటీ చేసి గెలవాలంటే భారీగాఓట్లు మార్పిడి జరగాలి. ఇది రిస్క్ వ్యవ హారంగా టీడీపీ పోటీనుంచి తప్పుకుంది.

# మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో సోదాలు

>> చెబుతున్నాయి. ఏసీబీ దాడుల్లో పలు విలువైన పత్రాలు అధికారులకు లభించినట్లు చెబుతు న్నారు. ఇక ఏసీబీ తన ఇంటిపై దాడి చేయడం వెనుక సీఎం చంద్రబాబు కుట్ర ఉందని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. అటాచ్‌మెంట్‌లో ఉన్న భూమిని ఎవ్వరైనా అమ్ముతారా ? ఇదంతా ఏమిటీ అని ప్రశ్నించారు. తనపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసు పెట్టారన్నారు. ఎద్దైనా కక్ష, కోపం ఉంటే తనపై వాటిని చూపాలని, తన కుటుంబ సభ్యులపై కాదన్నారు. అభం శుభం తెలియని తన కుమారుడిపై కేసు పెట్టడం ఏమీటని ప్రశ్నించారు. తాను తప్పు చేసినట్లు నిరూపించండి విజయవాడ నడిబొడ్డున ఉరి వేసుకుంటానని సవాల్ చేసారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

**జోగి రమేష్‌కు చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నోటీసులు జారీ చేసిన పోలీసులు**

మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ నేత జోగి రమేష్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. మంగళగిరి పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేసారు. గత ప్రభుత్వహయంలో పెడన ఎంఎల్ఎగా(అప్పటికి మంత్రికాదు) జోగి రమేష్ నాటి విపక్షనేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నివాసంపై దాడి చేసినట్లు అప్ప ట్లోనే పోలీసులకు ఫిర్యాదు అందించింది. ఈ కేసులో ఇప్పుడు పోలీసులు ఈయన నోటీసులు ఇచ్చారు. మంగళగిరి డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హజరు కావాలని జోగి రమేష్‌కు సూచించారు.

# నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

>> కళాశాలకు రాలేనని తన తోటి విద్యార్థినిలతో చెప్పింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తన తోటి విద్యార్థిని పలుమార్లు ఫోన్ చేసినా తీయకపోవడంతో కీర్తి వుంటున్న గదికి వెళ్లి కిటికీలో నుండి లోనికి చూడగా కీర్తి ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది. దీంతో తోటి స్నేహితురాలు బిగ్గరగా అరవడంతో కళాశాల యాజమాన్యం వచ్చి తలుపు పగులగొట్టి లోనికి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, సిఐ మహేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఇదిలా వుండగా కీర్తి తల్లిదండ్రులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వుండగా వీరిలో కీర్తి పెద్దకుమార్తె. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి వుంది.

# ఫొగట్ అప్పీలుపై తీర్పు 16కు వాయిదా!

**ప్యారిస్, ఆగస్టు 13:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాల్‌చేస్తూ రెజ్లర్ వినేశ్ ఫొగట్ వేసిన పిటిషన్‌పై తీర్పు మరోసారి వాయిదాపడింది. ఈ వ్యవహారంపై తీర్పును కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (కాస్) ఈనెల 16కు వాయిదావేసింది. ఇప్పటికే వాదనలు విన్న కాస్ శుక్రవా రం తీర్పు వెల్లడించాలని నిర్ణయించింది. వినేవ్ వ్యవహారంపై కాస్ తీర్పువాయిదా పడటం ఇది మూడో సారి. ఈ తీర్పు భారత్‌కు అనుకూలంగా వస్తే వినేశ్‌కు రజతపతకం ఇవ్వాల్సి ఉంటుంది. ఒలింపిక్స్ 50కిలోల విభాగంలో అదిరే విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లిన వినేశ్ 100 గ్రాముల బరువు ఎక్కువ ఉన్న కారణంగా స్వర్ణపోరులో తలపడేందుకు అనర్హురాలిగా ప్రకటించడం యావత్‌క్రీడా ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది.

## వారం - వర్జ్యం

తేది : 14-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
నవమి ఉ.10.24,
అనూరాధ మ.12.12,
వర్జ్యం సా.5.57-7.36,
దు.11.55-12.46,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులు కొత్త హోదాలు పొందుతారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వస్తు, వస్త్రా లభాలు.

**మిథునం:** ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** పనులలో పొరపాట్లు దొర్లినా కొంతవరకు సర్దుబాటు కాగలవు. సోదరుల కలయిక.

**సింహం:** సేవారంగాలలో పాల్గొంటారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కన్య :** కొత్త పెట్టుబడులకు అనుకూల మైన సమయం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు. సన్నిహితులతో కొత్తపనులకు శ్రీకారంచుడతారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు అందుకుంటారు. ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మకరం:** విమర్శించినవారే పొగడ్తలతో ముంచెత్తడం వారి ప్రత్యేకత. ప్రయాణాలు.

**కుంభం:** వృత్తి - వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సేవాకార్యక్రమాలపై దృష్టిసారిస్తారు.

**మీనం :** ఎప్పుడో దూరమైన బంధువులు మళ్ళీ చేరువకాగలరు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఏలూరు నగరంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# ఏలూరులో హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ

**ఏలూరు, ఆగష్టు 13 ప్రభాతవార్త.** ప్రతి ఒక్కరు తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యతను, సమగ్రత్తను దేశభక్తిని చాటిచెప్పాలని ప్రతి ఇంటిపైన మువ్వనెల జెండా రెఫరెఫలాడాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో మంగళవారం క్రీడలు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగా ర్యాలీని ఆమె ప్రారంభించారు. తొలిత ప్రతిజ్ఞ చేయించారు. నగరంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్విహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో వీరుల త్యాగఫలం అన్నారు. ఆనాటి పోరాటాలను స్వాతంత్ర్య ఘట్టాలను వీరుల ప్రాణదానాన్ని ప్రతి ఒక్కరు స్ఫురణకు తెచ్చుకోవాలని ఆమె కోరారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి, ఆర్‌డీఓ ఖాజావలి, కె.బాబ్జి, ముక్కంటి, పట్టాభిరామయ్య, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

125 అడుగుల భారీ జాతీయ జెండాను ర్యాలీలో ప్రదర్శించారు.

# సీమాంధ్ర మీదుగా సికింద్రాబాద్ -వేళాంగణిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త** తమిళ నాడులోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన వేళాంగిణికి తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే యాత్రికుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27, 29 సెప్టెంబర్ 04, 07 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి వెళాంగిణి వెళ్లే నెంబర్07125 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఉదయం 8:25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు వేళాంగణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో వెళాంగణి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్‌ప్రెస్ ఈ నెల 28, 30, సెప్టెంబర్ 05, 08 తేదీల్లో రాత్రి 10:45 గంటలకు వెళాంగణి నుంచి బయల్దేరి రెండో రోజు తెల్లవారు ఝామున 3:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మ ధ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలతో పాటు తమిళనాడులోని స్టేషన్లలో నిలుస్తాయి.

# ఆగిఉన్న లారీని ఢీ కొట్టిన కారు

## ప్రమాదంలో ఇద్దరు మృతి



**ఏలూరు, ఆగష్టు 13 ప్రభాతవార్త.** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో సత్యనారాయణ పురం వద్ద మంగళవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఇరువురి వ్యక్తులు మరణించగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. విజయవాడ నుండి దేవరపల్లి వెలుతున్న ఎపి31సిజెడ్2226 షిఫ్ట్ తెల్లకారు నారాయణ పురం వద్ద ఆగివున్న భారీ లారీని ఢీకొట్టింది. దొమ్మేటి నాగార్జున, మాగంటి సుబ్రహ్మణ్యం ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే చనిపోయారు వారిలో ఒకరు యువకుడు కాగా మరొకరు మధ్యవయస్కుడు సంఘటన స్తలానికి చేరుకుని ఎస్ఐ స్వామి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు ముందుభాగం నుజ్జునుజ్జయ్యింది. ఒకరు సీట్‌లోనే కన్ను మూసారు. నేషనల్ హైవేపై ఆగివున్న లారీలను ఢీకొని తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మార్జిన్‌లో లారీని ఆపి డ్రైవర్లు ఇష్టానుసారం వెళ్ళిపోవడంతో రాత్రివేళ, తెల్లవారిజామున ఈ ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసు కుంటు న్నాయి. ఏలూరు, పశ్చిమ జిల్లాలో నాలుగైదు ప్రమాద సంఘటనలు జరగడం ప్రాణాలు కోల్పోవడం నమోదవుతున్నాయి.

# అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కులాలను రెచ్చగొడతారా?

## - జోగి రమేష్‌పై మంత్రి అనగాని ఫైర్




సచివాలయంలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 13,ప్రభాతవార్త :** తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి జోగి రమేష్ కులాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరైంది కాదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంప్స్ శాఖ మ ంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ భూముల కుంభకోణంలో జోగి కుటుంబం పాత్రపై పూర్తి ఆధారాలు ఉన్నాయని చెప్పారు. దాదాపు 5కోట్ల రూపాయల ఆస్థిని జోగి కుటుంబం కాజేసిందని, దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన విచారణలో జోగి కుటుంబం కుంభకోణానికి పాల్పడినట్లు తేలిందన్నారు. తన అవినీతి బయటపడడంతో ఏం చేయాలో అర్థంకాక జోగి రమేష్ కులాలను రెచ్చగొడుతున్నారన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు 14ఏళ్ళ బాలుడు అమర్‌నాథ్ గౌడ్ చనిపోతే కులం కూడుపెడుతుందా అని అన్న వ్యక్తి జోగి రమేష్ అని, అదే రమేష్ కుటుంబం బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి చేసింది శూన్యమని చెప్పారు. బీసి సంఘాలేవి జోగి రమేష్‌కు మద్దతివ్వడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ అహంకారంతో వీర్రవీగారని, చంద్రబాబు ఇంటిపై కత్తులు, కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించారని గుర్తుచేశారు. అయినప్పటికీ తమ ప్రభుత ్వం క్షక పూరితంగా వ్యవహరించడం లేదని, జోగి రమేష్ కుటుంబం భూ అక్రమాలకు పాల్పడబట్టే వారిపై కేసు పెట్టామని చెప్పారు. ఈ వ్యవహారంలో అధికారులపై కూడా ఏసిబి కేసు పెట్టిందని చెప్పారు. జోగి రమేష్ భూ దాహానికి ఆయన కొడుకే బలయ్యాడని అన్నారు. ఇప్పటికీ జోగి రమేష్ బుద్ధి మారలేదని మంత్రి అనగాని అన్నారు. మీకు పిల్లలున్నారు...మాకు అవకాశం వస్తుందన్నట్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వైసీపీ నేతల వైఖరే అలాంటిదని, కానీ వారి బెదిరింపులకు ఎవ్వరూ భయపడేది లేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అని జోగి రమేష్ మాట్లాడుతున్నారని, నిజంగా రెడ్‌బుక్ తెరిస్తే వైసీపీ నేతలు రాష్ట్రంలో తిరగగలరా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారమే పరిపాలన సాగిస్తు ందని, ప్రతీకార రాజకీయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ప్రోత్స హించరని అన్నారు. తమ ప్రభుత్వం తప్పుచేసిన వారిని ఖచ్చితంగా

# భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలు ఇక జైభారత్ ఆసుపత్రికి

## - ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి



భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి లోని శ్రీ శుకబ్రహ్మాశ్రమం సారధ్యంలో సుమారు 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న 'భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి' నిర్వహణ బాధ్యతను ఇక మీదట సింహపురి వైద్యసేవా సమితి నిర్వ హిస్తుందని ఆశ్రమ పీఠాధిపతి, నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1994లో ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి నిరుపేదలకు కంటి చూపు అందించటానికి ఉచిత సేవలందించ టానికి, ఈ ప్రాంతంలోని నిరుపేదలకు సేవలందించుటకు పది పడకలతో 'భక్త కన్నప్ప కంటి ఆసుపత్రిని ' ప్రారంభించారన్నారు. ఈ ఆసుపత్రి అభివృద్ధికి నాటి నాయకులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, శాంతారాంజెపవార్, శ్రీకాళ హస్తీశ్వ రాలయం నుంచి ఆర్థిక సహాయం అందిం చుటకు కృషి చేసారన్నారు. శ్రీశుకబ్రహ్మాశ్రమం సారధ్యంలో నిర్వహిస్తున్న కన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణ వ్యయం భారంగా మారిందన్నారు. అందుకే సామాజిక సేవలో పరుగులు తీస్తున్న 'జైభారత్ ఆసుపత్రుల'నిర్వాహకులకు అప్పగిస్తున్నట్లు స్వామి వివరించారు. సింహపురి వైద్యసేవా సమితి రాయల సీమలో అత్యాధునిక సదుపాయాలతో గిరిజన, దళితులకు ఉచిత సేవలందిస్తూ కంటి చూపు అవకాశం కల్పించుటకు కృషి చేస్తున్నారన్నారు. వారికి భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణ బాధ్యతను అప్పగిస్తున్నట్లు వివరించారు. వారు అన్ని రకాల కంటి ఆపరేషన్లతో పాటు లెన్స్ ఏర్పాటు, క్యాటరాక్ అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఒక నాడు ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి ప్రారంభించిన కంటి ఆసుపత్రి నేడు 150 పడకలకు పెరిగిందన్నారు. ఇప్పటికి సుమారు 25వేల మందికి కంటి చూపు అవకాశం కల్పించామన్నారు. నిరుపేదల మన్ననలను పొందుతున్న కన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణబాధ్యత రోజు రో జుకు పెరిగిపోతుందని ఆపరేషన్ల ప్రీమియం అయ్యాయని వివరించారు. కాబట్టి అన్ని పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న తరువాత మెరుగైన సేవల కోసం నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు చర్చలు పూర్తి అయ్యాయని విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు.

# మీరేమైనా చేసుకోండి, జోగి రాజీవ్ అరెస్టుపై పేర్ని నాని ధ్వజం



**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ మంత్రి వైసీపీనేత జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్‌ను మంగళవారం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. రాజీవ్ అరెస్టును మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల్ని అక్రమ అరెస్టులు చెయ్యడానికే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులని నొక్కే పనితప్ప ప్రజలకి ఉపయోగపడేది ఒక్కటి చెయ్యలేదు. 60 రోజుల్లో ఒక్క పథకం అమలు చెయ్యకుండా కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని పేర్ని నాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అన్ని జప్తులో ఉన్నాయి. ప్రభుత్వం జీవోలు ఇచ్చింది. జోగి రమేష్ కుమారుడు కొనుగోలు చేసిన స్థలంకు సరిహద్దుల్లోకూడా అగ్రిగోల్డ్ ఆస్తులు లేవు. అగ్రిగోల్డ్ ఆస్తులకు జోగి రాజీవ్ కొనుగోలు చేసిన స్థలానికి సంబంధం లేదని పేర్ని నాని అన్నారు. పేపర్ ప్రకటన ఇచ్చి కొనుగోలు చేశారు. పేపర్ ప్రకటన ఇచ్చి అమ్మారు. చట్ట ప్రకారమే భూమి లావాదేవీ జరిగింది. చట్ట వ్యతిరేకంగా ఏమీ జరగలేదు. రాజకీయంగా జోగి రమేష్ ను ఏమీ చెయ్యలేక ఇలాంటి అక్రమ కేసు పెట్టారంటూ పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఉన్న అందరినీ జైలులో పెట్టేయ్యండి. చంద్రబాబు నీకు చేతనైనది చేసుకో మా పోరాటాలు చేస్తూనే ఉంటాం. జోగి రమేష్ కు అమ్మిన వాళ్ళు ముద్దాయిలుగా లేరు. కొనుకున్న వాళ్ళు లేరు. జోగి రమేశ్ ఒక్కడినే ముద్దాయిగా చేర్చారు. అక్రమ అరెస్టుల వల్ల మీకు మానసిక ఆనందం తప్ప మరోకటి ఉండదు. చివరికి న్యాయం గెలుస్తుంది. ఈ వ్యవహారంలో జోగి రమేష్ కుటుంబం బాధితులుని పేర్ని నాని అన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ జోగి రమేష్ గొంతు నొక్కడానికి ఆయన కుమారుడిని అరెస్టు చేశారు. రాజీవ్ అరెస్టును వైసీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. 2022 నవంబర్ 22 తేదీన పేపర్ లో ప్రకటన ఇచ్చి భూములు కొనుగోలు చేశారు. స్థలం అమ్మే టప్పుడు ప్రకటన ఇచ్చి అమ్మకం జరిగింది. జోగి రమేష్ పై కేసు పెట్టడానికి లేకపోవడంతో కుమారుడిపై తప్పుడు కేసు పెట్టారు.

# వైద్య కళాశాలల్లో ఇడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవోపై హైకోర్టు స్టే

**విజయవాడ,ఆగస్టు13, ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవో నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జీవోను సవాల్ చేస్తూ మెడికల్ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. మెడికల్ సీట్ల పెంచి ఈడబ్ల్యూఎస్ కింద సీట్లు ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది వై.ఠాకూర్ యాదవ్ వాదించారు. ప్రైవేటు కళాశాలల్లో సీట్లు పెంచకుండానే ఈడబ్ల్యూఎస్ కింద సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. సీట్లు పెంచకుండా ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు కేటాయిస్తే ఓపెన్ కేటగిరీ విద్యార్థులు నష్టపోతారని వివరించారు. తక్షణమే ఈ జీవోను నిలుపుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్ వాదనతో ఏకీభవించిన కోర్టు జీవోను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను న్యాయస్థానం ఆరు వారాలకు వాయిదా వేసింది.

# విద్యార్థుల్లో స్వాతంత్ర్య సామాజిక స్పృహ కల్పించాలి

## - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త** భారత స్వాతంత్ర్య సంగ్రామానికి సంబంధించి విధుల్లో యువతలో అవగాహన కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ టి.మురళీ కృష్ణ అన్నారు. భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంతకల్లు రైల్వే రక్షక దళం డిఎస్‌సి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వంద మంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది చిప్పగిరి నుంచి బంటనహాళ్ రైల్వే స్టేషన్ వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్గ మధ్యంలోని గ్రామాలలో ఆయన జాతీయ ఉ ద్యమానికి భారత స్వాతంత్రర్య, పోరాటానికి, దేశశక్తి ప ఎంపుదల, పటిష్టతలకు సంబంధించిన అంశాలను, జ్ఞాపకాలను, సాధికారత ప్రభావితమయ్యే అంశాలను విపులంగా వివరించారు. గ్రామాల్లో దేశభక్తికి సంబంధించిన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజలు విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


# 19న ఆన్‌లైన్‌లో నవంబర్ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు

**తిరుమల,ఆగస్ట్ 13పభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న నవంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్‌లైన్‌విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 21వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 23వతేదీ మద్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. నవంబర్ 9న జరిగే పుష్పయాగం టిక్కెట్లను 22వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గంటలకు విడుదల చేస్తారు. వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి పవిత్రోత్సవాలకు నేడు అంకురార్పణ

### - రేపటి నుండి మూడురోజులు ఉత్సవాలు



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే పవిత్రోత్సవాలకు నేడు(బుధవారం) రాత్రికి అంకురార్పణ జరగనుంది. కలియుగదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి 15వతేదీ (రేపటి)నుండి 17వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగిప్రాకారంలో కల్యాణోత్సవ మండపంలో మూడురోజులు జరిగే పవిత్రోత్సవాల కారణంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాలలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి 15న పవిత్ర ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయంలో 15నుండి 17వరకు తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.51లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అక్షయ పాత్రలా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలి స్తున్నారు. తాజాగా తెలంగాణారాష్ట్రం హైదరాబాద్‌లోని పునర్జన్ ఆయుర్వేద ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బొమ్ము వెంకటేశ్వరరెడ్డి టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 51,09,116రూపాయలు చెక్కును విరాళంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే మేఘారెడ్డి



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం తెలంగాణా ఎమ్మెల్యే మేఘారెడ్డి కుటుంబం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పుష్కరిణి మరమ్మతులు వేగవంతం

### - సెప్టెంబర్ 1నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి. పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆగస్టు 1వతేదీ నుండి 31వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు. నెల రోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాల కోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలా చరిస్తున్నారు. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగించారు. పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపట్టేందుకు సిద్ద మయ్యారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్దం చేస్తారు. పుష్కరిణిలో నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సాఫీగా వాహనాల పార్కింగ్

## - పార్కింగ్ ప్రాంతాలను గుర్తించిన డిఎస్పీ

**తిరుమల,ఆగస్ట్ 13 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. వీరిలో 30శాతంమంది భక్తులు తమతమ వాహనాల్లో, అద్దె ట్యాక్సీ ల్లో తిరుమలకు చేరుకుంటున్నారు. ఇలా చేరుకున్న వాహనాలకు సాధారణ రోజుల్లోనే పార్కింగ్ సౌకర్యం లేక అవస్థలు పడుతుంటారు. మరీ వారాంతం, శెలవురోజుల్లో ఈరద్దీ మరింతగా పెరుగుతుంది. వాహనాలు కూడా కొండపై రోడ్లపైనే పార్కింగ్ చేసి భక్తులు దర్శనాలకు వెళుతుంటారు. ముఖ్యంగా రానున్న అక్టోబర్‌లో తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అశేష సంఖ్యలో భక్తులు, వాహనాలు తిరుమలకు చేరుకుంటాయి. ఇందుకు తగ్గట్లు ఇప్పటినుండే తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఏఎస్ఐ చెంగయ్య, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్ర తదితరులు తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ దాటుకున్నాక ప్రాంతాలను పరిశీలించారు. ఇప్పటికే బాలాజీనగర్‌లో ఉన్న విశాల పార్కింగ్ ప్రాంతాన్ని టిటిడి ఆర్టీసి ఎలక్ట్రికల్ బస్టాండ్‌కు కేటాయించడంతో పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతం లో నిలిపివుంచే వాహనాలకు ప్రత్యామ్నాయం చూస్తున్నారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.NIT No.756/05/E/TO/2024-25, Dt.09-08-2024
Various maintenance works, Works, Consultancy, O&M etc., Aprox. Est. Rs. 512 Lakhs,
For details : www.apeprocurement.gov.in

| | |
|---|---|
| Download start date & time | 14-08-2024 from 10.30 A.M. |
| Bid Submission Closing date & time | 28-08-2024 upto 11.00 A.M. |

COMMISSIONER

ఇతరులు అనుసరించడానికి తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.

-గోల్డ్‌స్మిత్

# హత్యా రాజకీయాలు షురూ!

పదవీచ్యుతి పొందిన ప్రధానమంత్రులు, దేశాధ్యక్షులు ఇతర ప్రముఖులపై హత్యకేసులు, విద్రోహకేసులు నమోదుచేసి జైలుపాలుచేయడం పరిపాటిగా మారుతోంది. అటు చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్, రష్యా వంటి దేశాలు అనుసరిస్తున్న ఈ వైఖరి ఇప్పుడు బంగ్లాదేశ్‌కు సైతం పాకింది. బంగ్లాదేశ్‌లో యధేచ్ఛగా పాలన సాగించిన షేక్ హసీనా హయాంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందన్నది అక్కడి విపక్షాల వాదన. వందలకొద్దీ నాయకులను జైళ్లలోకుక్కారని, మరికొందరిని గృహనిర్బంధాలకు గురిచేసారని ఇప్పటికీ ఆమెపై అభియోగాలు నమోదయ్యాయి. వీటన్నింటికంటే భిన్నంగా పాకిస్థాన్ తరహాలోనే ఇప్పుడు మాజీ ప్రధాని షేక్ హసీనాపై హత్యకేసు నమోదుచేసారు. అంతేకాకుండా ఆమెపై నమోదయిన అభియోగాలు దర్యాప్తు చేయాలని బంగ్లాదేశ్ కోర్టు ఆదేశాలు జారీచేయడంతో ఇప్పుడు పొరుగుదేశంలో కూడా ప్రతీకారచర్యలు ప్రారంభించారన్నది అవగతం అవుతోంది. ఈ హత్యకేసు హసీనాతోపాటు మరో ఆరుగురు అత్యున్నత అధికారులపై నమోదుచేయాలని ఆదేశించింది. గతనెలలో జరిగిన పౌర అశాంతికి సంబంధించి అమీర్ హంజా అనే కిరణాషాపు ఓనర్ బంధువు కోర్టులో దాఖలుచేసారు. మేజిస్ట్రేట్ కూడా ఈకేసును దర్యాప్తుచేయాలని ఆదేశించడంతో ఇప్పుడు హసీనాపై మొట్టమొదటిసారిగా హత్యకేసు నమోదు అయిందని స్పష్టం అవుతోంది. గడచిన రెండునెలలుగా సాగిన అల్లర్లలో సుమారు 450మందికిపైగా చనిపోవడం వేలాదిగా నిరాశ్రయులు కావడం వంటి సంఘటనలతో ప్రధానిగాఉన్న హసీనా రాజీనామా చేయడం పొరుగుననే ఉన్న భారత్‌లో ఆశ్రయం పొందుతుండటం సంగతి తెలిసిందే. వాస్తవానికి బ్రిటన్ మరేదైనా దేశానికి వెళ్లాలనుకుంటున్న తరుణంలో ఎన్నికల్లో పాల్గొనాలని, బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చేయాలని ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం ఆమెకు ఆహ్వానం పంపించింది కూడా. వీటిపై హసీనా వైపునుంచి నిర్దిష్టమైన స్పందన లేకపోయినా ఆమెసాధ్యాసాధ్యాలను పరిశీలించుకుంటున్న తరుణంలో ఈ హత్యకేసు ఆమెకు చుట్టుకుంది. హసీనాతోపాటు అవామీలీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి, అంతర్గత వ్యవహారాల మంత్రి ఇతర సీనియర్ పోలీస్ అధికారులను ఇందులో ప్రతివాదులుగా చేర్చి కోర్టులో దాఖలుచేయడంతో కోర్టుకూడా కేసు నమోదుచేసి దర్యాప్తునకు ఆదేశించడంతో ఇప్పుడు బంగ్లా రాజకీయాలు మరో మలుపు తిరిగాయి. ఇదంతా హసీనా రాజకీయ ప్రత్యర్థులుచేస్తున్న కుట్రలోభాగమని చెపుతున్న అవామీ పార్టీ నాయకుల వాదనలను తాత్కాలిక ప్రభుత్వం నిర్ధారించాల్సిన అవసరం ఉంది. హసీనా పార్టీచేస్తున్న ఆరోపణలకు తగినట్లుగానే 'మనదేశంనుంచి భూతం వెళ్లిపోయింది. విద్యార్థి ఉద్యమం వల్లనే సాధ్యం అయింది' అని తాత్కాలిక సారథి యూనస్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు మరింత బలం చేకూరుస్తున్నాయి. దేశంలో తలెత్తిన కోటా మంటలు ఇప్పుడు హిందూత్వంపై దాడులకు సైతం ఆజ్యం పోస్తున్నాయన్న వాదనలు ఓపక్క బలంగా ప్రచారం జరుగుతోంది. అధికార మార్పిడి జరిగిన తర్వాత అవామీలీగ్ పార్టీకి మద్దతుగా నిలిచారన్న అక్కసుతోనే హిందువులు, హిందూ ధార్మిక సంస్థలు, వాణిజ్య సంస్థలపై దాడులు యధేచ్ఛగా సాగుతున్నాయి. వీటిపై ఇప్పటివరకూ తాత్కాలిక ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణకు దిగిరాలేదు. ముక్తసరిగా వారంతా మన సోదరులే, మనమంతా సమిష్టిగా పనిచేద్దాం అన్న మాటలతోనే సరిపెట్టారు. ఇప్పటికీ దాడులు కొనసాగుతుండటంతో ప్రపంచదేశాలు సైతం వీటిని ఖండిస్తున్నా బంగ్లా సారథులు మాత్రం వీటిని పెడచెవిన పెడుతున్నారనే చెప్పాలి. ఇవన్నీ ఒక ఎత్తయితే హసీనాపై నమోదుచేసిన కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే కావాలనే ఆమెపై నమోదు చేసినట్లుగా పార్టీనేతల వాదనను పరిగణనలోనికి తీసుకోవాలి. గతనెల 19వ తేదీ పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక కిరాణా వ్యాపారి చనిపోయారని, అందుకు హసీనా ఆమెప్రభుత్వానిదే బాధ్యత అని ఆ ఫిర్యాదులో ఉంది. హసీనా ఆందోళనను కఠినంగా అణిచివేయాలనిమిలిటరీని ఆదేశించడంవల్లనే తన బంధువు చనిపోయారన్నది ఫిర్యాదు సారాంశం. షేక్ హసీనా హయాంలో జరిగిన నేరాలు ఘోరాలు బయటికి రాలేదని, ధైర్యంతో తానొక్కడినే ముందుకు వచ్చినట్లు కేసు దాఖలుచేసిన వ్యక్తిపేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉంటే దేశ స్వాతంత్ర్యంలో కీలకభూమిక పోషించిన హసీనా పార్టీ కూడా ఎన్నికల్లో పోటీచేయాలని, ఆమె స్వదేశానికి రావాలంటూ పిలుపు ఇవ్వడం కూడా ఇప్పుడు హసీనాకు ముప్పు తెచ్చిపెడుతుందనే చెప్పాలి. తీరా దేశానికి వెళ్లిన తర్వాత ఆమెను అరెస్టుచేసినా ఆశ్చర్యపోనవసరంలేదు. అయితే హసీనాపై హత్యకేసు దర్యాప్తులో ఇప్పుడు బంగ్లా అధికారులు ఏవిధంగా స్పందిస్తారన్నది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కోర్టు ఆదేశాలు జారీచేయడంవల్ల విధిగా ఇప్పుడుదర్యాప్తు చేపట్టి హసీనాపై నేరారోపణలను రుజువు చేయాల్సిన బాధ్యత బంగ్లా పోలీసులదే. లేనిపక్షంలో మిలిటరీసారథి వాకర్‌ఉజ్‌జమాన్ తనకున్న విచక్షణాధికారాలతో అయినా కార్యాచరణను వేగవంతంచేయవచ్చు. వీటన్నింటి దృష్ట్యా చూస్తుంటే బంగ్లా ప్రధాని హసీనా హయాంలో కొనసాగిన అరాచకాలకు ఆమె జవాబుదారీ కావాల్సి వస్తున్నదని అవగతం అవుతోంది. వీటిపై అక్కడి అవామీలీగ్ స్పందన ఏమిటన్నదే తెలియాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తుంటే అవామీలీగ్ అధినేతకు ప్రతిపక్ష నేతలు ఎదుర్కొన్న సమస్యలు సవాళ్లే ఎదురవుతున్నాయి. వీటన్నింటి నుంచి అధిగమించేందుకు ఆమె భారత్ ఆశ్రయం నుంచి వెళ్లకపోవడమే మంచిదన్న అభిప్రాయంతో ఆమె కూడా ఏకీభవించక తప్పదు.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### అన్యాయపు శిక్ష

**ఏడాదిన్నర** కాలంగా మద్యం విధానంపై కేసులో జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి సిసోడియాకు సుప్రీం బెయిల్ మంజూరుచేసి ఊరటనిచ్చింది. ఆకేసు విచారణకు సిబిఐఇంకా సిద్ధంకాలేదు. దర్యాప్తు కొనసాగుతూనే ఉంది. ఈ మధ్యకాలమంతా ఆయన బెయిల్ కోసం కింది కోర్టులకు ఎక్కీదిగీ వస్తున్నారు. సిబిఐ, ఈడీ దార్యప్తు సంస్థలు లక్షల పేజీలతో సిద్ధపడుతూ, బెయిల్‌ని వ్యతిరేకిస్తూ రావడం వల్ల విచారణ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని చెప్పడం వల్ల ఆయనకు బెయిల్ ద్వారా స్వేచ్ఛ లభించలేదు. ఈవిషయాల్ని గమనించి సుప్రీం ఆయనకు బెయిల్ మంజూర చేసింది. కిందికోర్టులు రక్షణాత్మక వైఖరితో సేఫ్ గేమ్‌ఆడుతూ, బెయిల్ ఇవ్వకుండా ఆయన స్వేచ్ఛాహక్కుని కాలరాయడాన్ని తప్పు పట్టింది. ఎందుకంటే న్యాయ సూత్రాల ప్రకారం బెయిల్ అన్నది నిందితుడి సహజ హక్కు. జైలుతప్పనిసరి సమయాల్లోనే అవసరం. ఆ వ్యక్తి ద్వారా సాక్ష్యాలు ప్రభావితం అవుతాయనుకుంటేనో, లేదా ఆయన దేశం విడిచి పారిపోతాడనుకుంటేనో జైల్లో ఉంచడం అవసరం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**పురుషుల్లో** వస్తున్న అయిదు ప్రధాన క్యాన్సర్లలో ఉదర సంబంధ క్యాన్సరు ఒకటి. ఇది అధిక మసాలాలు కలిగిన, నిల్వఉంచిన ఆహారాలుతినటం, మద్యపానం వల్ల కొన్నేళ్లుగా ఈ వ్యాధి భారత్‌లో పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. కాబట్టి అధిక మసాలాలు కలిగిన, నిల్వ ఉంచిన ఆహారాలు తినటం మానేయాలి. మద్యపానం జోలికి వెళ్లకుండా ఉండాలి. ఒకవేళ అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### స్పెషల్ దర్శనం వసతి కల్పించాలి

**తిరుమల** తిరుపతి దేవస్థాన దర్శనం కొరకు ఆంధ్ర, తెలంగాణ అనే బేధాభిప్రాయం లేకుండా అందరికీ అనుకూలంగా దర్శనం లభించే విధంగా ప్రత్యేక కలియుగ దైవం అనుకూలంగా ప్రత్యేక స్పెషల్ దర్శనం వసతి ఉచితంగా లభించే విధంగా ఇరు ప్రభుత్వాలు కలియుగ ఆరాధ్య దైవం దర్శనం అందరికి లభించే విధంగా చర్యలు గైకోనగలరు.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

### పని సర్దుబాటు నిలిపివేయాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం చేపట్టినఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ నిలిపివేయాలి. రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులను సర్దుబాటు ప్రక్రియలో భాగంగా బలవంతంగా బదలీలకు రంగం సిద్ధంచేస్తోంది. దీనివల్ల విద్యాబోధనకు ఆటంకం కలగడమేగా, విద్యార్థులునాణ్యమైన విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొనేలా ఉన్నాయి. ప్రభుత్వం విద్యా రంగాన్ని మరింత బలహీనపరచడానికి సర్దుబాటు ప్రక్రియను తెరపైకి తీసుకొని రావడం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తోంది. కావున సర్దుబాటు ప్రక్రియను నిలుపుదలచేసి పదోన్నతులు, బదలీలు జరపడానికి మార్గదర్శకాలు జారీ చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### విరివిగా పథకాలు ప్రవేశపెట్టాలి

**భారత్** సుస్థిరాభివృద్ధి నివేదికలోని మూడవ అంశం అయిన అందరికి ఆరోగ్యాన్ని కొంతవరకు సాధించింది. అది నేషనల్ హెల్త్ మిషన్‌వల్ల కావొచ్చు. వివిధ రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్యక్రమాల వల్లకావొచ్చు. ఇదిసాధ్యం అయింది. అయితే ఇక్కడ ఒక చిక్కుముడి ఉంది. పుట్టగానే శిశువుల సంఖ్యలో అసమానతలు చోటు చేసుకుంటున్నాయి. ఇదిమొదటికే మోసం వస్తుంది. ఇంకాస్తా హైజినిక్‌గా ఇంకాస్తా దృఢంగా కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరం ఫామ్ అయింది. కేంద్రప్రభుత్వం అందిస్తున్న మాతృవందన యోజనతోపాటు తెలంగాణలో గత ప్రభుత్వం అమలు చేసిన కెసిఆర్ కిట్ లాంటి పథకాలు విరివిగా రావాలి.

-భారత అవినాష్, జనగామ

### సైనిక పాలనతో విసుగెత్తిన ప్రజలు

**జమ్మూకాశ్మీర్‌లో** సాధ్యమైనంత త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికలకమిషన్ ప్రకటించడం శుభపరిణామం. ఆర్టికల్ 370రద్దు చేస్తున్నప్పుడే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా తిరిగి ఇచ్చేస్తామని, ఎన్నికలు కూడా జరిపేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని అక్కడ పర్యటించిన ప్రతీ కేంద్రమంత్రి గుర్తు చేస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన అక్కడ ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజా ప్రకటన అక్కడి ప్రజలలో కొత్త ఆశలు కలిగిస్తోంది. 2022లో డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయినా సరే, ఇప్పటివరకూ ఎన్నికలు జరపకపోవడానికి కారణాలు ఏమిటో తెలియదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అరచేతిలో పెరుగుతున్న 'సోషల్ హింస'!

**సామాజిక శాంతికి విఘాతం కలిగించే సందేశాలతో, తమ టైంపాస్ కోసంచేసే అనవసరమైన సందేశాలతో, లేనిప్రేమను ఒలకబోస్తూ తోటిమొబైల్ వినియోగదారుల కాలాన్ని వృధా చేయడం ఓపరోక్ష ప్రచ్ఛన్న మానసిక హింసగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. మొబైల్ వాడకంలేని ఆధునిక మానవ జీవనం అసాధ్యమైన దృష్ట్యా ప్రతి మొబైల్ వినియోగదారులు స్వీయ నియంత్రణతో తోటి మొబైల్ వినియోగదారులకు మానసిక ప్రశాంతతతో కూడిన మొబైల్ జీవనాన్ని కానుకగా ఇవ్వవచ్చనే బుద్ధిజీవుల ఆకాంక్షలు నెరవేర్చబడతాయో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాలి.**



డాక్టర్ నీలం సంపత్

ఈ ప్రపంచంలో మానవాళి పుట్టుకతోపాటు వర్తమాన ప్రపంచంలో వారి ప్రతికదలికను ఎప్పటికప్పుడు గమనిస్తూ సదరు మానవాళిని సుస్థిరమైన భవిష్యత్‌వైపు నడిపించే ఏకైక సాధనమే సమాచారమనేది నిర్వివాదాంశమే. మానవ జీవన మనుగడకు మూలాధారంగా పనిచేసే శాస్త్ర సాంకేతిక పరిశోధనలూ, వాటికై ఆహోరాత్రులు శ్రమిస్తున్న మేధావుల కృషితో ఆవిష్కరించబడే అద్భుత ఫలితాలు విశ్వకళ్యాణానికి ఉపయోగపడే వీలుందనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. గతంలో సదరు విలువైన సమాచారం లేఖలద్వారా, టెలిగ్రామ్‌ల ద్వారా, టెలిఫోన్ ల్యాండ్ లైన్ల ద్వారా తుది వినియోగదారులైన ప్రజలకు చేర్చబడడానికి చాలా సమయం తీసుకునేది. ఒక్కోసారి లేఖలు వాటి నిర్దేశిత గమ్యాన్ని చేరుకోవడానికి సంవత్సరాల పాటు సమయాన్ని తీసుకున్న సంఘటనలతోపాటు మధ్యలో మాయమైన ఘటనలు కూడా లేకపోలేదు. కాని ఇప్పుడు మానవాళి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన అద్భుత ప్రగతి నేపథ్యంలో సృష్టించబడిన మొబైల్ ఫోన్లూ, కంప్యూటర్లు, ట్యాబ్ లాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లతోడ్పాటుతో ఇంటర్నెట్ సహకారంతో ఫేస్‌బుక్, ఎక్స్, లింక్డిన్, వాట్సాప్, మెసెంజర్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, షేర్‌చాట్, స్నాప్‌చాట్‌లాంటి వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సూపర్ సోనిక్‌వేగంతో సమాచార చేరవేత ఓ సామాజిక అనివార్యంగా మారిందనే కఠోర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. మరోవైపు మధురమైన మానవ సంబంధాల కొనసాగింపునకు సంబంధించి ఈవిశాల ప్రపంచంలో తమకు కావాల్సిన వారు ఏమూలన ఉన్నా సోషల్‌మీడియా వేదికగా పరస్పరం అతి తక్కువ ఖర్చుతో అత్యంత వేగంగా తమ యోగక్షేమాలను, కష్టసుఖాలను వారితో పంచుకోవడం ద్వారా పొందే స్వాంతనగానీ, సంతృప్తికానీ వెలకట్టలేనిదనే నిజాన్ని అంగీకరించక తప్పదు. ఆధునిక ప్రపంచంలో వారివారి అవసరాలనూ, అవకాశాలను బట్టి విభిన్న ప్రాంతాల్లో జీవిస్తున్న కోట్లాది ప్రజలు సంఘజీవులుగా తమ జీవితాలను సార్థకం చేసుకోవడానికి ఎదురవుతున్న భౌతిక దూరాలను జయిస్తూ ఒకరికొకరు మీకు మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చి పుచ్చుకునే ఓ అద్భుతమైన అవకాశాన్నిస్తున్నదనేది నిస్సందేహంగా సోషల్ మీడియాయేనని చెప్పక తప్పదు. ఎవరైనా వ్యక్తులు తమ వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలలో సాధించిన విజయాలను, ఎనలేని కృషితో పరిశోధనలతో ఆవిష్కరించిన అద్భుతమైన నవకల్పనలను, తమ చిరస్మరణీయమైన జీవితానుభవాలను తమ కుటుంబ సభ్యులు, బంధువులూ, ఆప్తమిత్రులతో పంచుకోవాలని ఆశించినప్పుడు వారికి సోషల్ షేరింగ్ తోడ్పడుతున్న తీరు అభినందనీయం. నిజానికితోటి మనుషుల్లో ప్రేరణ కలిగించడానికి తద్వారా అనూహ్యమైన సామాజిక మార్పును సాధించడానికి ఈ తరహా సందేశాల షేరింగ్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనేది నిర్వివాదాంశమే. నాలుగేళ్ల క్రితం అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్రంలో నల్లజాతికి చెందిన జార్జ్‌ఫ్లాయడ్‌ని ఓ శ్వేత జాతి దురహంకారి హత్య చేసిన వైనాన్ని వైరల్ చేసి అతనికి న్యాయం చేయడంతోపాటు జాతి దురహంకారాన్ని అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టిన ఘనత సోషల్ మీడియాదే. అదే విధంగా నిన్నటికి నిన్న పూనాపోర్షే లగ్జరీ కారు ప్రమాదానికి కారుకుడై ఇద్దరు సాఫ్ట్‌వేర్ నిపుణుల ప్రాణాలను తీసి కోటీశ్వరులైన తన తల్లిదండ్రుల పలుకుబడితో అత్యున్నత



స్థాయి చట్టసభ సభ్యులతోడ్పాటుతో పన్నెండు గంటలపాటు పోలీసు స్టేషన్‌లో రాజభోగాలను అనుభవించి బెయిల్ పొందిన మైనర్ బాలుడిని సోషల్ మీడియానే తిరిగి జైలుకు పంపించగలిగిన ఉదంతం బహిరంగ రహస్యమే. ఈ సమాజానికి సోషల్ షేరింగ్ చేస్తున్న అనేక సేవలకు పైరెండు ఘటనలు సజీవ ఉదాహరణలుగా భావించక తప్పదు. ఆధునిక సాంకేతికత వెన్నెముకగాఅందుబాటులోకి వచ్చినఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో వేలసంఖ్యలో కాంటాక్టుల స్టోరేజీ సదుపాయం వెసులుబాటుతో కుటుంబసభ్యులు, బంధుమిత్రుల వ్యక్తిగత కాంటాక్టులతోపాటు స్నేహితుల పేరుతో ఇతర పేర్లతో అనేక గ్రూపులను ఏర్పాటు చేసుకుంటూ ఒక్క క్లిక్‌తో వేల మందికి మెసేజ్‌లను పంపుతూ వారిని ఇబ్బందుల పాలుచేస్తున్న వైనం నిస్సందేహంగా బాధాకరమే. ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సు తోడ్పాటుతో అనివార్యంగా మొబైల్ వినియోగదారుల రూపంలో జీవితాల కొనసాగిస్తున్న ప్రజలు తమ ధనాన్ని, భూములను, ఇతరత్రా ఆస్తులను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్న వేళ వారికి తెలియకుండానే వెలకట్టలేని వారి సమయాన్ని అదే మొబైల్ వినియోగదారుల రూపంలో ఉన్న కొంతమంది ప్రజలు దొంగలిస్తున్న వైనం నిస్సందేహంగా ఆందోళన కలిగించేదే. వాట్సాప్ లాంటి సోషల్ మీడియా 256 మందితో ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని వారందరితో సమాచారాన్ని పంచుకునే సౌకర్యాన్ని కలిగించిన నేపథ్యంలో కేవలం ఒకేఒక క్లిక్‌తో గుడ్ మార్నింగ్, గుడ్ ఆఫ్టర్‌నూన్, గుడ్‌నైట్‌లతోపాటు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యతగల పండుగలకూ, పబ్బాలకూ సంబంధించిన మెసేజ్‌లు అందరికీ చేరబడుతున్నాయి. ఇలా ఒక వ్యక్తి తన మొబైల్‌లో ఓపదో, ఇరవయ్యో గ్రూప్‌లను కలిగి ఉంటే ఓ పదో, ఇరవైయో క్లిక్‌లతో ఓ రెండు, మూడు నిమిషాల కాలంలో కనీసం 2,560 నుండి గరిష్టంగా 5120 మంది మొబైల్ వినియోగదారులకు సదరు మెసేజ్‌లు చేరవేయగలదు. అంతమందిలో ఆయనకు ఎంతమంది ముఖాముఖి సంబంధముందో వారిలో ఎవరికైనా కష్టమొస్తే ఎంతమంది కన్నీళ్లను తుడవగలడమనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా భావించక తప్పదు. అసలు వాస్తవానికి భిన్నంగా ఐదు వేలపైచిలుకు మందిమొబైల్ వినియోగదారులు తమ సామాజిక బాధ్యతలో భాగంగా తాము అందుకున్న సదరు సందేశాలకు స్పందించాల్సిన బాధ్యతఏర్పడుతుంది. ఈ క్రమంలో అసలే తిరిగి పొందలేని అత్యంత విలువైనకాలాన్ని కోల్పోతున్న వైనం ఆందోళనకలిగిస్తోంది. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మానవాళికి అందించిన అత్యంత అరుదైనకానుక లాంటి మొబైల్‌నూ అది అందించే అనేక రకాలైన సేవలను ప్రజలంతా విస్తృతంగా ఉపయోగించుకోవాల్సిందే అనడంలో ఎలాంటి భేషజాలకు తావులేదు. ఆధునిక సమాజంలో ప్రజా జీవనాన్ని మెరుగుపరిచే, వారి మనుగడను సుస్థిరపరిచేఎంతో విలువైన విద్య, వైద్యపరమైన, శాస్త్రసాంకేతిక విజ్ఞాన సంబంధిత సమాచారవ్యాప్తి కోసం మొబైల్ ఫోన్లనూ, ఇంటర్నెట్‌నూ వాటి అనుసంధానంతో పనిచేస్తున్న అన్ని సోషల్ మీడియా వేదికలనూ గరిష్టస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా రెండువైపులా పదును ఉన్న కత్తి లాంటిదనే సత్యాన్ని మాత్రం ఎట్టిపరిస్థితుల్లో మరువరాదు. సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రతిరోజూ, ప్రతిక్షణం పరస్పరం తమతమ అభిప్రాయాలను పంచుకోవాలనుకునే వారు ఎవరైనా తమకుఇష్టమైనవారితో ముఖాముఖి కలుసుకొనిమాట్లాడుకునే వీలులేనప్పుడు వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్ లాంటి ఏదోఒక సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఎంతసేపైనా సందేశాల పరంపరతో కాలం వెళ్లబుచ్చవచ్చు. తమ వ్యక్తిగత విజయాలను అనుభవాలను షేర్ చేసుకోవచ్చు. సామాజిక శాంతికి విఘాతం కలిగించే సందేశాలతో, తమ టైంపాస్ కోసంచేసే అనవసరమైన సందేశాలతో, లేనిప్రేమను ఒలకబోస్తూ తోటిమొబైల్ వినియోగదారుల కాలాన్ని వృధా చేయడం ఓపరోక్ష ప్రచ్ఛన్న మానసిక హింసగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. మొబైల్ వాడకంలేని ఆధునిక మానవ జీవనం అసాధ్యమైన దృష్ట్యా ప్రతి మొబైల్ వినియోగదారులు స్వీయ నియంత్రణతో తోటి మొబైల్ వినియోగదారులకు మానసిక ప్రశాంతతతో కూడిన మొబైల్ జీవనాన్ని కానుకగా ఇవ్వవచ్చనే బుద్ధిజీవుల ఆకాంక్షలు నెరవేర్చబడతాయో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాలి. ●

# ప్రాథమిక విద్యపై నిర్మాణాత్మక అడుగులు

అంకం నరేష్

విద్యార్థి వికాసానికి పాఠశాల విద్య పునాది వంటిది. మౌలిక వసతులు, మంచి వాతావరణం ఉత్తమ బోధకులు ఉన్నబడుల్లో విద్యా కుసుమాలు వికసిస్తాయి. మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలవిద్యలో 26,819బడుల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయుల కొరత మౌలికవసతులు లేక నాణ్యమైనవిద్య గత దశాబ్ద కాలంగా అందని ద్రాక్షగా మారింది. పాఠశాల విద్యపై ప్రభుత్వాల పట్టింపు లేనితనం కారణంగా విద్యాప్రమాణాలు క్షీణించాయి. 2017, 2021లో నిర్వహించిన జాతీయ సాధన సర్వేలో మన రాష్ట్రంలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు దారుణంగా పడిపోయాయి. ప్రాథమిక స్థాయి విద్యార్థులు ప్రాథమిక భావనలు మర్చిపోయారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మెజార్టీ విద్యార్థులు చదవడం, రాయడం, గుణించడం వంటి కనీస అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడ్డారు. ప్రాథమిక స్థాయిలో 3,5,8,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన జాతీయ సాధన సర్వేలో పిల్లల పఠన, రాత, గణిత నైపుణ్యాలు బాగా తగ్గిపోయాయని నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. 2021లో నిర్వహించిన జాతీయ సాధన సర్వేలో ప్రాథమిక స్థాయిలోని మూడో తరగతి విద్యార్థులు చిన్న చిన్న పదాలు, గేయాలు సైతం చెప్పలేకపోయారు. త్రిభుజం చతురస్రం వైశాల్యాలను గణించడంలో, సంఖ్యలు గుర్తించి చదవడంలో ఐదవ తరగతి పిల్లలు విఫలమయ్యారు. ఎనిమిదో తరగతి పిల్లలు పటాలపై చారిత్రక ప్రదేశాలు, ప్రాంతాలను గుర్తించలేకపోయారు. పదవ తరగతి వారు సైతం మాతృభాషలో, ఆంగ్లంలో పదాలువాక్యాలను చదవలేక పోయారు. తెలంగాణ రాష్ట్రంలోని 4701పాఠశాల్లో 1,45,420 మంది విద్యార్థులకు నిర్వహించిన జాతీయ సాధన సర్వేలో ఫలితాలు జాతీయ సగటు కంటే తక్కువ నమోదయ్యాయి. 2017 న్యాస్ ఫలితాలతో పోల్చుకుంటే ఈసారి అన్ని తరగతుల విద్యాసామర్థ్యాలు తగ్గాయి. కారణం ప్రభుత్వ పాఠశాలల్లో కనీససౌకర్యాలు లేకపోవడం, తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకపోవడం, ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు లేకపోవడం, పాఠ్యాంశాలను దాటి బోధనస్థాయి విస్తరించకపోవడం, ఉపాధ్యాయుల పనితీరు బోధన నాణ్యతను ఎప్పటికప్పుడు అంచనావేసి అవసరమైన సంస్కరణలు తీసుకురాకపోవడం, విద్యారంగం మీద ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు చేయకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాథమికస్థాయిలో విద్యాప్రమాణాలను మెరుగుపరచడానికి దిద్దుబాటు చర్యలు చేపడుతున్నది. అమ్మ ఆదర్శ కమిటీలద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషిచేస్తున్నది. అలాగే ఇటీవల 25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంద్వారా ప్రాథమిక విద్యావ్యవస్థను పటిష్టపరచడానికి కృషి చేస్తున్నది. ఈ యేడాది రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాథమికవిద్యకు 21వేల కోట్లను కేటాయించినది. ఉన్నత పాఠశాలలో ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని కేటాయించింది. 11వేల నూతన ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి త్వరలో భర్తీ చేయనుంది. పిల్లల హాజరు, ఉపాధ్యాయుల బోధన పద్ధతులు, పాఠ్యపుస్తకాల పూర్తి వినియోగం, పర్యవేక్షణ మొదలైన విషయాలలో చర్యలు చేపడుతున్నది. 2024నవంబర్లో నిర్వహించే జాతీయసాధన సర్వేకు విద్యార్థులను ఉపాధ్యాయులను సంసిద్ధులను చేస్తున్నది. ప్రాథమికస్థాయిలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయునినియమించి పాఠ్యాంశాలను దాటి బోధనస్థాయి నివిస్తరించినప్పుడు, ఉపాధ్యాయుల బోధనపనితీరును ఎప్పటికప్పుడు అంచనావేసి అవసరమైన సంస్కరణలుచేపట్టినప్పుడే నాణ్య మైన బడిచదువు బంగారు భవితకు నారుమడి అవుతుంది. ●

# భూ వికేంద్రీకరణతోనే సేద్యం సాధ్యం

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచదేశాలు రెండు విభాగాలుగా ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు, పెట్టుబడిదారీ దేశాలుగా పరివర్తన చెందని వెనుకబడిన దేశాలు. ఈ రెండు విభాగదేశాల్లో ఉన్న భూ సంబంధాల్లోనూ తీవ్ర వ్యత్యాసాలున్నాయి. భూ ఆదాయాల్లోనూ తేడాలున్నాయి. మొత్తం భూగోళ విస్తీర్ణత 51కోట్ల చదరపు కిలోమీటర్లుగా అంచనాగా ఉంది. అందులో 36.1 కోట్ల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (71శాతం) సముద్రాలు విస్తరించి ఉన్నాయి. మిగిలిన 14.9 కోట్ల చదరపు కిలోమీటర్లు (27శాతం) భూభాగంగా ఉంది. అందులో 1.5కోట్ల చదరపు కిలోమీటర్లలో హిమనదులున్నాయి. 2.8 కోట్ల చదరపు కిలోమీటర్లు ఎడారులు, ఉప్పు భూములు, కొండలు, రాళ్లు, ఇసుక తిన్నెలు, సముద్ర తీరాలు వ్యాపించి ఉన్నాయి. మిగిలిన 10.6 కోట్ల చదరపు కిలోమీటర్లు నివాస యోగ్య ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో 4 కోట్ల చదరపు కిలోమీటర్లు అడవులు, 1.7 కోట్ల చదరపు కిలోమీటర్లు చిట్టడవులు, వృక్షజాలాలతోనిండి ఉన్నాయి. 15 లక్షల చదరపు కిలోమీటర్లు నగరాలు, గ్రామాలుగా ఉన్నాయి. సాగుకి యోగ్యమైనభూమి 4.8కోట్ల చదరపు కిలో మీటర్లుగా ఉంది. అందులో 3.7 కోట్ల చదరపు కిలోమీటర్లు పశువులు మేయడానికి పనికి వచ్చే గడ్డినేలలు, ఇతర మొక్కలు పెంచే భూములుగా ఉన్నాయి. 1.1 కోట్ల చదరపు కిలోమీటర్ల భూమిలోనే పంటలు పండిస్తున్నారు. పంట సాగుకి, పశుగ్రాస ఉత్పత్తికి కలిపి 190 కోట్ల, 69 లక్షల, 21వేల 938 హెక్టార్ల భూమి ఉన్నట్లు ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ, ఇతర పరిశోధనా సంస్థలు అంచనా వేశాయి. 2022 నవంబర్‌లో ప్రపంచ జనాభాలో 800 కోట్లకు చేరింది. సగటున మనిషికి హెక్టార్ భూమిఉన్నట్లుగా లెక్కవేయబడింది. 1950లో 220కోట్ల జనాభా ఉన్నప్పుడు సగటున నాలుగు హెక్టార్ల భూమిఉంది. ఏ కుటుంబంలోనైనా 50శాతం కన్నాఎక్కువ సమయాన్ని శ్రామికులు వ్యవసాయ వ్యాపకాలకు ఉపయోగిస్తే, వాటిని కుటుంబ కమతాలుగా ప్రపంచ వ్యవసాయ సంస్థ పరిగణిస్తుంది. ఈవిధంగా 90 శాతం కుటుంబ యాజమాన్యంలో వ్యవసాయంఉంది. వీటి కింద మాత్రం 54.7 శాతం మాత్రమే భూమి ఉంది. ఈ కుటుంబాల సగటు విస్తీర్ణం 2.2 హెక్టార్లు మాత్రమే. మిగతా 10శాతం కుటుంబాల వద్ద 45.3 శాతం భూమి ఉంది. దీన్ని గమనిస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా కొద్ది మంది చేతుల్లో భూ కేంద్రీకరణ ఎక్కువగా ఉందని స్పష్టమవుతుంది. ప్రపంచంలోని అనేక దేశాల మధ్య సగటు భూ విస్తీర్ణంలో కూడా చాలా తేడా ఉంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో కుటుంబ సగటు విస్తీర్ణం 180 హెక్టార్లుకాగా, ఆస్ట్రేలియాలో 3,340 హెక్టార్లుగా ఉంది. ఉత్తర అమెరికాలో 221.6 హెక్టార్లు. దక్షిణ అమెరికాలో 34 హెక్టార్లుగా సగటు కమతం ఉంటే యూరప్‌లో 12.8హెక్టార్లుగా ఉంది. ఆఫ్రికాలో 9.2హెక్టార్లు ఉంటే, తూర్పు ఆసియాలో 4.5 హెక్టార్లు. భారత్‌లో 1.02 హెక్టార్లు. కాగా బంగ్లాదేశ్‌లో 0.8 హెక్టార్లుగాఉంది. ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనూ కొన్ని యూరోపియన్ దేశాల్లోనూ కుటుంబ కమతాలు అగ్రభాగాన ఉన్నాయి. గత యాభై సంవత్సరాల్లో ఉన్న కమతాలసంఖ్య 30శాతం తగ్గింది. అతి చిన్న కమతాలు మూడురెట్లు పెరగగా, అతి పెద్దకమతాలు ఐదు రెట్లు పెరిగాయి. జపాన్‌లో గత నలభై సంవత్సరాల్లోరెండు హెక్టార్లలోపు ఉన్న కమతాలు70శాతం అంతరించాయి. ఆస్ట్రేలియాలో 37శాతం తగ్గాయి. న్యూజిలాండ్‌లో 40హెక్టార్ల కన్నా తక్కువ ఉన్న చిన్న కమతాలు, 800హెక్టార్ల కన్నా ఎక్కువ ఉన్న పెద్దకమతాలు 35శాతం పెరిగాయి. పశ్చిమ యూరప్‌లో 70శాతం, యూరప్‌లో 40 శాతం భూకమతాలు తగ్గాయి. అర్జెంటైనాలో 40శాతం, చిలీలో 15శాతం, కొలంబియాలో 50శాతం, ఉరుగ్వేలో 20శాతం కమతాలు కూడా తగ్గాయి. జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మొదలగు దేశాలు పెట్టుబడిదారీ దేశాలుగా మారటంతో, అక్కడి వ్యవసాయం కూడా పెట్టుబడిదారీ వ్యవసాయంగా మారి పెద్ద, పెద్ద భూ యాజమాన్యాలు ఏర్పడ్డాయి. ఈక్రమంలో చిన్నరైతులు భూములు కోల్పోయి వారి సంఖ్య తగ్గింది. వ్యవసాయం గిట్టుబాటుకాక నష్టపోయిన మధ్యతరహా రైతులు చిన్న కమతాలుగా మారటంతో చిన్న కమతాల సంఖ్య పెరిగింది. చిన్న, మధ్యతరగతి కుటుంబ కమతాల భూములు పరాయికరణ కావటం వల్ల పెద్ద కమతాలసంఖ్య ఐదురెట్లు పెరిగింది. ఈ విధంగా భూ కేంద్రీకరణ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా బహుళజాతి సంస్థలు సహజ వనరులను కొల్లగొట్టడమే కాకుండా పెద్దఎత్తున భూములను స్వాధీనం చేసుకుంటున్నాయి. బిల్‌మనోన్ అనే బిలియనీర్‌కు 9 లక్షల హెక్టార్ల భూమి ఉంది. ఆస్ట్రేలియాలో 10శాతం ఉన్న పెద్ద భూకామందుల, కంపెనీల వద్ద ఆ దేశంలోని మొత్తం భూమిలో 50శాతం ఉంది. యూరోపియన్ యూనియన్‌లో 50 శాతం హెక్టార్ల కన్నా ఎక్కువ భూమి ఉన్న కమతాలు 7.5 శాతం ఉంటే, వాటి కింద మొత్తం భూమిలో 68.2 శాతం భూమిఉంది. భారతదేశంలో 10శాతం కుటుంబాల వద్ద 45 శాతం భూమిఉంది. ఈ భూకేంద్రీకరణను గమనిస్తేపెట్టుబడిదారీదేశాల్లో పెద్దఎత్తున భూఎస్టేట్‌దారులు, కార్పొరేట్‌సంస్థల వద్ద భూ కేంద్రీకరణ ఉంటే, భారతదేశంలాంటి వెనుకబడిన దేశాల్లో 80శాతం చిన్నకారు రైతుల వద్ద 40శాతం భూమి ఉంటే పది మంది భూకామందుల వద్ద 45 శాతం భూమిఉంది. సేద్యంద్వారా లభించే ఆదాయంలోనూ తీవ్రమైన వ్యత్యాసంఉంది. హెక్టార్‌లోపు భూమి కలిగిన రైతులకు వచ్చే ఆదాయం, పెద్ద కమతాలకు వచ్చే ఆదాయంలో చాలా తేడాఉంది. ఒక హెక్టార్‌నుండి లభిస్తున్న ఆదాయం మొజాంబిక్‌లో 78డాలర్లు, జింబాబ్వేలో 83 డాలర్లు, మలావీలో 424 డాలర్లు, ఇథియోపియాలో 1184 డాలర్లు ఉందని అంచనా వేయబడింది. మొత్తం సహారాదిగువన ఉన్న ఆఫ్రికా దేశాల్లో ఒక హెక్టార్‌కు లభిస్తున్న ఆదాయం 535 డాలర్లు మాత్రమే. ఈ దేశాల ప్రజలు దారిద్ర్యరేఖను దాటాలంటే హెక్టార్‌కు కనీసం 1250 డాలర్ల నికర ఆదాయం కావాలి. భారతదేశంలో కూడా హెక్టార్‌కు నికరఆదాయం600 డాలర్లకు మించి ఉండటం లేదు. ఇందుకు భిన్నంగా ప్రపంచంలో 11 శాతంగా ఉన్న పెద్ద కమతాల ఆదాయం సంవత్సరానికి 3,50,000 డాలర్లకు మించి ఉంది. అమెరికాలో మూడు శాతంగా ఉన్న పెద్దకమతాలు, ఆ దేశ వ్యవసాయ ఉత్పత్తిలో 43శాతం ఆర్జిస్తున్నాయి. దీన్ని గమనిస్తే ప్రపంచవెనుకబడిన దేశాల్లో పంటలకు సరైన ధర లభించక ఆదాయం తక్కువరావడంతో నష్టాలపాలై భూములు కోల్పోతున్నారు. మరోపక్క కార్పొరేట్‌సంస్థలు, పెద్దభూకమతాల వారు సేద్యం ద్వారా లక్షలాది డాలర్లు పొందుతూ తమ భూవిస్తీర్ణతను పెంచుకుంటూపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సేద్యపుభూమికి ఎంతోప్రాధాన్యతఉంది. పెద్ద భూకామందుల వద్దఉన్న భూమి, కార్పొరేట్లవద్ద పోగుబడిన భూమి పేద రైతుల, చిన్నరైతుల పరమైనప్పుడే సేద్యపు భూమి ప్రయోజనం నెరవేరుతుంది. అదిజరగాలంటేవెనుక బడిన వ్యవసాయదేశాల్లో నూతన ప్రజాతంత్ర విప్లవాలు, పెట్టుబడిదారీ దేశాల్లో సోషలిస్టు విప్లవాలు విజయవంతం కావాలి. ●

## ఫేక్‌న్యూస్ ఫ్యాక్ట్ చెక్‌పై

# కేరళలో ఐదో తరగతి నుంచే పాఠ్యాంశాలు

### దేశంలోనే మొదటిసారిగా కేరళ ఐసిటి కార్యాచరణ



**తిరువనంతపురం, ఆగస్టు 13:** ఫేక్‌న్యూస్‌ను గుర్తించే ఫ్యాక్ట్ చెకింగ్ వ్యవస్థపై కేరళ ప్రభుత్వం ఇకనుంచి పాఠ్యాంశాలుగా చేరుస్తోంది చిన్నప్పటినుంచే విద్యార్థులకు ఫేక్‌న్యూస్ పట్ల అవగాహన పెంచేందుకు వీలుగా ఐసిటి టెక్స్ట్ బుక్స్‌లో ఐదునుంచి ఏడో తరగతి వరకూ విద్యార్థులకు ఈ పాఠ్యాంశం బోధిస్తారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో వస్తున్న బోగస్ న్యూస్‌ను వాస్తవ నిర్ధారణచేసి గుర్తించడం వంటి అంశాలు ఈబోధనాంశంలో ఉంటాయి. అంతకుముందు బ్రిటన్‌లోమాత్రమే ఈ వ్యవస్థనుఅ మలుచేసారు. 2022లో కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఒడ్ టెక్నాలజీ ఫర్ ఎడ్యుకేషన్( కెఐటిఇ)విభాగం సిఇఒ కె అన్వర్ సాదత్ ఈ అంశంపై శిక్షణ ఇచ్చే వ్యవస్థకు నియమితులయ్యారు. మొత్తం ఐదునుంచి పది తరగతుల్లో 19.72 లక్షల మంది విద్యార్థులకు వీటిపై శిక్షణ ఇచ్చారు. భారత్‌లోనే మొట్టమొదటిసారిగా తమ ప్రభుత్వం ఇప్పటి వరకూ 9.48 లక్షలమంది ప్రాథమికోన్నత విద్యా ర్థులు, 10.24 లక్షలమంది హైస్కూలు విద్యార్థులకు 5920 మంది ట్రైనర్లతో శిక్షణ ఇప్పించినట్లు సిఇఒ సాదత్ తెలిపారు. సత్యమేవ జయతే శీర్షికన ఇస్తున్న రెండున్నర గంటలపాటు శిక్షణ నాలుగు విభాగాలపైనే ఉంటుంది. నిత్యజీవితంలో ఇంటర్నెట్ వినియోగం, సోషల్ మీడియా తప్పొప్పులు, ఫేక్‌న్యూస్ వ్యాప్తిని ఎలా అరికట్టాలి అన్న అంశాలపై శిక్షణ ఇస్తారు. తప్పుడు సమాచారం, లోపభూయిష్ట సమాచారం అన్న అంశాలపై వారికి సోదాహరణంగా వివరణ ఇస్తారు. అలాగే అధీకృత సమాచార వ్యవస్థపైనా శిక్షణలో భాగంగాఇస్తారు. ఈ విభాగంలో ఇప్పటివరకూ జరిగిన అధ్యయనాలను కూడా విద్యార్థులకు బోధిస్తారు. సోషల్ మీడియాలో వస్తున్న సమాచారం వాస్తవాలు, ఖచ్చితత్వం, భాషాప్రయోగం వంటి వాటిపైనా విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. కొత్త ఐసిటి టెక్స్టుబుక్స్‌లో బోగస్ న్యూస్ గుర్తించడం, విద్వేషపూరిత, హానికరమైన సమాచారం గుర్తించడం వంటివి ప్రధాన అంశాలుగా ఉంటాయి. సత్యమేవ జయతే అన్న శీర్షిక అర్థానికి అనుగుణంగానే బోధనాంశాలుంటాయని తేలింది. 6,8,9,10 తరగతుల పాఠ్యాంశాలను ఇప్పటికే రివైజ్‌చేసినట్లు ఐసిటి ప్రకటించింది. తాజాగా సోషల్‌మీడియా ఇతర విబాగాల్లో వస్తున్న కొత్త పోకడలను కూడా వీటిలో పొం దుపరిచారు. ఐదో తరగతినుంచే విద్యార్థులకు ఇంటర్నెట్ వినియోగం, కంప్యూటర్‌స్క్రీన్ నిర్వహణ తీరుతెన్నులపైనా పాఠ్యాంశాలు ఉన్నాయి. ఏడోతరగతి టెక్స్టుబుక్‌లో తనిఖీ, గుర్తింపు అంశాల ప్రాధాన్యతను వివరిస్తూ పాఠాలున్నాయి. అవాస్తవ సమాచారం వ్యాప్తిచేయడం ఎలా నేరం కిందకు వస్తుందన్న అంశాన్ని కూడా ఇందులో బోధించారు. ఏడో తరగతి టెక్స్టుబుక్‌పరంగా దేశంలోనే మొట్టమొదటిసారి కృత్రిమమేథపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు సిఇఒ సాదత్ వివరించారు.

## ఆరోగ్య సంరక్షణ వృత్తుల చట్టం అమలుకాకపోవడంపై సుప్రీం సీరియస్

### అక్టోబర్ 12 వరకు గడువిచ్చిన ధర్మాసనం



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించిన అనుబంధ వృత్తుల చట్టాన్ని అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు మండిపడింది. అక్టోబరు 12వ తేదీకల్లా ఈ చట్టాన్ని అమలుచేయాలని ఆదేశించింది. దీనిని ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చింది. ఈ మేరకు కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సిజెఐ జస్టిస్ డివై. చంద్రచూడ్, జస్టిస్ జెబిపార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉన్న ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ చట్టం అమలుపై రెండు వారాల్లోగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలకు చెందిన అన్ని రాష్ట్రాల కార్యదర్శులతో ఆన్‌లైన్ సమా వేశం నిర్వహించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను ఆదేశించింది. జాతీయ వైద్య కమిషన్, భారత దంత వైద్యమండలి, ఇతర నియంత్రణ మండళ్ల పరిధికి వెలుపల ఉన్న ఆరోగ్య సంరక్షణ అనుబంధ వృత్తులకు సంబంధించి రాష్ట్ర స్థాయి మండళ్లను ఏర్పాటు చేయాలని 2021లో తీసుకొచ్చిన నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ చట్టం చెబుతోంది. మూడేళ్లయినా ఈ చట్టం అమలుకాకపోవడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యానికి రెండువారాల్లో సమాధానం దాఖలు చేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జిత్ బెనర్జీని ధర్మాసనం ఆదేశించింది.

## రూ.30వేల కోట్ల 100 వందేభారత్ రైళ్ల కొనుగోలు డీల్ రద్దు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశంలో వందేభారత్‌రైళ్లను మరింతగా ప్రవేశపెడతామని చెప్పిన నరేంద్ర మోడీ ఎన్డీయే ప్రభుత్వం తాజాగా 30 వేల కోట్ల విలువైన వంద వందేభారత్‌కోచ్‌ల కొనుగోళ్లను నిలిపివేసింది. ఆల్‌స్టామ్ ఇండియా కంపెనీకి ఈ భారీ డీల్ అప్పగించిన రైల్వేశాఖ ఈ ఒప్పందాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆల్‌స్టామ్ ఇండియా ఎండి ఒలివర్ లోయ్‌సన్ డీల్ రద్దయిన అంశాన్ని ధృవీకరించారు. భారతీయ రైల్వేలు తమకు ఇచ్చిన ఆర్డర్‌ను రద్దుచేసిందని చెప్పిన సిఇఒ భవిష్యత్తులో మరింత హంగులతో రూపొందిస్తామని చెప్పారు. కంపెనీ బిడ్డింగ్ ధరలు ఒక్కొక్క రైలుకు 150.9 కోట్లుగా కోట్ చేసింది.ఈ మొత్తం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్న రైల్వే శాఖ 140 కోట్లకు కుదించాలని కోరింది. అయితే ఆల్‌స్టామ్ ఇండియా ఈ డీల్‌ను మధ్యేమార్గంగా 145 కోట్లవద్ద ముగించాలని భావించింది. 30వేలకోట్ల టెండర్‌కు ఆల్‌స్టామ్ ఇండియా తక్కువ కోట్‌చేసిన సంస్థగా నిలిచింది. ఈ మొత్తంలోనే 100 వందేబారత్ కోచ్‌లను తయారుచేసింది. స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మేధా సెర్వోడ్రైవ్స్ ఇందుకోసం 170 కోట్లతో బిడ్ దాఖలుచేసింది. అంతకుముందు కాంట్రాక్టులో 200వందే బారత్ స్లీపర్ ట్రెయిన్ కోచ్‌లను ఒక్కొక్క ర్యాక్‌కు 120 కోట్లుగా కేటాయించి ఇచ్చినట్లు తేలింది. మరోవిడత జారీచేసే టెండర్లలో మరింత ఎక్కువ మంది బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉందని ప్రస్తుత బిడ్‌లో అయితే కేవలం ఇద్దరే పాల్గొన్నట్లు రైల్వేశాఖ చెపుతోంది. ఆర్ అండ్ డి సౌకర్యాలు కూడా బిడ్డర్ కంపెనీకి ఉండాలి. ప్రోటోటైప్ ఉత్పత్తి సామర్థ్యంతో ఉండాలి. బిడ్ గెలిచిన కాంట్రాక్టు సంస్థ రైలు సెట్లు పంపిణీచేసిన వెంటనే 13వేల కోట్లు అందుకుంటారు. మిగిలినమొత్తం 35యేళ్లపాటు మెయింటెనెన్స్ కోసం చెల్లిస్తారు.



## డేరా బాబాకు పెరోల్

**చండీఘర్, ఆగస్టు 13:** అత్యాచారం కేసులో ఖైదీగా ఉన్న గుర్మీత్ రామ్‌రహీమ్ సింగ్(డేరా బాబా)కు మంగళవారం 21 రోజుల పెరోల్ మంజూరు అయిందని, ఈ తాత్కాలిక పెరోల్ సమయంలో, ఉత్తరప్రదేశ్ బాఘ్‌పట్‌లో బర్నావాలోని తన ఆశ్రమానికి డేరాబాబా వెళ్తాడని అధికారవర్గాలు తెలిపాయి. తాత్కాలిక విడుదల కోసం డేరాబాబా చేసుకున్న అభ్యర్థనను ఆగస్టు 9న హైకోర్టు పరిశీలించింది. జూన్‌లో అత్యాచారం, హత్య కేసుల్లో నిందితుడైన డేరా బాబాకు పెరోల్ ఇవ్వడానికి న్యాయస్థానం తిరస్కరించింది. అనుమతి లేకుండా డేరాబాబాకు పెరోల్‌ను ఇవ్వద్దని హైకోర్టు హర్యానా ప్రభుత్వానికి స్పష్టం చేసింది. గతంలో డేరాబాబా, తన ఆశ్రమంలో ఇద్దరిపై అత్యాచారం చేసాడనే నేరంపై అరెస్టు అయి, హర్యానా రోహతక్ జిల్లాలోని సునారియా జైల్‌లో ఉన్నాడు. 2019లో డేరాబాబాతో సహా మరో ముగ్గురిని జర్నలిస్టు హత్యకేసులో దోషులుగా న్యాయస్థానం తేల్చి చెప్పింది. 2002లో ఆశ్రమ మాజీ మేనేజర్ రంజిత్‌సింగ్ హత్యకేసులో దోషులుగా ఉన్న డేరా బాబాతో సహా మరోనలుగురిని హైకోర్టు నిర్దోషులని తీర్పుచెప్పగా, ప్రత్యేక సిబిఐకోర్టు హత్యానేరంపై వారికి యావజ్జీవ ఖైదును విధించింది. హత్యపూరిత కుట్రలో దోషులుగా తేల్చింది.

## బంగ్లాదేశ్ మాజీ పిఎం షేక్ హసీనాపై హత్య కేసు



**ఢాకా, ఆగస్టు 13:** కల్లోలిత బంగ్లాదేశ్‌లో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మరో కీలక పరిణామం చోటుచేసుకొంది. ప్రధాని పదవిని వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాపై హత్య కేసు నమోదైంది. ఆమెతోపాటు మరో ఆరుగురిపైనా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిలా మార్చింది. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందలమంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు ఆ సంఖ్య 550కి పేగా చేరుకుంది. ఈ క్రమంలోనే మొహమ్మద్‌పుర్‌లోని ఓ కిరాణ దుకాణ యజమాని అబుసయ్యద్ కూడా మరణించాడు. అతడి మరణానికి మాజీ ప్రధాని షేక్ హసీనానే కారణమని ఆరోపిస్తూ సయ్యద్ సంబంధికుల్లో ఒకరు ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెతోపాటు మరో ఆరుగురిపైనా కేసు నమోదైంది. నిందితుల్లో అవామీ లీగ్ పార్టీ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ క్వాదర్, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్, మాజీ ఐజి అబ్దుల్లా అల్ మామున్ సహా మరికొందరు ఉన్నారు. కాగా.. రిజర్వేషన్లకు వీడ్కోలు పలికి ప్రతిభకు పట్టం కట్టాలంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. నిరసనలు హింసాత్మకంగా మారడంతో బంగ్లాదేశ్ అగ్నిగుండంలా మారింది. అవామీ లీగ్ నేతృత్వంలోనే ప్రభుత్వం కూలిపోయింది. దీంతో షేక్ హసీనా రాజీనామా చేసి దేశాన్ని వీడారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొం దుతున్నారు. ఈ క్రమంలోనే బంగ్లాలో సైన్యం తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆమె అక్కడున్నంత మాత్రాన భారత్‌తో తమ ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినవని తాత్కాలిక ప్రభుత్వం పేర్కొంది. అయితే.. నోబెల్ గ్రహీత, బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణం తర్వాత హసీనాను ఉద్దేశిస్తూ దేశం నుంచి మాన్‌స్టర్ వెళ్లిపోయిందంటూ వ్యాఖ్యానించారు విద్యార్థి నాయకులు ప్రతిపాదించడంతో ప్రధాన న్యాయమూర్తిగా సయ్యద్ రెఫాత్ అహ్మద్‌ను నియమించారు.

### కోర్టుకెక్కిన ‘ఫేక్ బాబా’ వివాదం..


## పరువు నష్టం దావా వేసిన జ్యోతిర్మఠ్ శంకరాచార్య



**డెహ్రాడూన్, ఆగస్టు 13:** ఉత్తరాఖండ్‌లోని జ్యోతిర్మఠ్ పీఠాధిపతి శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద, శివానంద యోగ విద్యాపీఠం వ్యవస్థాపకులు స్వామి గోవిందానంద సరస్వతిల మధ్య వివాదం ముదిరింది. తనను దొంగ బాబాగా అభివర్ణించడాన్ని తప్పుపడుతూ అవిముక్తేశ్వరానంద ఢిల్లీ కోర్టులో గోవిందానందపై పరువునష్టం దావా వేశారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ‘ఇది మంచి పద్ధతి కాదు.. ఆయన కొంచెం ఆవేశానికి లోనై ఉంటారు. దీనిలో పరువు నష్టం ఉందని అనుకోము’ అని న్యాయమూర్తి నవీన్ చావ్లా వ్యాఖ్యానించారు. ‘మీరు సాధువు. ఈ విషయంపై ఎందుకు ఆందోళన చెందుతున్నారు. మీలాంటి వారు వీటిని పట్టించుకోకూడదు. ఇలాంటి వాటితో మిమ్మల్ని కించపర్చలేరు. సాధువులు తమ పనులతోనే గౌరవాన్ని పొందుతారు’ అని న్యాయమూర్తి పేర్కొన్నారు. స్వామి గోవిందానంద తమ క్లయింట్‌ను ‘దొంగ బాబా’ అన్న విషయాన్ని అంతకుముందు అవిముక్తేశ్వరానంద న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ‘ప్రజలను అపహరిస్తున్నటుల, హిస్టరీ షీటర్ అని, రూ. 7,000 కోట్ల విలువైన బంగారాన్ని దొంగిలించినట్లు, సాధ్వీలతో సంబంధాలు పెట్టుకొన్నట్లు, పలు క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ’ గోవిందానంద ఆరోపించారని కౌన్సిల్ పేర్కొంది. దీనిపై స్పందించిన న్యాయ స్థానం ఈ దశలో ఆదేశాలు జారీ చేయడం సాధ్యం కాదని తెలిపింది.జులై 21వ తేదీన గోవిందనంద ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి.. అవిముక్తేశ్వరానందపై పలు ఆరోపణలు చేశారు. ఒక దశలో దొంగబాబా అని కూడా అన్నారు. వారణాసి న్యాయస్థానం ఆయనపై నాన్‌బెయిల బుల్ వారెంట్‌ను జారీ చేసిందన్నారు. మరోవైపు అవిముక్తేశ్వరానంద ఇటీవల కాలంలో కేదార్‌నాథ్ ఆలయంలో 225 కిలోల బంగారం మాయమైందని, అయోధ్య రామాలయంలో జరిగిన కార్యక్రమంలో లోపాలు ఉన్నాయని పలు ఆరోపణలు చేసి వార్తల్లో నిలిచారు. అప్పట్లో ఆయనను సినీనటి కంగనా రనౌత్ సహా పలువురు విమర్శించారు. వీరిలో గోవిందానంద సరస్వతి కూడా ఉన్నారు. శంకర భగవత్పాదులు నెలకొల్పిన నాలుగు పాఠాల్లో ఉత్తరాఖండ్‌లోని జ్యోతిర్మఠ్ ఒకటి.

## ఫేస్‌బుక్ ప్రకటనలతో రూ.3 కోట్లు నష్టం!

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు



**లక్నో, ఆగస్టు 13:** టెక్నాలజీ పెరుగుతున్న వేగంగా.. మోసాలు కూడా పెరుగుతున్నాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించుకునేవారు టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పటికే సైబర్ దాడుల్లో కోట్ల కొద్దీ డబ్బు పోగొట్టుకున్న సంఘటనలు గతంలో చాలానే తెలుసుకున్నాం. అలాంటి మరో సంఘటన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని ఇందిరాపురం నివాసితులైన సబనిత, మృణాల్ మిశ్రా ఫేస్‌బుక్‌లో ఏకంగా రూ. 3.1 కోట్లు నష్టపోయారు. స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి అంటూ ఈ దంపతులను మోసం చేసి.. సైబర్ నేరగాళ్లు జులై, ఆగస్టు మధ్య కాలంలో వివిధ బ్యాంకు ఖాతాలను బదలీ చేయించుకున్నారు. నిజానికి సబానితా మిశ్రా ఫేస్‌బుక్‌లో ఒక ప్రకటన చూసి దానిపైన క్లిక్ చేశారు. ఆ తర్వాత వ్యాపార సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న వాట్సాప్ గ్రూప్‌లో ఆమెను యాడ్ చేశారు. గ్రూప్ అడ్మినిస్ట్రేటర్ రజత్ చోప్రా జిటిసి అనే పోటీలో పాల్గొనమని సభ్యులను ప్రోత్సహించారు.ఇన్వెస్ట్‌మెంట్ సలహా కోసం మొదట నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రూ. 2,000 చెల్లించాలని.. ఆపై షేర్లు, ఐపిఒ ఇన్వెస్ట్‌మెంట్లకు కూడా బదలీ చేయాలని చెప్పారు. అప్పటికే వాట్సాప్ గ్రూప్‌లో ఇతరులు తమ పెట్టుబడులపై లాభాలు అందుకున్నట్లు వివరించారు.ఐపిఒ లావాదేవీల్లో ఒకదాని కోసం కంపెనీ తనకు రూ. 80 లక్షల అప్పుగా ఇచ్చిందని సబానితా మిశ్రా తెలిపారు. ఆమె తన ఖాతాను యాక్సెస్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, ఆ డబ్బును తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. అలా చేయడానికి ఆమె తన తండ్రి ఫిక్స్‌డ్ డిపాజిట్ మొత్తాలను తనఖా పెట్టింది. ఆ తర్వాత ఒక అకౌంట్ యాక్సెస్ చేయగలిగింది. కంపెనీ యాప్‌లో ఆమె పెట్టుబడులు, లాభాల వివరాలను చెక్ చేసుకోగలిగింది. కానీ డబ్బును మాత్రం విత్‌డ్రా చేయలేకపోయింది. ఆ తర్వాత ఆమెకు అనుమానం వచ్చిన వాట్సాప్ నెంబర్ ద్వారా కాల్ చేసినప్పుడు అవన్నీ స్విచ్ ఆఫ్ వచ్చాయి. దీంతో చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించారు.

## సెబీ ఆదాని వ్యవహారంపై 22న కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆదాని వ్యవహారంలో హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఇపుడు దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఆదాని గ్రూప్‌కు అనుకూలంగా వ్యవహరించారని సెబి చీఫ్ మాధబిపూరి బుచ్ రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీపార్టీ దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేస్తోంది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జున్‌ఖర్గే రాష్ట్రాల ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. అంతేకాకుండా రానున్న అసెంబ్లీ ఎన్నికలపైనా విస్తృత చర్చలు జరిపారు. సంస్థాగత వ్యవహారాల్లోను పార్టీ పటిష్టతను మరింతగా పెంచుకోవాలని ఆయన సూచించారు. సెబీ, ఆదాని గ్రూపులమధ్య ఉన్న సంబంధాలనుప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమగ్ర దర్యాప్తుతోనే వీటిని వెలుగులోకి తీసుకురాగలమని ఖర్గే ఈ సందర్భంగా సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. మోడీప్రభుత్వం వెంటనే సెబీ ఛైర్‌పర్సన్ రాజీనామాను కోరాలని, అంతేకా కుండా ఆదాని సెబీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుచేసి విచారణ జరిపించాలని డిమాండ్‌చేసారు. సమావేశం తర్వాత సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 22వ తేదీ ఆందోళన చేపడుతుందని, సెబి చీఫ్‌రాజీనామా చేయాలని, జెపిసి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈఆందోళన కొన సాగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ హిం డెన్‌బర్గ్ రీసెర్చి ఒక నివేదికను విడుదలచేస్తూ సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్ ఆమె భర్త ధవల్ బుచ్‌లకు ఆదాని నిధుల బదలీ కుంభకోణంలో ప్రమేయం ఉందని, వారికి కొన్ని ఆదాని షెల్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసింది.

ఈ ఆరోపణలతో ఇపుడు ఎన్డీయే, ఇండియా బ్లాక్ పార్టీల మధ్య పెద్ద రాజకీయ పోరుకు బీజం వేసి నటయింది. సెబీ ఛీఫ్‌ను తొలగించి వెంటనే జెపిసి దర్యాప్తును జరిపించాలని ఇండియా కూటమి డిమాండ్‌చేస్తోంది.

## కోల్‌కతా డాక్టర్ హత్య కేసు

# సిబిఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

### మూడు వారాల్లో నివేదిక

**కోల్‌కత్తా, ఆగస్టు 13:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన కోల్‌కత్తా వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనలో కోల్‌కత్తాహైకోర్టు సంచలన నిర్ణయం ప్రకటించింది. ఈకేసును కేంద్ర దర్యాప్తునంస్థ సిబిఐకి బదలీచేసి మూడు వారాల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. పశ్చిమబెంగాల్‌లో సంచలనంగా మారిన కోల్‌కత్తా వైద్యురాలి హత్యాచారం కేసును ఇక ఎంతమాత్రం జాప్యం జరగకూడదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ సందర్భంగా కోర్టు ఆసుపత్రి పరంగా అనేక లోపాలను ఎత్తి చూపించింది. 31 యేళ్ల డాక్టర్ మృతికి అసలు లోపాలు కూడా ఎక్కువ ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె దుస్తులు తొలగించిన దశలో కనిపించిందని, ఆమె శరీరం అంతా రక్తంతోను గాట్లతోను ఉన్నట్లు గుర్తించినా ఆసుపత్రి యాజమాన్యం అలక్ష్యం చేసిందని ఆరోపించింది. సాక్ష్యాలు తారుమారు కాకుండా ఉండాలంటే స్వతంత్ర దర్యాప్తు అవసరమని అందుకే సిబిఐకి దర్యాప్తు బాధ్యతలుఅప్పగిస్తున్నట్లు వెల్లడించింది. కోర్టు మాజీ ప్రిన్సిపాల్ డా.సందీప్‌గోష్‌పైనా అనేక చురకలు వేసింది.

ఇలాంటి హృదయవిదారక సంఘటనపై ఆయన సానుకూల దృక్పథంతో లేరని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆయన్ను వెంటనే రిలీవ్‌చేసి శెలవుపై పంపించాలని కూడా ఆదేశిం చింది. కోల్‌కత్తా నేషనల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెళ్లినా ఘోష్‌ను వెంటనే రిలీవ్‌చేసి సెలవుపై పంపించాలని కోర్టు హుకుం జారీచేసింది. ఘోష్ రాజీనామాచేసిన వెంటనే మరో కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించడంపై రాష్ట్రప్రభుత్వాన్ని నిలదీసింది. పాలకవర్గం బాధితుడితో కానీ, బాధితురాలి కుటుంబంతోకాని లేదని కోర్టు ధనుమాడింది. ఘటన జరిగిన ఐదురోజులు గడిచినాకూడా ఇప్పటివరకూ నిర్ధారణ లేదని, సాక్ష్యాలు ధ్వంసంచేసే అన్ని అవకాశాలున్నాయని కోర్టు సమర్థించింది. తక్షణమే ఈకేసును సిబిఐకి బదలీచేయడం సముచితమని కోర్టు అభిప్రాయపడింది. బాధితు రాలి ఒంటిపై తీవ్ర గాయాలు కనిపించాయి. పోస్టుమార్టం నివేదికలోన ంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె కళ్లు, నోరు ప్రైవేటు భాగాల నుంచి రక్తస్రావం జరిగింది. మెడ ఎముక ఫ్రాక్చర్ అయింది. ముఖంపై గోటితో రక్కిన గుర్తులున్నాయి. ఆమెపై లైంగికదాడి జరిగిందని తేలింది. ఆమె మృతదేహం సెమినార్ హాలులో కనిపించడం, ఆమె బట్టలు చిందరవందరగా శరీరం అంతా గాయాలు కనిపించిన తర్వాత ఆసుపత్రి పరిపాలన విబాగం స్పందించిన తీరుపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి తల్లితండ్రులు స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌తో ఏకీభవించింది. కెవి రాజేంద్రన్ కేసును ఈసందర్భంగా ఉదహ రించారు. ఈకేసులో కొన్ని గతంలోని అరుదైన కేసుల్లో న్యాయపరమైన పూర్తి దర్యాప్తును నిర్ధారించేందుకు తప్పనిసరిగా బదిలీచేసే అధికారం ఉపయోగించాలని సుప్రీంకోర్టు పేర్కొన్న తీర్పును హైకోర్టు ఉదహరించి సిబిఐకి కేసును బదలాయించింది.





## ట్రంప్ ఇంటర్వ్యూను 20కోట్ల మందిపైగా విన్నారు: ఎలాన్ మస్క్



**వాషింగ్టన్,ఆగస్టు 13:** సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలనం సృష్టిస్తున్నారు.ఆయన పోస్టులకు ఇంటర్వ్యూలకు లక్షల సంఖ్యలో వీక్షకులు వస్తున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు ఎక్స్‌లో పోస్టు పెట్టడం దాని యజమాని ఎలాన్ మస్క్‌కు ఇంటర్వ్యూ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ కార్యక్రమాన్ని ఏకంగా 200 మిలియన్లమందికి పైగా విన్నారు. దీనిపై మస్క్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ప్రధాన మీడియాను ఆయన తప్పు పట్టారు. వారు ట్రంప్ సంభాషను పట్టించుకోలేదని కానీ దీంతో అది ఇప్పుడు 200మిలియన్ల శ్రోతలను దాటేసే దశలో ఉందని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్‌తో చర్చాకార్యక్రమం సాంకేతిక కారణాలవల్ల 45 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ ఇంటర్వ్యూ కొనసాగుతుం డగానే ట్రంప్ ఎక్స్ హ్యాండిల్ 200 మిలియన్లకు పైగా ఇంప్రెషన్లను అందుకున్నట్లు ట్రెండింగ్ పొలిటిక్స్ సహయజమాని కొల్లిన్ రోగ్ పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ నిన్నటి నుంచి ఎక్స్‌లో పోస్టు చేయడం మొదులు పెట్టారు. దాదాపు 14 గంటల క్రితం ఆయన పంచుకున్న వీడియో 39 మిలియన్ల వీక్షణలను సాధించింది.లక్షా64 మందీ రీపోస్టు చేశారు. దీంతోపాటు నేను అధ్యక్షుడిగా ఉన్న నాటి కంటే ఇప్పుడు బాగున్నారా అంటూ చేసిన వ్యాఖ్యలు 29 మిలియన్ల మంది చూశారు. ట్రంప్ ఇంటర్వ్యూ సమయంలో సామాజిక మాధ్యమంపై సైబర్ దాడి జరిగింది. ఈ విషయాన్ని ఎలాన్ మస్క్ స్వయంగా వెల్లడించారు. తమ మాధ్యమం పై భారీగ ఆడీడీఓఎస్ దాడి జరిగిందని ఆయన పోస్టు చేశారు. దీంతో ఈ కార్యక్రమం శ్రోతల సంఖ్య బాగా తగ్గిందన్నారు.

## మనిషి కాదు మృగం!

# భార్యను తాడుతో బైక్‌కు కట్టి ఈడ్చుకెళ్లిన వైనం

**జైపూర్, ఆగస్టు 13:** భార్యపై అనుమానంతో కట్టుకున్న భార్యనే తన మోటారుబైక్‌కు తాడుతో కట్టి ఈడ్చుకెళ్లిన కరుడుగట్టి భర్త ఉదంతం నాగౌర్‌లో వెలుగుచూసింది. భార్య తన సోదరి వద్దకు వెళతానన్న వాగ్వాదంతో భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. వెళ్లేందుకు వీలులేదని భర్త స్పష్టం చేశాడు. వెళతానని భార్యభీష్మించుకొని కూర్చుంది.దీంతో ప్రేమ్ రామ్‌కు కోపం వచ్చింది. భార్యపై కోపంగా ఉన్న ప్రేమ్‌రావ్..ఆమె కాళ్లు, చేతులను తాడుతో కట్టాడు. దీంతో మహిళా అచేనంగా మారింది. ఆ తాడును వీలర్‌కు కట్టాడు. సోదరి ఇంటికి వెళతావాఅంటూ కొన్ని రౌండ్లు తిప్పాడు.ఆ దారి రాళ్లతో ఉండడంతో గాయపడింది. పక్కనే ఉన్న జనం ఎవరు కలుగజేసుకోలేదు. సాయం చేయండి అని అరిచినా పట్టించుకోలేదు. వీడియో తీసేందుకు మాత్రం ఇంట్రెస్ట్ చూపించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో షేర్‌చేయడంతో వైరల్ అయ్యింది. పోలీసుల దృష్టికిరావడంతో ఆరా తీస్తే ఈ ఘటన నెలరోజుల క్రితం జరిగింది. బాధి తురాలు ఫిర్యాదు చేయకపోవడంతో వెలుగులోకి రాలేదు.బాధిత మహిళ భర్తతో విడిగా ఉంటున్నారు. ప్రస్తుతం బంధువుల ఇంట్లో తలదాచుకున్నారు. ఘటన గురించి ఇప్పటివరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. మరోలా కేసును ఫైల్ చేసుకున్నారు. అతనికి గట్టిగా బుద్ధి చెప్పాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



# పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మకు హారతులు పునరుద్ధరిస్తాం

## రాష్ట్ర మంత్రుల బృందం వెల్లడి



అధికారులకు సూచనలిస్తున్న రాష్ట్ర మంత్రులు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 13, ప్రభాత'వార్త' :** పవిత్ర కృష్ణ, గోదావరి నదీమతల్లుల పవిత్ర సంగమ ప్రదేశంలో తిరిగి నవహారతులు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు ఆనంరామనారాయణ, పార్థసారథి, పొంగూరు



స్వర్ణతాపడం పనులకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

నారాయణలు వెల్లడించారు. మంగళవారం సంగమ ప్రాంతంతో పాటు శ్రీ దుర్గమ్మ వారి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులనడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఎకరాల భూమిని పవిత్ర సంగమం వద్ద సేకరించి ఆలయ నిర్మానం చేస్తామన్నారు. 35 నుండి 45 రోజుల్లోపల ప్రతిష్టాత్మకంగా నవహారతుల కార్యక్రమాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు వెల్లడించారు. ఈ మేరకు సంగమ ప్రదేశానికి వచ్చే రోడ్డును అభివృద్ధి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ హారతుల కార్యక్రమానికి రు.11లక్షల వరకు ఖర్చవుతుందని దాతల సహాకరం కూడా తీసుకుంటామన్నారు. మరోమారు కమిటీ సభ్యులు సమావేశమై పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. పవిత్ర సంగమ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యా టకంగా అభివృద్ధి చేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు పలు శాఖల సహాకరం తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా సిఆర్‌డిఏ నుండి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటునట్లు మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇతర శాఖలు వారి బడ్జెట్లలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని సరా ్వంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కృష్ణమ్మవారికి ఇచ్చే హారతులతో రాష్ట్ర సస్యశ్యామలంగా వుంటుందన్నారు. హారతులు జరిగే ప్రాంతానికి కృష్ణానదికి అవతల లంకభూములను సేకరించి పర్యాటక ప్రదేశంగా రూపొందిస్తామన్నారు. పవిత్ర సంగమం నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు బోట్‌షికారు, స్పీడ్‌బోట్‌ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం మంత్రులు దురాఘాట్ వద్ద కేశఖండనశాల విస్తరణకు పక్కనే వున్న మునిసిపల్ వాటర్‌ట్యాంక్ వద్ద వున్న ప్రదేశంపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు, ఇంజనీరింగ్ ఇఇలు మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ నిదిమీనా, తిరువూరు ఆర్‌డిఓ మాధవి, దేవదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ అజాద్, ఇరిగేషన్ ఇఇ కృష్ణారావు, కొండపల్లి మున్సిపల్ కమీషనర్ బి రమ్యకీర్తన, డిసిపి వెస్ట్ హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు హైదరాబాద్‌కు చెందిన గీత రు.1,01,116ల విరాళాన్ని మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు

# అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.కోటి భూరి విరాళం

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్లు నిర్వహణకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ రూ.1కోటిని విరాళం అందించింది. విజయవాడకు చెందిన ఈ సంస్థ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిగారిని కలిసి రూ.1కోటి చెక్కును అందించారు.

రాబోయే ఐదేళ్ళపాటు అన్న క్యాంటీన్‌కు రూ.కోటి విరాళం అందిస్తానని శ్రీనివాసరాజు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజును సీఎం చంద్రబాబు అభినందించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జౌత్సాహికులు, ఎన్ఆర్ఐలు సహకరించాలని కోరారు. పురపాలక శాఖా మంత్రి పి.నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్లు నిర్వాహణకు రూ.కోటి భూరి విరాళం అందిస్తున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు

# సిఎం చంద్రబాబును కలుసుకున్న ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సునీతా కృష్ణన్



**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సామాజిక కార్యకర్త,ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సునీతా కృష్ణన్ మంగళవారం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసారు.సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణపై డాక్టర్ సునీత కృష్ణన్ సామాజిక ఉద్యమం నిర్వహిస్తున్నారు.ఇటీవల ఆమె చంద్రబాబు నాయుడును కలవాలని ఆసక్తిని ఎక్స్ వేదికగా వ్యక్తం చేసారు.అందుకు ఆయన స్పందించి ఆమెకు నేడుగా అపాయింట్‌మెంట్ ఖరారు చేసారు.నేడు చంద్రబాబును ఆమె కలుసుకున్నారు,ఆయనకు సునీతా కృష్ణన్" ఐ యామ్ వాట్ ఐ యామ్"ను మీకు అందించడం నాకు లభించిన గౌరవంగా భావిస్తాను. మీ విలువైన సమయాన్ని నా కోసం కేటాయించిందనందుకు ధన్యవాదాలని ఆమె ఆయనతో వ్యాఖ్యానించారు.ఈ విషయాన్ని డాక్టర్ సునీతా కృష్ణన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.లైంగిక నేరాగాళ్ళ వివరాలు,ఆ తరహా నేరాలు అరికట్టడానికి అవసరమైన సమాచారాన్ని సీఎం చంద్రబాబుకు తాము అందించామన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో స్పందించారన్నారు.ఆమె ట్వీట్ పట్ల చంద్రబాబు సోషల్‌మీడియా వేదికగా స్పందించారు,.సునీతా కృష్ణన్‌గారు.మీ ఆలోచనలను పంచుకున్నందెకు కృతజ్ఞతలు, ఏ విధమైన సహాయ సహకారాలతో ముందుకు పోవాలన్న దానిపై ఆలోచిస్తున్నామన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణ

### - రాష్ట్రరవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి - పారదర్శకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తాం: కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నెలకొన్న భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిచేందుకఏ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర రవాణా క్రీడల శాఖామంత్రి, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా మంత్రి అధ్యక్షతన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రి మాట్లాడుతూ మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ 5 సంవత్సరాలలో చేయాల్సిన పని ఏదైనా ఉందంటే అది రైతు కంట్లో నీరు తుడిచే బాధ్యత ఆ బాధ్యతను నెరవేర్చడానికి ఇంత త్వరగా రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంపై సీఎంకు, రెవెన్యూ మంత్రికి మనందరి తరుపున ధన్యవాదాలు తెలియ జేస్తు న్నామన్నారు. భూములను మనకు చేరువ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులదే అని రెవెన్యూ వ్యవస్థలో జరిగిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని సరైన పాసుపుస్తకాలు, వన్‌బి అడంగల్ తదితర వాటిపై ట్యాంపరింగ్ జరిగిందని రైతులు వస్తున్నారని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.వంశ పారంపర్యంగా వస్తున్న భూమి మన పేరున లేకపోతే ఎంత నరకయాతన అనుభవిస్తామో మనందరికి తెలుసు కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ పరంగా ఏవైతే భూ సమస్యలున్నాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆగస్టు 15న జిల్లా మంత్రి లాంచనంగా ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయన్నారు. ఆయా మండలాల్లోని తహసీల్దార్లు, డీటీ, ఆర్ఐ, వీఆర్వో మండల సర్వేయరు గ్రామసర్వేయర్ ఫారెస్టు దేవాదాయ తదితర అధికారులు ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించామని జేసీతో పాటు ముగ్గురుసబ్ కలెక్టర్లు స్పెషల్ అధికారులుగా నియమించడం జరుగుతుందన్నారు గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ముందుగానే ప్రకటిస్తామని తెలిపారు. భూమి సమస్యల పరిష్కారానికి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై శాసనసభ్యులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్వో సత్యనారాయణరావు, రైల్వేకోడూరు, రాజంపేట ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా స్థానికత ఉన్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.వారందరిని ఇక్కడి విధుల నుంచి రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.,విభజన సమయంలో కేటాయించిన 122 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.తెలంగాణా అభ్యర్థనపై సానుకూల రీతిలో స్పందించిన ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.రీలీవ్ అయ్యే తెలంగాణా ఉద్యోగులు వారు తమ క్యాడర్ ర్యాంకుల్లోనే విధుల్లో చేరతారని వెల్లడించింది.వీరంతా ఏపీ రాష్ట్ర సచివాలయంలోను,ఆ పరిధిలోని హెచ్‌వోడీల్లో పనిచేస్తున్నారు.దాదాపు 10ఏళ్ళ వారంతా తమను రిలీవ్ చేసి తెలంగాణా పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తెలంగాణా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉన్నత విద్యారంగంలో సంస్కరణలకు సహకారం అందిస్తాం

### - మంత్రి లోకేష్‌ను కలిసిన సింగపూర్ వర్శిటీ ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి



**అమరావతి, ఆగస్టు 13:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగంలో మెరుగైన విద్యాప్రమాణాలు ,ర్యాంకింగ్స్ ,మెరుగుదల ,సంస్కరణల అమలుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి చెప్పారు. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య ,ఐటి శాఖల మంత్రి నారాలోకేష్‌ను ప్రొఫెసర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ్రంలోని యూనివర్శిటీల పనితీరు మెరుగుదలకు ఎపిలో ర్యాంకింగ్స్ మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయనతో చర్చించారు. రీసెర్చి ,ఇన్నోవేషన్స్ లో వెనుకబడి ఉండటమే .ఎపిలో ర్యాంకింగ్స్ తగ్గుదలకు కారణమని,వీటిని మెరుగుపరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ప్రొఫెసర్ చౌదరి పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఎక్స్ జర్ తేవడానికి అవసరమైన పాఠ్యాంశాల మార్పులు,ఇతర విధానాలను ఎపి వర్శిటీలతో పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. దీని ద్వారా జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఎపి యూనివర్శిటీలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీలకు చెందిన విద్యారంగ నిపుణులు ,విద్యార్థులు తమ యూనివర్శిటీని సందర్శించి సింగపూర్‌లో అవలంభిస్తున్న పద్ధతులను అధ్యయనం చేయాలని చౌదరి ఆహ్వానించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో యూనివర్శిటీ ర్యాంకింగ్ మెరుగుదలకు యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ సహాయ సహకారాలు తీసుకుంటామని చెప్పారు. ప్రొఫెసర్ చౌదరి నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్‌లో స్ట్రాటజిక్ ఇండియా అండ్ ఇనిషియేటివ్స్ విభాగానికి సీనియర్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

# ఫ్రీ హోల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు: మంత్రి అనగాని

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఫ్రీహోల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని ఒరిజనల్ అసైనీలకు లబ్ది చేకూర్చేందుకే లక్ష్యమని మంత్రి అనగాని తెలిపారు. ప్రభుత్వానికి చెందిన కొన్ని భూములను కూడా గత ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ పెట్టేశారని రెవెన్యూ యంత్రాంగం గుర్తించినట్లు వెల్లడించారు. ఫ్రీ హోల్డులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలపై రెవెన్యూ శాఖ లెక్కలు తీస్తోంది. రెవెన్యూ సదస్సుల్లో గత ప్రభుత్వ భూ బాగోతాలన్నీ బయటకు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అంటున్నారు. కొన్ని ప్రభుత్వ భూములను నిషేదిత జాబితా నుంచి ఫ్రీ హోల్డ్ చేశారని ప్రజా అవసరాలకు ఉంచిన ప్రభుత్వ భూములను ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేశారని మంత్రి వెల్లడించారు. నిజమైన అసైనీలకు న్యాయం చేసేందుకే మూడు నెలల పాటు ఫ్రీ హోల్డ్ వ్యవహారంలో జరిగిన తప్పులన్నింటినీ సరిచేస్తామన్నారు. ఒరిజనల్ అసైనీలకు వందకు వంద శాతం పూర్తి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఒరిజనల్ అసైనీలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు కుట్ర పూరితంగా ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములను చౌకగా కొట్టేశారని ఆయన ఆరోపించారు. అసైన్డ్ చట్టానికి సవరణ వస్తుందని ముందే తెలుసుకొని వైసీపీ నేతలు ఒరిజనల్ అసైనీల నుంచి అతి తక్కువ ధరలకే భూములను కొనేశారని మంత్రి అన్నారు. నిబంధనలకు విరుద్దంగా అనర్హులకు అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేశారన్నారు. రిజిస్టర్ అయిన అసైన్డ్ భూముల్లో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా గిఫ్ట డీడ్లుగా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని మంత్రి చెప్పారు. 20 ఏళ్ల పరిమితి దాటని భూములను కూడా ఫ్రీ హోల్డ్ చేసినట్లు సమాచారముందన్నారు.

# కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.ఆగస్టు13:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఢిల్లీలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ప్రాంతీయ కార్యాలయాలు ఏపీలో ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో మైనింగ్ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏపీలో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మైనింగ్ మినరల్ ప్రాసెసింగ్ ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక గ్రానైట్ ప్రమోషన్ బోర్డును ఏర్పాటు చేయాలి. ఆర్ఐఎన్ఎల్‌కు క్యాప్టివ్ ఇనుప ముడి ఖనిజం, బొగ్గు గనులను తక్షణమే కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి. క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్ పెట్టుబడుల్ని ఏపీ ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలి. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# పదేళ్లలో కెసిఆర్ అప్పులే మిగిల్చారు

### బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ కౌంటర్

**హైదరబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర రుణాన్ని పదింతలు పెంచింది. తెలంగాణ ప్రజలకు అప్పులు,కల్వకుంట్ల కుటుంబానికి ఆస్తులు పెంచిందని తెలంగాణ కాంగ్రెస్ "ఎక్స్"వేదికపై ట్వీట్ చేసింది. కేవలం ఎనిమిదినెలల రేవంత్‌పాలనలో చేసిన అప్పులు అని బిఆర్ఎస్‌పార్టీ చేసిన ట్వీట్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రతిగా సమాధానం ఇచ్చింది. కెసిఆర్ గత పదేళ్ళలో తెలంగాణ ప్రజలకు అప్పులు,కల్వకుంట్ల వారసులకు ఆస్తులు పంచి పెట్టిందని విమర్శలు చేసింది.తెలంగాణ ఆవిర్భావం నాటికి 75,577కోట్లు అప్పులున్నాయని,అవి 2021-22 నాటికి అవి2.83 లక్షల కోట్లకు చేరాయని కేంద్రం తెలిపినట్లు పేర్కొంది. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేషన్‌లు లక్షా 50వేల కోట్లు అప్పులు తీసుకొన్నాయని 12 బ్యాంకులనుంచి కార్పొరేషన్‌లు ప్రభుత్వరంగ సంస్థలు తీసుకున్న రుణాలు లక్షా 30వేల కోట్లని వివరించినట్లు 'ఎక్స్' వేదిక నుంచి తెలిపింది. అలాగే అక్టోబర్ నాటికి 4,33,817.6 కోట్ల అప్ప ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2014 నుంచి బిఆర్ఎస్ భారీగారుణంపెంచింది. తెలంగాణ ఏర్పాటునాటికి 72,658 కోట్ల రుణం 2024నాటికి 7.11 లక్షల కోట్లకు పెంచిందని కాంగ్రెస్ ఎక్స్‌వేదికపై నుంచి వ్యాఖ్యానించింది. రేవంత్ సర్కార్ ఎనిమిది నెలలలో చేసింది కేవలం 50వేల కోట్లు మాత్రమే అని బిఆర్ఎస్ ఆరోపించింది. ఇలాగే కాంగ్రెస్ చేస్తూపోతే ఐదేళ్ళలో 3.75లక్షల కోట్లరూపాయలు దాటుందని బిఆర్ఎస్‌పేర్కొంది. ఒక కొత్త ప్రాజెక్టు లేదు సంక్షేమం లేదు నిమిషానికి కాంగ్రెస్ పాలకులు అప్పులు చేస్తున్నారన్నారు.

# ఉన్నత ప్రమాణాలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతాం : సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నత ప్రమాణాలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోను అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఉన్నత విద్యాసంస్థల్లోను పలు సంస్కరణలను తీసుకుని వస్తామన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎం చంద్ర బాబునాయుడు మానవవనరులు, విద్యశాఖలపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయిన విధానాన్ని అధికారులు వివరిస్తుంటే ఎంతో ఆవేదనగా ఉందన్నారు.ఒక్క ఉపాధ్యాయ పోస్టు గత ప్రభుత్వంలో భర్తీ కాలేదన్నారు.అధికారుల నివేదికను బట్టి విద్యావ్యవస్థను వైకాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. త నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్రాప్ అవుట్ సంఖ్య జీరోకు చేరాలి. జీఈఆర్ పెరగాలన్నది లక్ష్యం. బడి బయల పిల్లలను బడిలో చేర్పించాలి. కిట్ల పంపిణీలో 2,3 నెలల ఆలస్యం అయింది. సకాలంలో పంపిణీ చేయడంలో విఫలమైన సంబంధిత ఏజెన్సీని పక్కనబెట్టాలి. ఉన్నత విద్యాశాఖలో ఏపీపీఏఆర్ చేస్తే మన రెగ్యులర్ అకాడమిక్ స్కిల్స్ పై ఒక ఐడియా వస్తుంది. స్థానిక జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాలి. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, టెక్నికల్, యూనివర్సిటీలు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్, ఎలిమెంటరీ తదితర విద్యా సంస్థలు ఉన్నాయి. వీటిని భావితరాల భవిష్యత్ కేంద్రాలుగా తయారు చేయాలి. కాలానికను గుణంగా కరికులమ్ మార్పు చెందాలి ఏపీ విద్యా వ్యవస్థ బెస్ట్ అనేలా విధానాలు ఉండాలి. అధికారులు ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకొని సాధనకు కృషి చేయాలి. 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాఠశాలల్లో ఉండాలి. అంతకన్నా వయస్సు ఉన్న వాళ్ల అంగన్ వాడీల్లో ఉండాలి. ప్రస్తుతం పాఠశాలల్లో విజ్ఞాన విహార యాత్రలు లేవు, క్రీడలు లేవు విద్యావ్యవస్థ ధ్వంసం అయ్యింది. మళ్లీ విజ్ఞాన విహార యాత్రలు, క్రీడలు పాఠశాలల్లో ప్రవేశపెట్టాలి, ఒత్తిడిలేని విద్యను అభ్యసించాలి. ఆనందంగా పిల్లలు చదువుకోగలగాలి. గతంలో మా హయాంలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాం ఇంటరాక్టివ్ విద్యా విధానం తీసుకొచ్చాం. అయినప్పటికి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఉత్తమ విద్యావిధానాలు అవలంభించాలి. ఆడియో, వీడియో, ఫీల్డ ఎడ్యుకేషన్ విధానం ఎలా ప్రవేశపెట్టాలి అన్న అంశం ఆలోచించాలి. విద్యార్థుల్లో స్కిల్స్ మరింత మెరుగుపరచాలి పాఠశాలల్లో ఎక్కడా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా నాణ్యత దెబ్బతినకూడదు. ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయో అన్నింటికీ వాలంటీర్లను తీసుకోండి. పాఠశాలల్లో విజ్ఞాన, విహార యాత్రలు, క్రీడలు నిర్వహించాలి. పిల్లలు ఒత్తిడి లేకుండా ఆనందంగా చదువుకునే పరిస్థితి రావాలి అని సూచించారు. మొదట అందరూ పాఠశాలకు రావడం నేర్చుకుంటే ఆ తర్వాత ప్రభుత్వ బడులకు తీసుకురావడం ఎలా అనేది ఆలోచించొచ్చు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ఎక్కడో చోట బడిలో ఉండాలి.కాంట్రాక్టర్లుకు ఏకరీతి దుస్తులను సరఫరా చేయలేకపోతే ఆ పరిమాణాన్ని మిగతా కాంట్రాక్టర్లుకు సమానంగా పంచాలి. ఆలస్యం కాకుండా చూడాలి. విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబరు ఇచ్చేలా చూడాలి అని తెలిపారు.

ఈ సమావేశంలో మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాల విద్యను ఏ విధంగా అస్తవ్యస్థం చేసిందో సీఎం చంద్రబాబుకు వివరించారు.2014-2019 మధ్య ఉన్న ఉత్తమ విధానాలను ఆ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు.అప్పటి పరిస్దితులను పూర్తిగా మార్చివేసిందన్నారు.పాఠశాల విద్య,ఉన్నత విద్యలో ప్రమాణాలను పెంచడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి లోకేష్ సమావేశంలో వివరించారు.నాడు,నేడు కార్యక్రమంతో గత ప్రభుత్వం ఆర్థిక అరాచకానికి పాల్పడిందని విమర్శించారు.



మానవ వనరులు,విద్యాశాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబునాయుడు, పక్కన మంత్రి నారా లోకేష్

# మహిళా భద్రత కోసం త్వరలో కమిటీ

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల భద్రత కోసం త్వరలో స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. మంగళ వారం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా భద్రత విభాగం డిజి షిఖా గోయల్, డిఐజి రెమా రాజేశ్వరితో స్పెషల్ డ్రైవ్ విధివిధానాలపై చర్చించారు. స్వల్పకాలిక ప్రణిగళితో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.

సొంత నివాసాల్లో, దగ్గరి మనుషుల నుంచి మహిలలకు వేదింపులు పెరగడం బాధకరం అన్నారు. బాధిత మహిళలు బహిరంగంగా మాట్లాడేలా ధైర్యం కల్పిస్తామన్నారు. సమాజంలో ఆలోచన మారే విధంగా ప్రణాళిక రూపొందిస్తామని వెల్లడించారు. విద్యా సంస్థలు, ఇతర సంస్థల్లో అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లు చేపడతామన్నారు. మహిళా మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి కమిటీలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలుచేస్తున్నామన్నారు. మహిళా భద్రత కోసం స్వయం సహాయక సంఘాల సహాయాన్ని తీసుకుంటామని వెల్లడించారు. మహిళా సంఘాల్లో 63లక్షల మంది సభ్యులు ఉన్నాయన్నారు.

మహిళా సంఘం సభ్యులతో గ్రామ స్థాయి నుంచి సోషల్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలను వేదించకుండా పురుషులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

మహిళలను గౌరవించడం,

నేరాలు జరిగినప్పుడు పడే శిక్షలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పిం చాలని, ఇందుకోసం పాఠ్యాంశాల్లోనూ వీటిని చేర్చాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

## మరో రూ.3 వేల కోట్లు అప్పు చేసిన సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో బహిరంగ మార్కెట్లో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ మరో 3 వేల కోట్ల రూపాయల మేర అప్పు సేకరించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్లో తెలంగాణ ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ వేలం వేసి తద్వారా ఈ మొత్తాన్ని రాష్ట్ర ఖజానాకు జమ చేసింది. ఈ మేరకు ఈ మొత్తానికి అవసరమైన బాండ్లను రిజర్వ్ బ్యాంక్ ద్వారా రాష్ట్ర ఆర్థిక శాఖ జారీ చేసింది. 1,000 కోట్ల రూపాయల చొప్పున 3 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన విలువైన బాండ్లను 11, 14, 21 సంవత్సరాల కాలానికి విడుదల చేశారు. కాగా ఇదే నెల 6వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 3 వేల కోట్ల రూపాయలను బహిరంగ మార్కెట్లో సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా సమకూర్చుకుంది. మళ్లీ ఇప్పుడు మరోసారి 3 వేల కోట్ల రూపాయలను సేకరించింది. అలాగే ఇటీవల ఎస్బీఐ నుండి 3 వేల కోట్ల రూపాయలు, ఎన్సీడీసీ నుండి మరో 5 వేల కోట్ల రూపాయలను సేకరించింది. దీంతో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది నెలల్లో చేసిన అప్పు 50,118 కోట్ల రూపాయలకు చేరాయి.

## సహకార సంఘం కుంభకోణం

### నల్లబెల్లిలో అక్రమ రుణాలు.. విచారణలో వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మంజూరుల వివిధ ప్రాంతాల్లో అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యం లోనే వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘంలో అక్రమంగా రుణాలు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. మండలంలోని కొందరు గత ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా పాస్ పుస్తకాలు పోయినట్టు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అధికారులు డూప్లికేట్ పాస్ పుస్తకాలను ఇవ్వగా వాటిపై రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా మంజూరు చేసిన రుణాలను అక్రమార్కులు పంచుకున్నట్లు తెలియవచ్చింది. కాగా ఒక రైతు తన భార్య పేరున పంట రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, 2021లో 4 లక్షల రూపాయలను సొసైటీ మంజూరు చేసింది. ఈ రుణాన్ని మూడు దఫాలుగా 2.50 లక్షల రూపాయలు ఇవ్వగా, మిగిలింది ఇవ్వకుండానే తమ పేరున 5 లక్షల రూపాయలకుపైగా అప్పు ఉన్నట్లు చూపిస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు 75 వేల రూపాయలు రుణం తీసుకోగా, వడ్డీతో కలిసి 85 వేల రూపాయలు ఉన్నట్లు చూపిస్తున్నారు. అయితే ఈ మొత్తాన్ని 2023లో రెన్యువల్ చేసి ఈ ఏడాది 1.96 లక్షల రూపాయల అప్పుగా ఉన్నట్లు సిబ్బంది మెసేజ్ పెట్టడంతో అతను కూడా ఫిర్యాదు చేశారు.

## టివివిపి ఆసుపత్రుల్లో పారిశుధ్య కార్మికుల వేతనాలు పెండింగ్

### బకాయిలు వెంటనే చెల్లించాలని ఎఐటియుసి ధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. గత ఆరు నెలలుగా రాష్ట్ర ఘత్వం బిల్లులు చెల్లించకపోవడంతో జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టీవీవీపి ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలనీ, లేనిపక్షంలో ఆందోళనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏఐటియుసి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం.నరసింహ వెల్లడించారు. ఈ మేరకు టీవీవీపి కమిషనర్‌కు అనేక పర్యాయాలు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోవడంతో నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఏడు నెలలకు ఒకసారి బిల్లులు చెల్లించేదనీ, మళ్లీ ఆరు నెలల నుంచి బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు జీతాల బిల్లులు వస్తే కాని ఇవ్వలేమని తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుండా జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కార్మికులకు ప్రతీ నెలా జీతాలు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారం రోజుల్లో వేతనాలు చెల్లించని పక్షంలో సమ్మెకు సైతం వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని కార్మికులకు ఆరు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనీ, ప్రతీ నెలా సక్రమంగా అందేలా చూడాలని ఈ సందర్భంగా యూసుఫ్, నరసింహ డిమాండ్ చేశారు.

## తెలంగాణ స్థానికత ఉన్న 122 మంది ఉద్యోగులను రిలీవ్ చేసిన ఎపి సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిలీవ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ మేరకు మంగళవారం దీనికి సంబంధించి 122 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను తెలంగాకు రిలీవ్ చేస్తూ ఉత్తర్వులును జారీ చేసింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఉద్యోగులను తిరిగి వారి స్వరాష్ట్రానికి పంపేలా ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం వేర్వేరు విభాగాల్లో పనిచేస్తున్న తెలంగాణ స్థానికత కలిగిన ఉద్యోగులను రిలీవ్ చేసే ముందు వారి నుండి అంగీకారం తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణకు రిలీవ్ అవుతున్న ఉద్యోగులు తమ కేడర్‌లోని చివరి ర్యాంక్‌లో మాత్రమే చేరుతారని ప్రభుత్వం పేర్కొంది.

## రాష్ట్రంలో గాడితప్పిన కాంగ్రెస్ పాలన

### బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పాలన గాడితప్పిందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రులు పాలనపై పట్టుసాధించలేదని, మంత్రుల పేషీల్లో అధికారులు కాలక్షేపాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు పెట్టుబడులు తీసుకుని వస్తామని సొంత వ్యాపారాలను పెంచుకునేందుకు అమెరికా ట్రిప్పుల్లో మునిగితే, అధికారులు కాలక్షేపం చేస్తున్నారన్నారు. కొత్తనప్రాజెక్టు లేదు, ప్రజా సంక్షేమం కూడా లేదన్నారు. అధికారంలోకి రాగానే అప్పులే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని, గడిచిన ఎనిమిది నెలలపాలనలో రేవంత్ ప్రభుత్వం రూ.50వేల కోట్ల అప్పులు చేశారన్నారు. రాష్ట్రంలో ఐటిఐ కాలేజీలు, గురుకులాలలో కనీసం వసతులు లేవు, గత కొన్ని నెలలుగా సమస్యలు తీవ్రమైన కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేశాలు లెక్కిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో గురుకులాలలో కనీస వసతులు కరువయ్యాయన్నారు. ఫుడ్ పాయిజన్‌తో పాటు వైరల్ జ్వరాలతో వెంటాడుతున్నాయన్నారు. పాలన అయోమయం, విద్యారంగం ఆగం, వర్సిటీల గతి అధ్వానం, హామీలకు పంగనామం, ప్రజల సంక్షేమం గాలికి, ఇంతే కాంగ్రెస్ పాలనంటే అన్నారు.

# పారిశుధ్యంపై మరింత శ్రద్ధ పెట్టండి



మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

### 'స్వచ్ఛదనం-పచ్చదనం'ను నిరంతరం కొనసాగించండి

### పంచాయతీల్లో నిధుల కొరతను అధిగమిస్తాం

### రుణమాఫీ తరువాత పంచాయతీలకు నిధులు

### అధికారులతో మంత్రి సీతక్క విడియో కాన్ఫరెన్సు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై మరింత శ్రద్ధ పెట్టాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం స్పెషల్ డ్రైవ్‌లో అనుకున్న ఫలితాలు సాధించినప్పటికీ, సానిటేషన్ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్యం సరిగ్గా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, అందుకే పల్లెల్లో నిరంతరం స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగించాలన్నారు. మంగళవారం సచివాలయంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతం తదితర అంశాలపై జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్, సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్, కమిషనర్ అనితా రామచంద్రన్‌తో కలిసి ఆయా అంశాలలో సాధించిన పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం సక్సెస్ కోసం జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు అంతా బాగా కష్టపడ్డారని అభినందించారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం రోజు సన్మానించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

గతంతో పోలిస్తే స్వచ్ఛదనం - పచ్చదనం డ్రైవ్ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరిగిందని, దాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. మండలాల వారీగా నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పారిశుధ్య పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రతినెలలో మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుం దన్నారు. ఆయా జిల్లాల్లో పారిశుధ్య లోపాలపై వస్తున్న వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు పారిశుధ్యం మీద, దోమల నివారణపై అవగాహన పెంచింతే అనుకున్న ఫలితాలు సాధిస్తామన్నారు. జబ్బులు, వాటికి గల మూలాలలను ప్రజలకు తెలియజేస్తే రోగాలు మాయమవుతాయన్నారు.

పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛందనం- పచ్చదనం కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు.

# గుండెజబ్బు రోగులకు నిమ్స్ అండ

### త్వరలో హార్ట్ వాల్వ్ బ్యాంకు

### ప్రారంభించనున్న వైద్య, ఆరోగ్య శాఖ

### మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** గుండె జబ్బు రోగులకు నిమ్స్ ఆసుపత్రి అండగా నిలువనుంది. గుండె సంబంధిత జబ్బులకు మెరుగైన చికిత్సలు అందించడంలో ప్రసిద్ధి చెందిన నిమ్స్‌లో త్వరలో ప్రత్యేకంగా హార్ట్ వాల్వ్ బ్యాంకు ఏర్పాటు కానుంది. ఇప్పటికే హార్ట్‌వాల్వ్ బ్యాంకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి కాగా, త్వరలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనున్నారు. బ్రెయిన్ డెత్ రోగుల నుంచి కిడ్నీలు, లివర్, కళ్లు తదితర కీలక అవయవాలను భద్రపరచి అవసరమైన మరో రోగికి ఎలాగైతే అమరుస్తారో అదే విధంగా ఈ హార్ట్ వాల్వ్‌ను కూడా సేకరించి మరో రోగికి అమరుస్తారు. బ్రెయిన్ డెత్ అయిన పేషెంట్ల నుంచి వారి కుటుంబ సభ్యుల అనుమతితో అవయవాలను సేకరించే విధంగానే హార్ట్ వాల్వ్‌లను కూడా సేకరించి భద్రపరుస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ హార్ట్ బ్యాంకును ఏర్పాటు చేయనున్నారు. కాగా, ప్రస్తుతం గుండె సిరలు, దమనులు దెబ్బతిన్న వారికి శస్త్ర చికిత్స చేయడం ద్వారా కృత్రిమంగా తయారు చేసిన వాటిని అమరుస్తున్నారు. అయితే, ఈ ప్రక్రియ అత్యంత ఖరీదైనది కావడంతో ఆర్థిక స్థోమత లేని రోగులకు అందుబాటులో లేకుండా పోతోంది. దీనికి తోడు ఆర్టిఫిషియల్ వాల్వ్ వేసిన రోగి కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సి వస్తోంది. ఈ శిక్షణ అనంతరం కూడా మందులకు సైతం రోగులకు ఖర్చు భారీ స్థాయిలో వస్తుంది. త్వరలో నిమ్స్‌లో ఏర్పాటు కానున్న హార్ట్ వాల్వ్ బ్యాంకు పేద రోగుల కష్టాలను తీర్చనుంది.

**నిమ్స్ వైద్య సేవల్లో మరో మైలురాయి : డా.బీరప్ప డైరెక్టర్**

త్వరలో నిమ్స్‌లో ఏర్పాటు కానున్న హార్ట్ వాల్వ్ బ్యాంకు గుండె సంబంధిత రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప అన్నారు. హార్ట్ బ్యాంకు ఏర్పాటుకు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయనీ, మరో పది రోజుల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ చేతుల మీదుగా ప్రారంభం కానుందన్నారు. హార్ట్ వాల్వ్ బ్యాంకులో భద్రపరచిన కవాటాలను పూర్తి ఉచితంగా అందించే అవకాశం ఉండటంతో రోగికి శస్త్రచికిత్స చాలా తక్కువ వ్యయంతో పూర్తవుతుం దన్నారు. ఆర్టిఫిషియల్ వాల్వ్‌తో పోలిస్తే సహజసిద్ధమైన కవాటాల పనితీరు వంద శాతం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఈ సదుపాయం నిమ్స్ రోగు లకు అందిస్తున్న వైద్య సేవల్లో మరో మైలురాయిగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వెంకన్నగౌడ్, సుధాకర్‌రెడ్డి, కుమారస్వామి, భానుప్రకాశ్ తదితరులు

### నష్టపోయిన బిసి, ఒసి ఉద్యోగులకు న్యాయం చేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జూన్ 2 2014 తర్వాత విద్యుత్ సంస్థల్లో కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బిసి, ఒసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంళవారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో జేఏసీ చైర్మన్ కోడెపాక కుమార స్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్న గౌడ్, వైస్‌చైర్మన్ ఆర్. సుధాకర్‌రెడ్డి, కో కన్వీనర్ భానుప్రకాశ్, విజయ్ కుమార్‌ల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడిసిఎల్, ఎన్పీడిసిఎల్ సంస్థల్లో గత రెండేళ్లుగా ప్రమోషన్లు నిలిపివేశారన్నారు. జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ ఫీడర్‌పోస్టుల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్‌మెన్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, సబ్‌ఇంజినీర్లు, జూనియర్ అకౌంట్ ఆఫీసర్స్, జూనియర్ పర్సనల్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్‌లు, సెక్యూరిటీ గార్డ్, ఫైర్‌మెన్లు, కెమిస్ట్రీలు తదితర ఉద్యోగాలకు సంబంధించి సీనియారిటీలను మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించి ఉన్నతపోస్టుల్లో ఖాళీల మేరకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

**సెప్టెంబర్ 4న విద్యుత్‌సౌధ ముందు మహాధర్నా**

సమస్యల పరిష్కారానికి యాజమాన్యాలకు, ప్రభుత్వానికి అనేకసార్లు విన్న వించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఈనేపథ్యంలో డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 4న విద్యుత్ సౌధ ముందు మహాధర్నా నిర్వహించ నున్నట్లు జేఏసీ ప్రతినిధులు కుమారస్వామి, వెంకన్నగౌడ్, తెలిపారు.

# డిఎస్సీ-2024 ప్రాథమిక కీ విడుదల

### 20 వరకు అభ్యంతరాల స్వీకరణ

### పరీక్షలకు 87.61 శాతం హాజరు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్సీ-2024 పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీని పాఠశాల విద్య శాఖ అధికారులు విడుదల చేశారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్(ఎల్‌పీ), సెకండరీగ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పోస్టులకి సంబంధించి వేర్వేరుగా ప్రాథమిక కీని విడుదల చేశారు. అభ్యర్థుకి సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ని పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు పాఠశాల విద్య డైరెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ-2024కి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 20వ తేది సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు తెలిపారు. మొదటిసారిగా డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించారు.

11,062 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు జరిగాయి. డీఎస్సీ- 2024 పరీక్షలకి 87.61 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకి 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,45,263 మంది హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పరీక్షలకి 1,37,872 (85.24 శాతం) మంది.. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షలకి 81,053 (92.10 శాతం) మంది.. లాంగ్వేజ్ పండిట్స్(ఎల్‌పీ)కి 16,092 (88.36 శాతం) మంది.. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పరీక్షలకి 10,246 (85.41 శాతం) మంది హాజరయ్యారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఫైనల్ కీని విడుదల చేయ నున్నారు. ఫైనల్ కీ ఆధారంగా జనరల్ ర్యాంకింగ్ లిస్టును ఈ నెలాఖరులోగా విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనరల్ ర్యాంకింగ్ లిస్టు అనంతరం 1:3 మెరిట్ జాబితాను విడుదల చేయనున్నారు.

# 'నారీ న్యాయ్' రాహుల్ ఆలోచన విధానం ఆచరణలో పెట్టాలి

### ప్రతిపక్షంలో ఉండగా పోరాడిన కార్యకర్తలకు అన్యాయం చేయొద్దు

### రేవంత్ పాలనలో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి

### మహిళా టిపిసిసి అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** 'నారీ న్యాయ్' రాహుల్ ఆలోచన విధానం తెలంగాణలో కాంగ్రెస్ పాలకులు ఆచరణలో పెట్టాలని మహిళలకు నామినేటెడ్ పదవుల్లో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాలని దేశానికి ఆదర్శంగా కాంగ్రెస్ విధానాలు వివరించాల్సిన బాధ్యత ఇక్కడి పాల కులకు ఉందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లా డుతూ ఇటీవల కొంతమంది అగ్రవర్ణకుల నాయకుల భార్యలకు మహిళలకు బిసి కోటాలో పదవులు ఇచ్చి నికారస్సయిన బిసిల అవకాశాలు దెబ్బ తీశారని ఆమె ఆవేదన చెందారు. ఎనిమిది నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అద్భుతమైన పాలన చేశారని మహిళలకు ఉచిత బస్సు పథకం నుంచి మొదలుకొని రైతుకు వ్యవసాయ రుణాలు మాఫీ చేశారని ఆమె అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండూ సమపాళ్లలో పరిగెత్తిస్తూ ముఖ్యమంత్రి రాజనీతిజ్ఞతను ప్రదర్శిస్తున్నారని ఆమె కీర్తించారు. కాంగ్రెస్ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్‌కు కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నేను రాజకీయాల్లో పుట్టిన నాటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నానని, బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా మూడేళ్లుగా 147 ధర్నాలు, 261 ఆందోళ కార్యక్రమాలు చేశానని దానికి పిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి సహకరించారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, ప్రియాంక, మీరాకుమారి దీపాదాస్ మున్షీ అల్కాలంబ వంటి నేతలకు కాంగ్రెస్ సముచితస్థానం ఇచ్చిందని వారి వారసత్వంతోనే నేనూ తెలంగాణకు నాయకత్వం వహించానని ఆమె చెప్పుకున్నారు. అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కొంత ఇబ్బందిగా ఉన్నాయని కొంతమంది బిఆర్ఎస్ నుంచి పార్టీలోకి వచ్చినవారికి పదవులు ఇస్తున్నారని చివరకు నా పదవి కూడా మరో బిసి నాయకురాలు పేరు ప్రతి పాదిస్తూ జూలై 11న కొంతమంది పెద్దలు కుట్రలు చేశారని ఆమె ఆవేదన చెందారు. బిఆర్ఎస్ నుంచి వచ్చిన నేతలకు వసతి కల్పించడానికి మరో బిసికి పదవి కట్టబెట్టడానికి ఇద్దరు నాయకులు కలిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలికి లేఖ ఇచ్చానన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కూడా మహిళా నాయకత్వం ఎదిగేందుకు చొరవ తీసుకోవాలని ఆమె కోరారు. లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో ఓటమి పాలైనవారికి నామినేటెడ్ పదవులు ఇవ్వరాదనే నియమం అస్మదీయులకు వర్తించేస్తున్నారన్నారు.

## వరంగల్ ఆర్‌జెడి ఆఫీస్ కొనసాగింపునకు ఉత్తర్వులు

### ఇతర ఆఫీసుల్లోని సిబ్బంది వెంటనే తిరిగిరావాలి:

### ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఇంటర్ విద్యలోని రీజినల్ జాయింట్ డైరెక్టర్, వరంగల్ ఆఫీస్‌ను తిరిగి వరంగల్‌లోనే ఏర్పాటు చేయాలని ఇంటర్ విద్య డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ప్రొసిడింగ్స్‌ను మంగళవారం ఇంటర్ విద్య డైరక్టర్ జారీ చేశారు. హనుమకొండలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ(కో ఎడ్యుకేషన్)లో ఆర్‌జేడీ ఆఫీస్‌ను కొనసాగించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ప్రత్యేక ఆఫీస్ ఫైనలైజ్ అయ్యే అవరకు అక్కడే ఆర్‌జేడీ ఆఫీస్‌ను కొనసాగించాలని స్పష్టం చేశారు. ఆర్‌జేడీ ఆఫీసులో గతంలో పనిచేసి.. వివిధ డీఐఈవో, ఇతర ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వహిస్తున్న బోధనేతర సిబ్బంది వెంటనే ఆర్‌జేడీ ఆఫీసులో విధుల్లో చేరాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. వరంగల్‌లో కొనసాగిన ఆర్‌జేడీ ఆఫీసును హైదరాబాద్‌లోని ఇంటర్ విద్య కమిషనరేట్‌లోకి మార్చి.. అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని కమిషనరేట్, డీఐఈవో, వివిధ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విధుల్లో చేరాలని గతంలో ఇంటర్ విద్య కమిషనర్‌గా నవీన్ మిత్తల్ ఉన్న సమయంలో ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కొందరు ఉద్యోగులు, జూనియర్ లెక్చరర్స్ ఆర్‌జేడీ వరంగల్ ఆఫీసును వరంగల్‌కి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆర్‌జేడీ వరంగల్ ఆఫీసును తిరిగి వరంగల్‌లో కొనసాగిస్తున్నట్టు ఇంటర్ విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.



## ధార్మిక చింతన పెంపులో ఇస్కాన్ కృషి ప్రశంసనీయం

### దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ప్రజల్లో ధార్మిక చింతన, మానవతావాదాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఇస్కాన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఇస్కాన్ ప్రతినిధులు మంత్రి కొండాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధులు భగవద్గీత పుస్తకాన్ని, కృష్ణుడు, పూరి జగన్నాథుని చిత్రపటాలను, ప్రసాదాలను అందించి ఆశీర్వచనాలిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక భావనను పెంపొందించేందుకు ఇస్కాన్ ప్రపంచవ్యాప్తంగా కార్యక్రమాలను చేపడుతున్నదని కొనియాడారు. భగవద్గీత, కృష్ణ తత్వాలను ప్రచారం చేస్తూ సాత్విక జీవన శైలితో జీవితంలో కలిగే గొప్ప మార్పుపై అవగాహన కలిగిస్తూ మానవ సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే దిశగా ఇస్కాన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధులను కొండా సురేఖ అభినందించారు.

## సెప్టెంబరు 5, 6న కృత్రిమ మేధ ఆవిష్కరణల సదస్సు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 5,6 తేదీలో కృత్రి మేధ ఆవిష్కరణ సదస్సు నిర్వహించనుంది. ఈక్రమంలో సన్నాహకంగా మ్యాథ్ హ్యాక్ 2.0లోగోను రాష్ట్ర ప్రభుత్వ ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరక్టర్ రమాదేవి లంక, టాస్క్ సిఈఓ శ్రీకాంత్ సిన్హా, మాథ్ సిఈఓ రాహల్ పైథ్‌లు టి హబ్‌లో ఆవిష్కరించారు. మాథ్‌హాక్ 2.0 ఇప్పటికే 6000 అప్లికేషన్‌లను అందుకుంది. ఇంకా ఎక్కువ మంది పాల్గొనేవారిని ఆకర్షించే లక్ష్యంతో ఉంది. ఈ సందర్భంగా పిచ్ గేమ్స్, స్టార్టప్ షోకేస్‌ను కూడా ప్రారంభించనుంది. ఈ ప్లాట్ ఫాం స్టార్టప్‌లు, అభివృద్ధి చెందుతున్న టెక్ కంపెనీలకు వారి వినూత్న పరిష్కారాలను నిపుణుల ప్యానెల్‌కు అందించడానికి, వారి సాంకేతికతలను విస్తృత ప్రేక్షకులకు ప్రదర్శించడానికి అవకాశాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. మ్యాథ్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ అనిరుథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ ఏఐ సదస్సులో భాగంగా మ్యాథ్ హాకథాన్ సెప్టెంబరు 4,5 తేదీలలో కొనసాగుతుందన్నారు.

## 17న పేరెంట్ టీచర్ మీటింగ్‌ను నిర్వహించాలి

### డిఇఒలను ఆదేశించిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఈ నెల 17న తప్పకుండా పేరెంట్ టీచర్ మీటింగ్(పీటీఎం)ను నిర్వహించాలని పాఠశాల విద్య శాఖ నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)కి పాఠశాల విద్య డైరక్టర్ మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ నెల 17 శనివారం రోజున మీటింగ్‌ను తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. పీటీఎంకి తల్లిదండ్రులందరూ వచ్చేలా చూడాలన్నారు. తల్లిదండ్రులకి పీటీఎంకి రావాలని ఆహ్వానిస్తూ ప్రధానోపాధ్యాయులు లేఖలు రాయాలని సూచించారు. వాటిని విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకి చేరేలా చూడాలన్నారు. పీటీఎంలో బాధ్యత గల పౌరులను తీర్చిదిద్దడంపై చర్చించాలన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసనా సామర్థ్యాలను వారి తల్లిదండ్రులతో చర్చించి.. విద్యార్థులు మెరుగుపడటానికి అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు తమ పాత్రను పోషించేలా చూడాలన్నారు.



## అన్నంపల్లిలో వైభవంగా తీజ్ సంబరాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన సేవాలాల్ సేన

### రాష్ట్ర ప్రధానకార్యదర్శి భూక్య జంపన్న నాయక్

**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** బంజారాల అతి పెద్ద పండుగ అయినటువంటి శీతల భవాని (తీజ్) పండుగ కార్యక్రమం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో ములుగు మండలంలోని భూక్య జంపన్న నాయక్ స్వగ్రామం అన్నంపల్లిలో మంగళవారం అత్యంత వైభోవోపేతంగా జరుకున్నారు. శీతల భవాని సేవాలాల్ మహారాజ్ మేరమయాడి వారికి మొక్కులు చెల్లించి తొమ్మిది రోజులు జరుపుకునే నవరాత్రి తీజ్ ఉత్సవ కార్యక్రమాన్ని బంజారా కులస్థులు చాలా ఘనంగా సంతోషంగా అధిక సంఖ్యలో పాల్గొని పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ తీజ్ ఉత్సవాలను ఎన్నో ఏళ్లుగా జరుపుకునే అతి పెద్ద బంజారాల పండుగని అన్నారు. వారి పంట పొలాలు బాగుండాలని, ఊరు బాగుండాలని అందరూ బాగుండాలని కలిసి మెలిసి జరుపుకునే పెద్ద పండుగ ఈ నవరాత్రి తీజ్ పండుగని జంపన్న తెలిపారు.

# నటి సంధ్యారాజుకు అరుదైన గౌరవం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ప్రత్యేక ఆహ్వానం

ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారిణి, విమర్శకుల ప్రశంసలు అందుకున్న తెలుగు నటి సంధ్యారాజుకు అరుదైన గౌరవం దక్కింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఆహ్వానం అందింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఢిల్లీ లోని రాష్ట్రపతి భవనంలో నిర్వహించే 'ఎట్ హోమ్' సెలబ్రేషన్స్‌కి ఆహ్వానిస్తూ లేఖ అందింది. తన తొలి చిత్రం 'నాట్యం'తో రెండు జాతీయ పురస్కారాలను దక్కించుకున్న ఘన సంధ్యారాజుకు సొంతం, తమిళనాడు బెస్ట్ వ్యాపారవేత్త, రామ్‌కో గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ పి. ఆర్. వెంకట్రామరాజా పుత్రిక సంధ్యారాజు. హైదరాబాద్‌లో నిశ్శంఖల డ్యాన్స్ అకాడమీ, నిశ్శంఖల ఫిల్మ్ ఫౌండర్‌గా అనేక కార్యకలాపాలు చేస్తున్నారు. తన నృత్యకళతో ప్రపంచ యువనిక మీద అసమానమైన ప్రతిభాపాటలవాలను ప్రదర్శిస్తున్నారు సంధ్యారాజు. ప్రత్యక్ష నృత్యప్రసారాల్లో పాల్గొనడమే కాదు. చలనచిత్ర రంగంలోనూ తనదైన ముద్రతో దూసుకుపోతున్నారు. నటిగా, క్లాసికల్ డ్యాన్సర్‌గా, జాతీయ పురస్కారాన్ని అందుకున్న కొరియోగ్రాఫర్ నిర్మాతగా..భారతీయ సాంస్కృతిక రంగంలో ఎంతోమందికి స్ఫూర్తి పంచుతున్నారు సంధ్యారాజు, ఎట్‌హోమ్ రిసెప్షన్‌ని ఆగస్టు 15న సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహిస్తారు. ఆగస్టు 15న ఉదయం జెండా వందనం పూర్తవగానే సాయంత్రం ఎట్‌హోమ్ రిసెప్షన్‌ని రాష్ట్రపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

ఈ రిసెప్షన్‌లో రాష్ట్రపతి మన కట్టుబొట్టు ప్రతిబింబించే వస్త్రాలలో కనిపిస్తారు. హాజరైన అతిథులతో ఆత్మీయంగా సమావేశమవుతారు. ఈ రిసెప్షన్‌కి సీనియర్ రాజకీయ నాయకులు. మిలిటరీ అధికారుల, ఇతరత్రా రంగాల్లో క్రియాశీలక వ్యక్తులు హాజరవుతారు. అతిథులు ఫార్మల్, సెమీ ఫార్మల్ వేషధారణలో హాజరవుతారు.



# మళ్లీ మళ్లీ చూడాల్సిన మూవీ 'మిస్టర్ బచ్చన్'

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసి పేటెడ్ మూవీ మిస్టర్‌బచ్చన్ అన్ని కమర్షియల్‌ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్‌చేస్తోంది. ప్రతిష్మాత్మకంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత జి.విశ్వ ప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఆగస్టు 14 సాయంత్రం నుంచి ప్రిమియర్స్ ఉండబోతున్నాయి. ఈ నేపథ్యంలో డైరెక్టర్ హరీష్ శకంర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.




**'మిస్టర్ బచ్చన్' కి ది ఓన్లీ హోప్ అనే ట్యాగ్ లైన్ పెట్టారు కదా.. ఇందులో హీరో ఇచ్చే హోప్‌లో స్పెషాలిటీ ఏమిటీ?** ఇందులో హోప్ హీరో క్యారెక్టరైజేషన్. ఈ సినిమా చేయడానికి రీజనే హానెస్ట్ ఉన్న హీరోయిజం. ఇదొక ట్రూ ఇన్సిడెంట్. 80ఎస్ ప్రాంతంలో నార్త్ ఇండియాలో జరిగింది. **ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా బిల్డ్ చేశారు?** రైడ్‌కి దీనికి అజయ్ దేవగన్‌కి రవితేజకి ఉన్నంత డిఫరెన్స్ ఉంటుంది. రవితేజ తగ్గట్టు సినిమా ఉంటుంది.హానెస్ట్ ఉన్న వ్యక్తుల జీవితంలో ఫన్ రోమాన్స్ లవ్ అన్నీ ఉంటాయి. రైడ్ కాసనత సీరియస్‌గా ఉంటుంది.

**కమర్షియల్ సినిమా టెంప్లెట్ ఇలా ఉండాలని మిమ్మల్ని ఇన్ఫ్లూయిన్స్ చేసింది ఎవరు?** మా నాన్న గారు. ఆయన అమితాబ్ బచ్చన్ ఫ్యాన్. మీ సినిమాల్లో పాటలు సూపర్ హిట్ అవుతాయి. మిస్టర్ బచ్చన్ పాటలన్నీ చాలా బావున్నాయి. **మిక్కీతో వర్క్ చేయడం గురించి?** మిస్టర్ బచ్చన్ మ్యూజిక్ అంత వన్ వీక్‌లో చేశాం. వన్ వీక్‌లో నాలుగు చార్ట్ బస్టర్ ట్యూన్స్ ఇవ్వడం మామూలు విషయం కాదు.

**లిరిక్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు కదా?** నాకు చిన్నప్పటి నుంచి సాహిత్యం చాలా ఇష్టం. సినిమా చూడని రోజు ఉంటుందేమో కానీ పాట వినని రోజు ఉండదు. ఒక మంచి వాక్యం ఇచ్చిన స్ఫూర్తి మరేది ఇవ్వలేదు. నేను బిహెచ్‌ఇఎల్‌లో పెరి గాను. అక్కడ ఓ మంచి లవ్ స్టోరీ తీయాలని ఎప్పటి నుంచో కోరిక. అయితే నాకున్న ఇమేజ్‌కి తీయడం కుదరలేదు.

**ఇందులో రవితేజ ఎలా చూపిస్తున్నారు?** ఎవరూ చూడని బ్యాగ్ డ్రాప్‌లో మనం మర్చి పోయిన జ్ఞాపకాలని గుర్తు చేస్తూ, మనకి గుర్తున్న జ్ఞాపకాల్ని చూపిస్తూ, రవితేజ నుంచి ఏం ఆశిస్తారో అలాంటి ఎలిమెంట్స్‌తో సినిమాని తీర్చిదిద్దాం.

**ఈ సినిమాని చాలా ఫాస్ట్‌గా కంప్లీట్ చేశారు కదా..ప్రొడ్యూసర్ సపోర్ట్ గురించి?** విశ్వప్రసాద్ లేకపోతే ఈ సినిమా ఇంత గ్రాండ్‌గా వచ్చేది కాదు, 15న రిలీజ్ చేసేవాళ్లం కాదు. మార్కెట్, ఫైనాన్సియల్ ఈక్వేషన్స్‌తో సంబంధం లేకుండా మేము అడిగిన దానికంటే ఎక్కువ ఇచ్చారు.

**హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే గురించి?** 90ఎస్ బ్యాక్ డ్రాప్‌లో ఒక వీధిలో జిక్కీ అనే అమ్మాయి ఉండాలి అన్నప్పుడు, ఆ అమ్మాయికి గత సినిమాల ఇమేజ్ ఉండకూడదని కొత్త అమ్మాయిని తీసుకున్నాం. **ఇందులో జగపతి బాబు డ్యూయల్ రోల్ నా?** లేదండి. సింగిల్ రోలే. ఆయన ఒక ఎంపీగా కనిపిస్తారు.

# 4కె ఫార్మాట్‌లో బ్లాక్‌బస్టర్ 'మాస్' రీ-రిలీజ్



కింగ్ నాగార్జున బర్త్‌డే ఎక్స్ట్రార్డినరీ సెలబ్రేషన్‌కి సిద్ధంగా ఉండండి. నాగార్జున పుట్టినరోజుకు ఒక రోజు ముందు, ఆగస్టు 28న, ఐకానిక్ మూవీ 'మాస్' మళ్లీ థియేటర్స్‌లోకి వస్తోంది. 4కె ఫార్మాట్‌లో గ్రాండ్‌గా రీ రిలీజ్ కానుంది. దాదాపు 20యేళ్ల క్రితం విడుదలైన మాస్ అప్పటికి నాగార్జునకు హయ్యస్ట్ కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. డైరెక్టర్ రాఘవ లారెన్స్ దర్శకత్వం వహించిన మాస్ చిత్రాన్ని నాగార్జున తన అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై గ్రాండ్‌గా నిర్మించారు. ఈ చిత్రంలో జ్యోతిక, ఛార్మికౌర్, రఘువరన్, రాహుల్‌దేవ్‌తో సహా ప్రముఖ నటీనటులు నటించారు. మాస్ కమర్షియల్ హిట్‌తో పాటు రాక్‌స్టార్ దేవి శ్రీ కంపోజ్ చేసిన అద్భుతమైన ఆల్బమ్ మ్యూజికల్‌గా కూడా సెన్సేషన్ క్రియేట్‌చేసింది. ఈ చిత్రాన్ని శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందించారు. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ మాస్ 4కెఫార్మాట్‌లో రీరిలీజ్ కానుండడంతో ఈ యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌ను మరోసారి అద్భుతంగా ఎక్స్‌పీరియన్స్ చేయబోతున్నారు.

# 'ఉరుకు పటేల' నుంచి పట్నం పిల్ల సాంగ్

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల. ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యే కథాంశాలతో సినిమాలు చేయటంపై తన దృష్టిని సారిస్తున్నారు. అందులో భాగంగా తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. 'గెట్ ఉరికిఫైడ్' సినిమాట్యాగ్‌లైన్. సెప్టెంబర్ 13నసినిమా గ్రాండ్ రిలీజ్‌కానుంది.



ఈ నేపథ్యంలో ఈ మూవీ నుంచి 'పట్నం పిల్ల' అనే సాంగ్‌ను మేకర్స్ విడుదలచేశారు. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రం. లిరికల్ సాంగ్. గమనిస్తే.. హీరోయిన్ పట్నం నుంచి సెలవులకు పల్లెటూరికి వస్తుంది. అక్కడ హీరో ఆమెను చూసి మనసు పారేసుకుంటాడు. తన మనసులోని ప్రేమలో తెలియ జేసేందుకు తను పడేపాట్లు, మనసులోని భావాలను వ్యక్తం చేసే పాటి ఇదని అర్థమవుతుంది. ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని అందిస్తున్నారు. 'పట్నం పిల్ల..' పాటను కాసర్ల శ్యామ్ రాయగా, రాహుల్ సిప్లిగంజ్ అలరించారు. లీడ్‌ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్‌రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈసినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్య క్రమాలు జరుగుతున్నాయి.

# 'స్వాతంత్ర్యం మా స్వాతంత్ర్య' సాంగ్ లాంచ్

తన ఆహార విధానంలో ఆరోగ్య డైట్ స్థాపించి ఆహారం మాది ఆరోగ్యం మీది అనే నినాదంతో కొంతమంది డైటీషియన్స్, కొంతమంది డాక్టర్స్‌ను కలుపుకొని కూరగాయలతో కొన్ని వంటకాలు కనిపెట్టి ఎంతోమందికి దీర్ఘకాలిక వ్యాధుల్ని తగ్గిస్తున్న లక్ష్మణ్ పూడి తను మాతృసంస్థ ప్రజా మండలి రూపకల్పనలో ఏం శేషగిరి రచించిన పాటను శ్రీనివాస్ నందుల సంగీత సారథ్యంలో లక్ష్మణ్ పూడి గానం చేసినటువంటి స్వాతంత్ర్యం మాస్వాతంత్ర్యం అనే పాటను దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయ్యింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత



మన దేశం ఆర్థికంగా, టెక్నాలజీపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కానీ నిరక్షరాస్యత, పేదరికంలో చాలా కుటుంబాలు కొట్టుమిట్టాతున్నాయి. ఈ పరిస్థితులు అన్నిటిని దృష్టిలో పెట్టుకుని లక్ష్మణ్ పూడి స్వాతంత్ర్యం మీద సాంగ్ అద్భుతంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి గాయకుడు లక్ష్మణ్ పూడి మాట్లాడుతూ నేను కారులో వెళుతున్నప్పుడు సిగ్నల్స్ దగ్గర భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి, స్వాతంత్ర్యం అంటే ఏమిటో తెలియదు. దేశం మీద ప్రేమతో ఇలాంటి నిరక్షరాస్యులను పాటలోమేల్కొనటానికి ఆ సాంగ్ చేయడంజరిగింది. సాంగ్ లాంచ్ చేసిన గురువు భరద్వాజ్‌కి కృతజ్ఞతలు అన్నారు.కార్యక్రమానికి సినిమా డైరెక్టర్ క్రరి బాలాజీ, వంశీ లక్ష్మణ్‌పూడి తదితరులు హాజరయ్యారు.

# 'కమిటీ కుర్రోళ్లు' నాలుగు రోజుల్లో రూ.7.48 కోట్లు వసూలు

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్ పై రూపొందిన చిత్రం 'కమిటీకుర్రోళ్లు' ఈ సినిమాకు యదు వంశీదర్శకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రాన్ని ఆగస్టు 9న వంశీ నందిపాటి విడుదల చేశారు. డిఫరెంట్ కంటెంట్‌తో ఇటు ఫ్యామిలీ ఆడియెన్స్, అటు యూత్‌ను ఆకట్టుకున్న ఈ చిత్రం మండే టెస్ట్ కూడా పాస్ అయ్యింది. అలాగే అన్నీ ఏరియాస్‌లో సినిమా బ్రేక్ ఈవెన్ సాధించటం విశేషం.

'కమిటీకుర్రోళ్లు' నాలుగు రోజుల్లో రూ.7.48 కోట్లు వచ్చాయి. మంచి పల్లెటూరి వాతావరణంలో స్నేహం, ప్రేమ, కుటుంబంలోని భావోద్వేగాలను 'కమిటీకుర్రోళ్లు' చిత్రంలో నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ట్రేడ్ వర్గాలంటున్నాయి. సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిదని చిత్ర యూనిట్ తెలియజేసింది.






# గ్రాండ్ రిలీజ్ 'ఉత్సవం'

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్‌సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా విడుదల కానుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, పాటలు చాలా క్యురియాసిటీని క్రియేట్ చేశాయి. 'ఉత్సవం' లవ్, ఎమోషన్స్, భావోద్వేగాలు వినోదంతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి.శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని సుధ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్.



తారాగణం: దిలీప్‌ప్రకాష్, రెజీనా కసాండ్రా, ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి.శ్రీరామ్, అనీష్‌కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ. నిర్మాత: సురేష్‌పాటిల్, సమర్పణ: హార్న్‌బిల్ పిక్చర్స్, సంగీతం: అనూప్‌రూబెన్స్, సాహిత్యం: వనమాలి, భాస్కరభట్ల, అనంత శ్రీరామ్, గాయకులు: అనురాగ్ కులకర్ణి, కైలాస్ ఖేర్, అర్మాన్ మాలిక్, విజయ్ ప్రకాష్, పెంచల్ దాస్/రామ్‌మిరియాల, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మకడలి, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, డీవోపీ: రసూల్‌ఎల్లోర్, డైలాగ్స్: రమణ గోపిసెట్టి.

# డిసెంబరు 20న 'ముఫాసా: ది లయన్ కింగ్'

'ముఫాసా: ది లయన్ కింగ్' దర్శకుడు భారీ జెంకిన్స్ యొక్క ముఫాసా: ది లయన్ కింగ్ భారతదేశం 20 డిసెంబర్ 2024 ఆగ్లం, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది.. అడవి యొక్క అంతిమ 'ముఫాసా: ది లయన్ కింగ్' యొక్క వారసత్వాన్ని లోతుగా పరిశోధించే సమయంఇది. ఇంకా అతిపెద్ద నటీనటులుతోహిందీలో ప్రాణం పోశారు. లెజెండరీ తప్ప మరెవ్వరూ నటించలేదు. షారుఖ్‌ఖాన్, అతని కుమారులు ఆర్యన్ ఖాన్, అబ్రామ్, యాక్షన్ ది లయన్ కింగ్ షారుఖ్‌ఖాన్ ముఫాసా తిరిగి ప్రేక్షకులను తీసుకువెళ్లాడు. అడవి యొక్క మూలాలు. అతనితో పాటు అతని పిల్లలు, సింబగా ఆర్యన్, అబ్రామ్ యువ ముఫాసా. ఈ సంవత్సరం ఎదురు చూసిన విడుదల, దృశ్య పరంగా అద్భుతమైన లైవ్-యాక్షన్ ముఫాసా: లయన్‌కింగ్. భారతీయ సినిమా యొక్క కింగ్, అతని గురుత్వా కర్షణలతో సంపన్నమైన హిందీ టీజర్‌ను ఆవిష్కరించింది వంశం. సువన్నా హృదయంలోకి ఈ అసాధారణ ప్రయాణంతో ఆకర్షిలవడానికి సిద్ధం! ఈ సంవత్సరం అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న విడుదల, దృశ్యమానంగా ఉత్కంఠభరి తమైన లైఫ్ యాక్షన్ 'ముఫాసా: ది లయన్ కింగ్' దానిని ఆవిష్కరించింది హిందీ ట్రైలర్, ఇప్పుడు భారతీయ సినిమాకింగ్, అతని పిల్లలు ట్రైలర్‌లింక్ కమాండింగ్ ఉనికి ఉంది. అసోసియేషన్ గురించి షారుఖ్‌ఖాన్ మాట్లాడుతూ,'సోఫాసాకు అద్భుతమైన వారసత్వం, స్టాండ్ ఉంది. అడవికి అంతిమ రాజుగా, తన జ్ఞానాన్ని తన కొడుకు సంబాకు అందించాడు. నేను అతనితో లోతుగా సంబంధం కలిగిఉన్నాను. ఒక తండ్రి, సోఫాసా ప్రయాణంతో ప్రతిధ్వనిస్తుంది. 'ముఫాసా: ది లయన్ కింగ్' ముఫాసా జీవితాన్ని బాల్యం నుండి నమ్మశక్యం కాని రాజుగా ఎదగడానికి వర్ణిస్తుంది, ఈ పాత్రను తిరిగి అసాధారణంగా సందర్శించింది. ఇది డిస్నీతో నాకు ప్రత్యేక సహకారం, ముఖ్యంగా కొడుకులు ఆర్యన్, అబ్రామ్, ఈ ప్రయాణంలో భాగం, వారితో ఈ అనుభవాన్ని పంచుకోవడం అర్థవంతమైనది అని తెలిపారు. ఉగ్రమై ముఫాసా పాత్రకంటే ఎక్కు,అతను కొనసాగే స్ఫూర్తిని కలిగి ఉంటాడు. తరాలకు స్ఫూర్తినిస్తుంది. నాణ్యమైన డిస్నీ ప్రతి కథనాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది. ఇప్పుడు "ముఫాసా: ది లయన్ కింగ్' ప్రకటించబడింది.మేము షారూక్‌ఖాన్, ఆర్యన్ ఖాన్ తప్ప మరెవరినీ ఊహించలేము. ముఫాసా, సంబాగా మా ఫ్యామిలీ ఎంటర్టైనరికి తిరిగి వస్తున్నాను. ఇప్పుడు అబ్రామ్ తారాగణంలో చేరడంలో, ఇది సినిమాకు మరింత ప్రత్యేకంగా మారింది.



ఇక్కడ మా ప్రయత్నం మిలియన్ల మంది భారతీయ ప్రేక్షకుల కోసం ఈ అద్భుతమైన కథను వారి కుటుంబాలతో అస్వాదించడానికి అని డిస్నీ స్టార్ స్టూడియోస్ అధిపతి బిక్రమ్ దుగ్గల్ అన్నారు. కొత్త, అభిమానులకు ఇష్టమైన పాత్రలకు జీవం పోయడం, లైవ్ -యాక్షన్ ఫిల్మ్ మేకింగ్ టెక్నిక్లను మిళితం చేయడం ఫోటోరియల్ కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ.



వర్షాకాలంలో చాలామంది జబ్బు పడుతుంటారు. ఇందుకు వాతావరణంలో జరిగే మార్పులే కాదు. మనం తీసుకునే ఆహారం కూడా ఓ కారణమే అంటూన్నరు నిపుణులు. జీర్ణక్రియ మందకొడిగా ఉండే ఈకాలంలో తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిదంటూన్నరు. మరి, ఈకాలంలో ఫుడ్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుందాం..

**ఫ్రైడ్ ఫుడ్.. వద్దు !.....** వర్షాకాలంలో నూనెలో వేయించిన పదార్థాలు, ఫ్రైడ్ ఫుడ్స్ మంచివి కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరిగి జీర్ణ వ్యవస్థపనితీరు మందగిస్తుంది. కాబట్టి ఈ సమయంలో నూనె సంబంధిత పదార్థాలు తినడం వల్ల అవి తొందరగా జీర్ణం కావు. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అంతేకాదు.. ఇలాంటి అనారోగ్యపూరిత ఆహారం బరువు పెరిగేలా చేసి ఇతర అనారోగ్యాలకూ దారితీస్తుంది. అందుకే వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**ఇవి తొనద్దు !.......** అలాగే వర్షాకాలంలో బయట

# ఈ కాలంలో ఏం తినాలి? ఏం తినకూడదు?



దొరికే చాట్, పానీపూరీ, కట్‌లెట్, పావ్‌బాజీ, వంటి పదార్థాలు తినడం వల్ల విరేచనాలు, పచ్చకామెర్లు.. వంటి సమస్యలు రావచ్చంటున్నారు నిపుణులు. ఇందుకు వాటి తయారీలో వాడే కలుషితమైన నీరే కారణం. అలాగే వీటితో పాటు బయట దొరికే పండ్ల రసాలకు కూడా దూరంగా ఉండాలి. అంతగా కావాలనుకుంటే ఇంట్లో స్వయంగా తయారుచేసుకొని తీసుకోవాలి.

**కడిగాకే తినాలి...** ఆకుకూరలు మట్టిలో మొలకెత్తుతాయి. వీటిని నేరుగా భూమిలోంచి తీసి కట్టలు కట్టి అమ్ముతుంటారు. ఈ క్రమంలో మట్టిలోని క్రిములు, పురుగులు ఈ ఆకులపై చేరతాయి. ఆకుల రంగులోనేకలిసిపోయిన ఈ పురుగుల్ని కనిపించకుండా ఆకుల్ని అలగే కట్‌చేసి తీసుకోవడం వల్ల నక్రిములు కడుపులోకి చేరతాయి. కాబట్టి ఒక్కో ఆకు పరిశిలించకే తరుక్కోవాలి. అలాగే శుభ్రంగా కడిగాకే వండుకోవాలి. భూమిలో మొలకెత్తే పుట్టగొడుగులు, దుంపలకూ ఇది వర్తిస్తుంది.

**కావాల్సినప్పడే...** ఆఫీసులకు వెళ్లే మహిళలు పండ్లు, కూరగాయలు ముందురోజు రాత్రే కట్‌చేసుకొని పెట్టుకుంటారు. అయితే వర్షాకాలంలో ఈ పద్ధతి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఎదుకంటే కట్ చేసుకొని పెట్టుకున్న పండ్లు, కాయగూరల ముక్కల్ని ఎంత జాగ్రత్తగా భద్రపరచినా.. ఈ కాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉండడం వల్ల వాటిపై బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంటుంది. వీటిని అలాగే తీసుకోవడం వల్ల లేనిపోనా ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి వీటిని ఎప్పటికప్పుడే కట్ చేసుకోవడం మంచిది.

**మాంసాహారం...** ఈ కాలంలో మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో జీర్ణవ్యవస్థ పనితీరు నెమ్మదించడమే ఇందుకు కారణం. కాబట్టి వానాకాలంలో వీటికి సాధ్యమైనత దూరంగా ఉండడమే మేలంటున్నారు నిపుణులు ఇక చేపలు, రొయ్యలు.. వంటి సీఫుడ్‌ని సైతం దూరం పెట్టేయడమే మంచిదంటున్నారు.



# పట్టు చీరెల నుంచి పర్సుల వరకు ..



**చిన్నప్పుడు స్కూల్‌కు వెళ్లి ఇంటికి వస్తుంటే.. ఊళ్లోని ఏ వీధిలో చూసినా అటూఇటూ రాట్నం పత్తి దారాలను వడుకు చేసే చేనేత కళాకారులు.. ఏ గుమ్మంలో చూసినా రాట్నంపై నూలు వడుకుతున్న మహిళలు.. ఏ ఇంట్లో విన్నా మగ్గాల నుంచి వచ్చే శబ్దాలు. అప్పుడే నేసిన పట్టు చీరలా ఊరంతా కళకళలాడుతుండేది..**


ఇరవై ఏళ్ల తర్వాత.. ఆ మగ్గాలు.. ఊళ్లో ఆ కళా లేదు. అప్పట్లో 7,500 మంది చేనేతకారులు ఉంటే.. ఇప్పుడు అందులో మూడో వంతు కూడా లేరు. నేతన్నలంతా ఈ రోడ్ చెన్నై, కోయంబత్తూరు వంటి నగరాలకు వలస వెళ్లిపోయారు. వేరేవేరే పనుల్లో బతుకీడుస్తున్నారు. ఉన్నవారు కూడా ఏదో దారి చూసుకుందామనే ఆలోచనలో ఉన్నారు. పిల్లలకైతే తమ కుల వృత్తి ఇదీ అని చెప్పడానికి కూడా సందేహిస్తున్నారు.

**కలైయరసి రామచంద్రన్‌కి ఎదురైన అనుభవమిది....**

తమిళనాడులోని ఈరోడ్ జిల్లా సాలంగపాళాయం అనే మారుమూల గ్రామం కలైయరసిది. అక్కడ నూటికి 90 మంది చేనేత కళాకారులే. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా చెన్నైలో స్థిరపడనడ ఆమె రెండు దశాబ్దాల తర్వాత స్వగ్రామం వెళ్లినప్పుడు తాను చిన్నప్పుడు చూసిన దానికి భిన్నమైన దృశ్యాలు కనిపించాయి. ఉత్పత్తులకు డిమాండ్ లేక, ఆదాయం చాలక నేతన్నలు వలసబాట పట్టారని.. చేనేత వృత్తి కొడిగట్టిన దీపంలా ఉందని ఆమెకు అర్థమైంది. ఈ పరిస్థితుల్లో తనకు ఎంతో ఇష్టమైన చేనేత కళను బతికించేందుకు ఏదైనా చేయాలి. ఇదీ ఆమె సంకల్పం కానీ ఏం చేయాలి? అప్పుడామె ఆలోచనల్లో నుంచి వచ్చిందే.. 'రాతై హ్యాండ్‌లూమ్స్'.. పరిస్థితులను మార్చాలంటే పద్ధతులను మార్చాలి. పాత విధానాల్లోనే ఆ వృత్తిని కొనసాగిస్తే బతుకులేదని.. కొత్త పుంతలు తొక్కించడం అత్యవసరమని కలైయరసి భావించారు. దీనికోసం డీఐవై (డూ ఇట్ యువర్‌సెల్ఫ్) మార్గాన్ని ఎంచుకున్నారు. తక్కువ చోటులో పట్టే చిన్న చేనేత పరికరాలతో తమకు నచ్చిన సమయంలో దుస్తులనూ.. వస్త్ర ఆధారిత ఉత్పత్తులనూ తయారుచేయడమే డిఐవై. ఈ పరికరాలను ఉపయోగించడమూ తేలికే. ఈ విధానం ద్వారా చేనేత కళాకారుల కుటుంబాల కొత్త తరంలో కూడా తమ వృత్తిపై ఆసక్తి కలిగించొచ్చు.

ఇక ఆలస్యం చేయకుండా కలైయరసి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. పట్టు చీరల నుంచి పర్సుల వరకు అన్ని రకాల వస్త్ర ఉత్పత్తులను రూపొందించడానికి వీలుగా వీవ్‌మేట్, వీవ్ అల్లా, వీవ్ ఫిట్ అనే మూడు రకాల మగ్గం ఫ్రేమ్‌లను రూపొందించారు. ముందుగా ఎక్కడెక్కడో స్థిరపడ్డ తన ఊరి కళాకారులకు ఈ పరికరాలు అందించే ఏర్పాటు చేశారు. చీరలు, ధోవతులు, దుప్పట్లే కాకుండా కర్చీఫ్‌ల నుంచి ఇంటి గోడలపై అలంకరణ వరకు ఎన్నో ఉత్పత్తులను వారితో తయారు చేయించారు. ఇదంతా చేయడానికి కావాల్సిన డబ్బు కోసం తన నగలను తాకట్టుపెట్టారు. తర్వాత ఐఐఎం బెంగళూరు నుంచి నిధులు పొందారు.

ఇక ఆమె వెనుతిరిగి చూడలేదు. 250 మందికి పైగా తయారుచేస్తున్న పర్సులు, చాపలు, చున్నీలు, స్కార్ఫ్‌లు, టేబుల్ రన్నర్స్, టవల్స్ వంటి వాటికి తన వెబ్‌సైట్స్ ద్వారా మంచి డిమాండ్ వచ్చేలా చేశారు. వంద లాది మంది ఉపాధికి ఊతంలా నిలిచారు. రాతై హ్యాండ్ లూమ్స్ కోసం కలైయరసి రూపొందించిన వెబ్‌సైట్‌తో తన ఉత్పత్తులతో పాటు ఆమె చేసినపని, రూపొందించిన పరికరాలకూ మంచి పేరొచ్చింది. చాలామంది తామూ రాతై హ్యాండ్‌టూమ్స్ తయారు చేస్తామని ముందుకొచ్చారు. వారిలో అత్యధికం మహిలలే. చూడ్డానికి ఆట వస్తువుల్లా ఉండే డీఐవై పరికరాలు పిల్లలకూ విపరీతంగా ఆకర్షిస్తున్నాయట. వారూ వీటితో ఏదైనా చేయాలని ఉత్సాహం చూపుతున్నారు. ఈ పరికరాలు ఉన్న ఇళ్లలో పిల్లల మొబైల్ స్క్రీన్ టైం కూడా తగ్గిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. వీటితో ఉత్పత్తుల తయారీ సృజనాత్మకమైన విషయం కావడంతో కొన్ని పాఠశాలలూ కలైయరసి నుంచి డిఐవై పరికరాలను తీసుకుంటున్నాయి. ఖాళీ సమయంలో పిల్లలను తల్లిదండ్రుల కోసం పర్సులు, కర్చీఫ్‌లు వంటివి తయారుచేసేలా ప్రోత్సమిస్తున్నారు. పిల్లలూ వీటిపట్ల ఉత్సాహం చూపుతున్నారు. □



**చెలి చిట్కా**

మైదా పిండి గోధుమ పిండికీ పురుగు పట్టకుండా ఉండా లంటే నాలుగు చెమ్చాల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి. □

# తలలో పూల రబ్బరు బ్యాండు !

పూలంటే ఇష్టపడని మగువ లుంటారా చెప్పండి! కానీ, తీరిక లేకో, కార్పొరేట్ వస్త్రధారణకు నప్పకో పూలు పెట్టుకోవడం తగ్గించేశారు చాలామంది యువత. కానీ, సంప్రదాయంగా చీరకట్టో, లంగా ఓణీ ధరించాక పూలు పెట్టకుండా జుట్టుని వదిలేస్తే ఎబ్బెట్టుగా ఉండదూ! అలాంటి సందర్భాల చక్కగా జడ



అల్లి ఓ చినసన పువ్వు అయినా తలలో తురిమి.. మరిసిపోయిన అమ్మ గుర్తొచ్చేస్తుంది. అలాగని మనమే కొనుక్కుందామంటే పొద్దున్నే అంత తీరికెక్కడిది? పైగా ప్రయాణాలు, మీటింగ్‌లూ.. ఇలా మనం తిరిగే హడావుడికి ఇట్టే వాడిపోతాయి. ఇక, మీకా బెంగ అక్కర్లేదు. ఇలాంటి వారికోసమే రబ్బరు బ్యాండ్ల రూపంలో ఆర్టిఫిషియల్ పూల మాలలు వచ్చేశాయి. జడ అల్లుకున్నా, పోనీ వేసుకున్నా, కొప్పు పెట్టుకున్నా.. దీంతో బిగించేయండి రాలిపోతాయనో, వాడిపోతాయనో భయమూ అక్కర్లేదు. బాగుంది కదూ! □



# వారికి మొదలవుతుందా ?



పాపకి పదేళ్లు వచ్చాయంటే చాలు.. రజస్వల కావడానికి సిద్ధంగా ఉందని అర్థం. ఈ వయసు నుంచి ఆమెకు పోషకాలన్నీ అందుతున్నాయో లేదో సరిచూసుకోవాలి. అప్పుడే నెలసరి ఇబ్బందులు, గర్భాశయ సమస్యలు, రక్తహీనత, ఎముకలు గుల్లబారడం వంటి సమస్యల బారిన పడకుండా చూసుకోవచ్చు. ఇందుకోసం ఎలాంటి ఆహారం తీసుకోవాలంటే..

**ఇనుము :** ప్రపంచదేశాలతో పోల్చితే మనదేశంలోనే రక్తహీనతతో బాధపడుతోన్న మహిళలు, పిల్లలు ఎక్కువట. ఆడపిల్లల్లో రుతుక్రమం మొదలయ్యాక ఈ ఇబ్బంది తలెత్తకూడదంటే.. వారి ఆహారంలో తప్పనిసరిగా ఇనుము ఉండేలా చూసుకోవాలి. ఫిష్, లివర్ వంటివాటితో పాటు సజ్జలు, రాగులు, ఆకుకూరలు, సెనగలు, ఉలవలు, పల్లీలు, నువ్వులు, కాయగూరలు, పండ్ల నుంచి ఐరన్ అధికమోతాదులో లభిస్తుంది.

**కాల్షియం :** ఇనుము తరవాత ఎక్కువగా అవసరమయ్యే ఖనిజం కాల్షియం. ఇది లోపిస్తే ఎముకలు బలహీనంగా మారతాయి. మూడుపదులు దాటాక, మెనోపాజ్ దశలోనూ.. కీళ్ల సమస్యలు రావొచ్చు. పాలు, పాల సంబంధిత పదార్థాలను తీసుకోవాలి. అవి ఇష్టపడనివారు పెరుగుని ప్రత్యామ్నాయంగా తీసుకోవచ్చు. వీటితో పాటు తాజా ఆకుకూరలు, నువ్వులు, రాగులు, రాజ్మా, వేరు సెనగ పప్పు, పప్పుధాన్యాల నుంచి ఎక్కువగా లభిస్తుంది.

**మేలు చేసే కొవ్వులు :** చాలామంది కొవ్వు పదార్థాల్ని హానికారకం అనుకుంటారు. కానీ వీటిల్లో శరీరానికి మేలు చేసే కొవ్వులూ ఉంటాయి. వీటి అవసరం ఎంతో ఉంటుంది. బిఎంఐ 18 కంటే తక్కువ ఉన్న అమ్మాయిలో పీరియడ్స్ క్రమంగా రాకపోవడానికి కొవ్వుల లోపం కారణమైతే.. స్థూలకాయుల్లో కొవ్వులు ఎక్కువవ్వడం మరో కారణం. కాబట్టి వీటిని తగిన మోతాదులో తీసుకోవాలి. ఈ కొవ్వులు సరిగ్గా ఉంటేనే తీసుకునే ఇతర ఎ,డి,ఇ,కె విటమిన్లను శరీరం స్వీకరిస్తుంది. □

# ఎముకల ఆరోగ్యానికి..

వర్షాకాలం వచ్చిందంటే చాలు.. మార్కెట్లో ఎక్కడ చూసినా ఆలూబుఖారా పండ్లే కనిపిస్తాయి. ఈ సీజన్‌లో మాత్రమే దొరికేవీటిని తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయంటే..

- క్యాలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కొలస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవాళ్లూ, అధిక బరువు ఉన్నవాళ్ల తరచూ తీసుకోవచ్చు.
- వీటిల్లో ఉండే పీచు పదార్థాలు జీర్ణక్రియను మెరుగు పరచడానికీ, పేగులను శుభ్రపరచడానికి తోడ్పడతాయి.
- రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- వీటిల్లోని విటమిన్-సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ ఇన్ఫెక్షన్ల బారినపడకుండా కాపాడుతుంది.
- వీటిల్లోని సిట్రిక్‌యాసిడ్ ఆలసటనూ, నొప్పులను తగ్గిస్తుంది.
- మలబద్ధకం, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలనుంచి కాపాడతాయి.
- ఇవి రక్తహీనతను నియంత్రీస్తాయి.
- చర్మాన్ని మృదువుగా చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యఛాయలను దూరం చేస్తాయి కూడా. □



# డైపర్లు వాడుతున్నారా?

పసి పిల్లలకు డైపర్లు వేయడం ఇప్పుడు అలవాటుగా మారింది కానీ, ఈ పని దీర్ఘకాలంలో అనేక అనారోగ్యాలకు దారి తీస్తుందంటున్నారు నిపుణులు. పనిఒత్తిడి, అసౌకర్యం తగ్గించుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఈ వెసులుబాటు కాస్తా ఇప్పుడు తప్పనిసరి అలవాటుగా మార్చేశారనీ చెబుతున్నారు. పిల్లలకు నడకవచ్చిన నాటి నుంచే తమంతట తాముగా కాలకృత్యాలు తీర్చుకోవడం క్రమంగా నేర్పాలట. లేదంటే వారికి టాయిలెట్ ట్రెయినింగ్ ఇవ్వడం కష్టమవుతుంది. అలాకాకుండా తాత్కాలికంగా మీ సౌకర్యం కోసం గంటల తరబడి డైపర్లను వేసి ఉంచడం వల్ల చెమట, తడి.. వంటివి చేరి బ్యాక్టీరియా రెట్టింపు అవుతుంది. ఆ తరువాత వాటిని ఎక్కువసేపు తీయకుండా ఉంచేయడం వల్ల యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశమూ ఉంది. అందుకే, గంటా రెండు గంటలు మినహా వాటిని వేయకపోవడమే మేలని సూచిస్తున్నారు. □



# నైపుణ్యాలు పెంచుకుంటున్నారా?



**నైపుణ్యం.. నిరంతర సాధన ఫలితం. అది అకస్మాత్తుగా వచ్చేది కాదు.. అన్నారు అబ్దుల్ కలాం.** చేసే పనిలోనైనా, కెరీర్‌లోనైనా.. వచ్చే మార్పుల్ని గమనిస్తూ.. నైపుణ్యాలను పెంచుకున్నప్పుడే బంగారు భవిష్యత్తు సొంతమవుతుంది. అయితే అలాంటి సాధన చిన్న వయసు నుంచే అలవర్చుకోవాలంటున్నారునిపుణులు. ఇలా సొంతం చేసుకున్న నైపుణ్యాలే మన తరగని ఆస్తులవుతాయని, అవే ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మనల్ని ఉన్నతంగా నిలబెడతాయని చెబుతున్నారు.

**మార్పు మంచిదే!....** ప్రస్తుతం మన రోజువారీ జీవితాలే కాదు. కెరీర్ కూడా టెక్నాలజీతో ముడిపడిపోయిందని చెప్పాలి. ఇక భవిష్యత్తులో ఇది మరెంత అడ్వాన్స్‌డ్‌గా మారనుందో ఊహించగలం. ఈ క్రమంలో టెక్నాలజీలో వస్తోన్న కొత్త పోకడల్ని అవపోసన పట్టడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఇందుకు మారుతోన్న సాంకేతికతకు అనుగుణంగానే కొత్త కోర్సులు నేర్చుకోవడానికి ఉత్సుకత చూపాలి. ఎలాంటి కొత్త బాధ్యతనైనా అందిపుచ్చుకునే నేర్పును అలవర్చుకోవాలి.

**కమ్యూనికేషన్ ముఖ్యం ....** చాలామందికి నలుగురిలో మాట్లాడాలంటే ఏదో తెలియని బిడియం, భయం ఉంటాయి. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగాలనుకునే వారికి ఇవే పెద్ద అవరోధాలుగా మారుతున్నా యంటున్నారు నిపుణులు. పైగా రిమోట్ వర్కింగ్ వాతావరనంలో మీరు మీ బృందంతోనే కాదు.. ఇతర కంపెనీ బృందాలతో, విదేశీ టీమ్‌తోనూ పని/ప్రాజెక్ట్ గురఆఇంచి మాట్లాడాల్సి రావచ్చు. మీ ఆలోచనల్ని వారితో పంచుకోవాల్సిన అవసరం ఏర్పడచ్చు. ఇలాంటప్పుడు చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు.. వంటివన్నీ ముందు నుంచే అలవర్చుకోవడం మంచిది.



**విశ్లేషించగలగాలి....** చాలామందికి నలుగురిలో మాట్లాడాలంటే ఏదో తెలియని బిడియం, భయం ఉంటాయి. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగాలనుకునే వారికి ఇవే పెద్ద అవరోధాలుగా మారుతున్నాయంటున్నారు నిపుణులు. మీరు మీ బృందంతోనే కాదు. ఇతర బృందాలతో సైతం పని/ప్రాజెక్ట్ గురించి మాట్లాడాల్సి రావచ్చు. మీ ఆలోచనల్ని వారితో పంచుకోవాల్సిన అవసరం ఏర్పడచ్చు. ఇలాంటప్పుడు చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు.. వంటివనీనన ముందు నుంచే అలవర్చుకోవడం మంచిది.

**పోటీని తట్టుకునేలా...** ఈ రోజుల్లో పోటీ లేని రంగం, కెరీర్ లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఇది భవిష్యత్తులో మరింత తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. అలాగని భయపడిపోతే ముందుకు సాగలేం. అందుకే ఈ పోటీని తట్టుకొని నిలబడాలంటే.. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి. ఎంచుకుననన రంగంలో పోటీని అధిగమించడానికి అవసరమైన అన్ని నైపుణ్యాలను సొంతం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు మన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. ఈ లక్షణాలు ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా ముందుకు నడిపించడంతో పాటు.. విజయం సాధించేలా చేస్తాయి. □

# ముువ్వన్నెల ఇడ్లీలు..

**కావలసినవి :** ఉప్మారవ్వ-రెండు కప్పులు, పెరుగు-ముప్పావు కప్పు, నీళ్లు-అరకప్పు, ఉప్పు-తగినంత, తురిమిన క్యారెట్, తురిమిన పాలకూరకట్ట-ఒకటి చొప్పున.



**తయారీ :** వెడల్పాటి గిన్నెలో ఉప్మారవ్వ, పెరుగు, ఉప్పు వేసి బాగా కలిపి అరగంటపాటు నాబెట్టాలి. ఈలోగా రెండు మందపాటి గిన్నెల్లో నీళ్లు వేడిచేసి క్యారెట్, పాలకూర తురుము వేసి ఉడికించాలి. వీటిని వేర్వేరుగా మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు నానబెట్టిన రవ్వను మూడు సమాన భాగాలు చేయాలి. ఒక భాగంలో క్యారెట్ పేస్టు, మరోదాంట్లో పాలకూర పేస్టు వేయాలి. ఇప్పుడు చిటికెడు ఉప్పువేసి బాగా కలపాలి. ఇడ్లీ స్టాండులోని రేకులకు నూనె రాసి.. మూడు రంగుల ఇడ్లీలు వేసి.. పది నిమిషాలపాటు ఉడికించాలి. ఐదు నిమిషాలపాటు మూత తీయకుండా ఉంటే ఆవిరికి బాగా ఉడుకుతాయి. అలాగే ఒకే ఇడ్లీలో మూడు రంగులూ వచ్చేలా కూడా వేసుకోవచ్చు. వీటిని కొబ్బరి లేదా టొమాటో చట్నీతో తింటే బాగుంటాయి.

# కొబ్బరి లడ్డూలు

**కావలసినవి :** కొబ్బరి తురుము-ఒకటిన్నర కప్పు, కండెన్స్‌డ్ మిల్క్-పావుకప్పు, యాలకుల పొడి- పావుటీస్పూన్లు.

**తయారీ :** పావు కప్పు కొబ్బరితురుమును పక్కన పెట్టుకోవాలి. మిగతా కొబ్బరి తురుము, కండెన్స్‌డ్ మిల్క్, యాలకుల పొడిని మదపాటి గిన్నెలో వేసి వేడిచేయాలి. తక్కువ మంట మీద కలుపుతూ ఐదు నిమిషాలు ఉడికించాలి. పాలు పోసి మరికాసేపు ఉంచిన తర్వాత చల్లార్చాలి. ఈ మిశ్రమాన్నిమూడు సాన భాగాలు చేయాలి. ఒక భాగంలో ఆరెంజ్, మరో భాగంలో పచ్చ రంగు ఫుడ్ కలర్ వేసి బాగా కలపాలి. చల్లారిన తర్వాత మూడు రంగులడ్డూలను చుట్టుకోవాలి. ప్లేటులో ముందుగా ఆరెంజ్, తర్వాత తెలుపు చివరగా పచ్చరంగు లడ్డూలను అమర్చాలి. మూడు రంగుల లడ్డూలు చూడముచ్చటగా భలే ఉంటాయి. □



# గౌతముడి తిరస్కరణ

సిద్ధార్థుడు వివిధ ప్రాంతాలు తిరుగుతూ ధర్మబోధలు చేస్తున్నాడు. ఒకరోజు ఓ పిసినారి వ్యాపారి ఇంటి ముందు నిలబడి ఆహారం అర్థించగా అతడు పరుష పదజాలంతో దూషించాడు. తథాగతుడు చిరునవ్వుతో వెళ్లిపోయాడు. అలా గౌతముడు వెళ్లి నప్పుడల్లా ఆ వ్యాపారి తిట్టి పంపాడు. బుద్ధుడి ముఖంలో ప్రసన్నత చెదరలేదు. కొన్నాళ్లకు వ్యాపారి ఇంట్లో ఆహారం మిగిలిపోయింది. అది వృథా అవుతుందని బౌద్ధ బిక్షువుల కోసం ఎదురుచూస్తున్నాడతడు. ఎప్పటిలాగానే బుద్ధుడు అతని ఇంటి ముందుకు వచ్చాడు. వ్యాపారి మిగిలిన ఆహారాన్ని తీసుకొచ్చి ఇవ్వబోయాడు. సిద్ధార్థుడు సున్నితంగా తిరస్కరించాడు. ఎందుకు తీసుకోవడంలేదు? అనడిగాడు వ్యాపార. నాకు అవసనరం లేదు. నేను తీసుకోలేదు కనుక అది నీ దగ్గరే ఉంది. అలానే ఇన్నాళ్లూ నీ తిట్లూ నిందలనూ కూడా నేను స్వీకరించలేదు కనుక అవి నీ దగ్గరే ఉన్నాయి. అంటూ బదులిచ్చాడు. ఇంతకాలం తానెంత మూర్ఖంగా ప్రవర్తించాడో, కఠిన పద జాలంతో ఎంతమందిని హింసించాడో అర్థమై చింతించాడు వ్యాపారి. ఆ తర్వాతెన్నడూ పిసినారితనం చూపలేదతడు. అడగకుండానే ధనం పంచేవాడు. □



ఆధ్యాత్మికం

## యాంటీ డోపింగ్‌లో.. బ్యాడ్మింటన్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌పై వేటు



**ఢిల్లీ:** టోక్యో-2020 పారా ఒలింపిక్స్ క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన భారత్ బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌పై వేటు పడింది. యాంటీ డోపింగ్‌కు సంబంధించిన దానిపై 18 నెలల పాటు అతనిపై నిషేధం విధిస్తూ బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ నిర్ణయం తీసుకుంది. యాంటీ డోపింగ్ నియమావళిని ఉల్లంఘించిన నేపథ్యంలో వేటు వేయాల్సి వచ్చిందని వరల్డ్ ఫెడరేషన్ ప్రకటించింది. 12 నెలల వ్యవధిలోనే 35 ఏళ్ల షట్లర్ భగత్ మూడు సార్లు పరీక్షలో విఫలమైనట్లు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్ తెలిపింది. దీంతో ప్రమోద్ భగత్ పారిస్ 2024 పారా ఒలింపిక్ గేమ్స్‌కు దూరమయ్యాడు. భగత్ చేసిన అప్పీన్‌ను సీఏఎస్ అప్పీల్స్ డివిజన్ జూలై 29వ తేదీన రద్దు చేసింది. దీంతో తాజాగా అతనిపై అనర్హత వేటు వేస్తూ తక్షణం ఇది అమల్లోకి వర్తిస్తుందని వెల్లడించింది. కాగా ఇటీవల థాయ్‌ల్యాండ్‌లో జరిగిన పారా బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్ఎల్3 టైటిల్‌ను ప్రమోద్ భగత్ నిలబెట్టుకున్నాడు. ఫైనల్లో అతను ఇంగ్లండ్‌కు చెందిన డానియల్ బేతల్‌ను ఓడించాడు. 14-12, 21-15, 21-15 స్కోరుతో డానియలపై భగత్ గెలిచాడు. సింగిల్స్‌లో నాలుగు సార్లు ప్రపంచ టైటిళ్లు అతను సొంతం చేసుకున్నాడు.

## అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ నుండి తప్పుకున్న శ్రీజ



**ఢిల్లీ:** భారత్ నెంబర్ వన్ టేబుల్ టెన్నిస్ (టీటీ) ప్లేయర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) సీజన్ నుండి తప్పుకుంది. ఒత్తిడి కారణంగా ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ సీజనుకు తాను దూరం అవుతున్నట్లు ఆమె ప్రకటించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్-2024 టేబుల్ టెన్నిస్ మహిళల సింగిల్స్‌లో ప్రీక్వార్టర్స్‌కు చేరి ఆకట్టుకున్నా 26 ఏళ్ల శ్రీజ ఆరు వారాల పాఉట విశ్రాంతి తీసుకోనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్‌లో ఆడలేకపోవడం బాధగా ఉందని తెలిపింది. అయితే వైద్యులు తనకు విశ్రాంతి అవసరమని సూచించడంతో సీజన్ నుండి తప్పుకోక తప్పడం లేదని పేర్కొంది. లీగ్‌లో శ్రీజ జైపూర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉండగా, ఆమె స్థానంలో ఫ్రాంచైజీ నిత్యశ్రీ మణిని ఎంపిక చేసుకుంది.

## రిటైర్ అయిన క్రికెటర్ల కోసం ప్రత్యేక టి 20 లీగ్

### ఐపిఎల్ తరహాలో మరో ఫ్రాంచైజీ లీగ్‌కు బిసిసిఐ




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తరహాలోనే మరో ఫ్రాంచైజీ లీగ్‌కు భారత్ క్రికెట్ నియంత్రన మండలి (బిసిసిఐ) శ్రీకారం చుడుతోంది. అయితే ఈ టీ 20 టీగ్ రిరైట్ అయిన క్రికెటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. ఇందుకు వేలం ప్రాతిపదికన ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లను ఎంపిక చేసుకునే అవకాశం ఫ్రాంచైజీలకు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లలో కొందరు లెజెండ్స్ లీగ్ క్రికెట్ వంటి పొట్టి ఫార్మాట్ టోర్నీల ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేశ్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ తదితర మాజీలు ఇందులో భాగమవుతున్నారు. అయితే ఇలా ప్రైవేటు లీగ్‌లలో కాకుండా భారత్ క్రికెట్ బోర్డు నేతృత్వంలోని లీగ్‌లో ఆడాలని భారత్ మాజీ క్రికెటర్లు బిసిసిఐకు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో బిసిసిఐ మాట్లాడుతూ టీ 20 లీగ్ నిర్వహణకు సంబంధించి మాజీ క్రికెటర్ల నుండి ప్రతిపాదన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ ప్రపోజల్‌ను పరిగణనలోకి తీసుకుని అందుకు సాధాసాధ్యాలను పరిశీలించే ప్రక్రియ జరుగుతోందని వెల్లడించారు. అయితే భారత్ క్రికెట్ బోర్డు ఐపీఎల్‌తో పాటు, మహిళా ప్రీమియర్ లీగ్‌ను కూడా నిర్వహిస్తోంది. వీటికి తగినట్లుగా ఈ సారి ఐపీఎల్ మెగా వేలం కూడా జరగబోతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు లీగ్‌ల నిర్వహణ, వేలానికి సంబంధించిన పనుల్లో బిసిసిఐ బిజీగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో మాజీ క్రికెటర్లు ప్రతిపాదించినట్లు లెజెండ్స్ లీగ్ నిర్వహించడం ప్రశ్నార్థకమే అవుతోంది.

# పారిస్‌లో భారత్ టాప్ రికార్డులు

## మెడల్స్ లేకున్నా రివార్డులే ఘనం




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ అథ్లెట్లు ఆశించిన స్థాయిలో మెడల్స్ తీసుకురాకపోయినా, ప్రతిష్టాత్మమైన రివార్డులు మాత్రం తెచ్చిపెట్టారు. మరి కొందరు అథ్లెట్లు తమ రికార్డులు తామే బ్రేక్ చేశారు. ఈ ఒలింపిక్స్‌లో ఇండియా 16 క్రీడాంశాల్లో 117 మంది క్రీడాకారులు జంబో టీమ్‌గా పాల్గొన్నా కేవలం 6 పతకాలకు మాత్రమే పరిమితమయ్యారు. వీటిలో ఒక రజతం, 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇందులో ఒక్కటి కూడా స్వర్ణం సాధించ లేకపోయారు. అయితే రివార్డులు, రికార్డులు మాత్రం సాధించారు. స్వాతంత్ర్యానంతరం ఒకే ఎడిషన్‌లో మల్టీపుల్ మెడల్స్ సాధించిన తొలి ఇండియాన్‌గా మను బాకర్ నిలిచారు. 1900లో నార్మన్ ప్రిచర్డ్ కూడా ఈ ఘనత సాధించాడు. ఈ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, మిక్స్‌డ్ 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో సరబ్ జోత్ సింగ్ జోడీతో కలిసి మరో కాంస్యాన్ని గెలుచుకుని రికార్డు సృష్టించింది. అలాగే ఈ ఒలింపిక్స్ వేదికగా హాకీలో భారత్‌కు కాంస్యం తెచ్చిపెట్టడంలో హర్మన్ ప్రీత్ సింగ్ కీకంగా వ్యవహరించాడు. ఇండియా సాధించిన 15 గోల్స్‌లో 10 గోల్స్ అతను చేసినవే. ఇక భారత్ షూటింగ్‌లో 2012 తర్వాత మరో 12 ఏళ్ల అనంతరం తొలిసారిగా పతకాన్ని సాధించింది. ఇక 2008లో రెజ్లర్ సుశీల్ కుమార్ భారత్‌కు రజతాన్ని సాధించాడు. అప్పటి నుండి ఒలింపిక్స్‌లో వరుసగా ఈ ఈవెంట్‌లో పతకాలు వస్తున్నాయి. అలా ఈ పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లర్ సెహ్రావాత్ పతకాన్ని సాధించి ఆ ఆనవాయితీని కొనసాగించాడు. దీంతో ఒలింపిక్స్ చరిత్రలో రెజ్లింగ్‌లో భారత్‌కు ఇది ఎనిమిదో పతకం. కాగా అర్జున్ బబుటా, మీరాబాయి దాను, లక్ష్యసేన్, అనంత్ జీత్ సింగ్ నారుకా-మహేశ్వరీ చౌహాన్‌ల మిక్స్‌డ్ షూటింట్ టీం, ఆర్చర్లు అంకితా బకత్-బొమ్మదేవర ధీరజ్ పతకానికి ఒక్క అడుగు దూరంలో (3వ స్థానం కాంస్యం) అంటే నాలుగో స్థానంలో నిలిచారు. ఫైనల్ చేరడానికి ముందు బౌట్స్‌లో వరుసగా మూడింటిలోనూ విజయం సాధించిన వినేశ్ ఫోగాట్, ఫైనల్ బౌట్‌కు ముందు 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉండటంతో అనర్హత వేటుకు గురై పోటీ నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. జపాన్‌కు చెందిన యూ సుసాకీ ఇంటర్నేషనల్ పోటీల్లో ఒక్క సారి కూడా ఓడింది లేదు. పారిస్ ఒలింపిక్స్‌లో వినేశ్ ఫోగాట్‌తో తలపడ్డాక ముందు 82-1గా మారిపోయింది. ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియాపై 52 సంవత్సరాల తర్వాత ఇండియా విజయాన్ని నమోదు చేసింది. 1972 తర్వాత కంగారూలను 3-2 తేడాతో ఓడించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. కాగా 21 సంవత్సరాల 24 రోజుల వయసు ఉన్న రెజ్లర్ అమన్ సెహ్రావత్ వ్యక్తిగత ఈవెంట్‌లో ఒలిపింక్ పతకం సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. అంతకంటే ముందు ఈ ఘనతను 21 సంవత్సరాల ఒక నెల 14 రోజుల వయస్సున్నప్పుడు పివీ సింధు సాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించిన మీరా బాయి దాను మల్టిపుల్ మెడల్‌స దక్కించుకున్న నీరజ్ చోప్రా, మను బాకర్, హాకీ టీం జాబితాలో చేరే అవకాశాన్ని 2 కెజీల దూరంలో చేజార్చుకుంది. 114 కేజీలను ఎత్తాల్సి ఉండగా, చివరిగా వేసిన 2 కేజీల బరువును ఎత్త లేకపోయింది.

# ఆస్ట్రేలియా పర్యటన ఖరారు

## 32 యేళ్ల తర్వాత 5 టెస్ట్‌ల సిరీస్

### 1991-92లో ఆసిస్‌తో భారత్ చివరి టెస్ట్ మ్యాచ్‌లు




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటను టీమిండియా షెడ్యూల్ ఖరారైంది. 2024-25 సంవత్సరంలో మూడు దశాబ్దాల తర్వాత ఇప్పుడు ఆసిస్‌తో టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనున్నడంతో ఆస్ట్రేలియా పర్యటన టీమిండియాకు ప్రత్యేకతను కలిగిస్తోంది. ఆస్ట్రేలియా, టీమిండియా జటన మధ్య 2024-25లో మళ్లీ 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జరుగనున్నాయి. చివరిసారిగా 1991-92 ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-ఆసిస్ మధ్య 5 టెస్టుల సిరీస్ జరిగింది. ఈ టీమ్ ఇండియా పర్యటనలో షేన్ వార్న్ అరంగేట్రం చేశాడు. ఈ టూర్‌లో ఆడిన ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 4-0తో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత టీమ్ ఇండియాలోని ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆ సమయంలో భారత్ క్రికెట్ జట్టులో భాగం కాలేదు. అప్పుడు భారత్, ఆసిస్ మధ్య చివరి 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరిగినప్పుడు రోహిత్ శర్మ వయస్సు కేవలం 5 సంవత్సరాలు, విరాట్ కోహ్లీ వయస్సు 4 సంవత్సరాలు కావడం గమనార్హం. దీంతో రెండు జట్ల మధ్య జరగనున్న ఈ సిరీస్‌కు ఎంతో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. 32 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఇరు జట్లు 2024-25లో మొదటిసారి 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడబోతున్నాయి. దీనికి సంబంధించి 5 టెస్టుల సిరీస్ షెడ్యూల్ కూడా విడుదలైంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో జరుగనున్న ఈ పర్యటనలో 5 టెస్టుల సిరీస్ ఈ ఏడాది నవంబరులో ప్రారంభమై 2025 జనవరి వరకూ కొనసాగుతుంది.

**నవంబరు 22 నుండి జనవరి 7 వరకూ టెస్ట్ లిసీస్**

ఇకభారత్, ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే మొద టి టెస్టు నవంబరు 22 నుండి 26వ తేదీ వరకూ ఆస్ట్రేలియా లోని పెర్త్‌లో జరుగుతుంది. రెండవ టెస్ట్ డిసెంబరు 6వ తేదీ నుండి 10వ తేదీ వరకూ ఆడిలైడ్‌లో డే అండ్ నైట్ మ్యాచ్‌లు, మూడో టెస్టు డిసెంబరు 14వ తేదీ నుండి 18వ తేదీ వరకూ బ్రిస్బేన్‌లో, నాల్గవ టెస్ట్ డిసెంబరు 26వ తేదీ నుండి 30వ తేదీ వరకూ మెల్బోర్న్‌లోను, ఐదవ టెస్ట్ జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకూ సిడ్నీలోనూ జరగనున్నాయి. ఈ 5 టెస్టుల సిరీస్‌లో ఒక టెస్టు మ్యాచ్‌లు మాత్రం పగలు, రాత్రి జరుగుతాయి. భారత్ వెలుపల టీమిండియాకు ఇది రెండో డే అండ్ నైట్ టెస్టు కావడం విశేషం. దీనికి ముందు కూడా టీమిండియా ఆస్ట్రేలియాతో డే అండ్ నైట్ టెస్ట్ ఆడింది. అయితే అందులో భారత్ జట్టు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

# గ్రీన్ ఎనర్జీ కోసం పన్ను రాబడి ముఖ్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశంలో పునరుత్పాదక శక్తి పెంపుదలపై దృష్టిసారించిన నేపథ్యంలో గ్రీన్ పవర్ కోసం వివిధ ఆవిష్కరణలకు సంబంధించి గ్లోబల్ ఫండ్స్ అందుబాటులో లేనప్పుడు పన్ను రాబడి ద్వారా వచ్చే నిధులు ఈ రంగానికి ఉపయోగపడుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 13న చెప్పారు.

### నిర్మలా సీతారామన్



భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో మాట్లాడిన ఆమె, పన్నులను సున్నాకు తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను. కానీ దేశం ముందున్న సవాళ్ల కారణంగా భారతదేశ పన్నులను శూన్యంగా చేయలేదని ఆమె అన్నారు. భారత్ స్వంత నిధులతో శిలాజ ఇంధనం నుంచి పునరుత్పాదక శక్తికి మారడానికి ముందుకు సాగుతుంది. ఈ దిశగానే భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికోసం ప్రపంచ నిధులకు వేచి ఉండలేము. పునరుత్పాదక శక్తి పరివర్తన స్థిరంగా ఉండాలంటే, వినూత్న పరిష్కారాలు అవసరం. పన్నుల ద్వారా వచ్చే డబ్బును పరిశోధనలకు నిధులు సమకూర్చేందుకు చాలా ముఖ్యం అని నిర్మలా సీతారామన్ అన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం ఇంధన నిల్వలో అగ్రగామిగా ఉండాలి. సౌరశక్తిని నిల్వ చేసుకునే సామర్థ్యం మనకు లేదు. దీనికి నిల్వ చేయడానికి బ్యాటరీ సామర్థ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. బ్యాటరీ నిల్వలో భారతదేశం ముందంజలో నిలిచే వరకు, దేశం బొగ్గు, ముడి చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతూ, 2024 మార్చిలో ఏఐ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ కేటాయింపులను కేబినెట్ ఆమోదించిందని చెప్పారు. అంతేకాకుండా సెమీ కండక్టర్ చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ కోసం భారతదేశం మూడు యూనిట్లను ఏర్పాటు చేసినట్లు సీతారామన్ అన్నారు.

## మోర్గాన్ స్టాన్లీ నుంచి అదానీ గ్రూప్‌నకు ఊరట!




**వాషింగ్టన్, ఆగస్టు 13:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నుంచి రెండో విడత ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ (ఎంఎస్‌సిఐ) ఊరటనిచ్చింది. ఇప్పటి వరకు ఆ గ్రూపు విషయంలో విధించిన ఆంక్షలను తొలగిస్తున్నట్లు పేర్కొంది. 'ఆగస్టు 2024 నుంచి ఇండెక్స్ రివ్యూలో మార్పులు చేస్తున్నాం. అదానీ గ్రూప్, దానికి సంబంధించి సెక్యూరిటీలను నంబర్ ఆఫ్ షేర్స్, (ఎన్ఓఎస్), ఫారెన్ ఇన్‌క్లూసన్ ఫ్యాక్టరీ (ఎఫ్ఐఎఫ్), డొమెస్టిక్ ఇన్‌క్లూసన్ ఫ్యాక్టరీ (డిఐఎఫ్) వీటి పరిధిలోకి తీసుకొస్తున్నాం. వీటిని గతంలో వాయిదా వేసిన విషయం విదితమే. ఎంఎస్‌సిఐ అదానీ గ్రూప్, దాని అనుబంధ సెక్యూరిటీల రివ్యూను కొనసాగిస్తుంది. వీటిల్లో ఫ్రీఫ్లోట్ షేర్లు కూడా ఉంటాయి అని ఎంఎస్‌సిఐ ఒక ప్రకటనలో పేర్కొంది. తాజాగా మోర్గాన్ స్టాన్లీ నిర్ణయంతో అదానీగ్రూప్‌లోకి విదేశీ పెట్టుబడులు వచ్చేందుకుమార్గం మరింత తేలికైంది. వచ్చే కొన్ని వారాల్లో దాదాపు రూ.10వేల కోట్ల పెట్టుబడులు రావచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో పాటు వేర్వేరు పెట్టుబడిదారులు ఈ గ్రూపులో ఇన్వెస్ట్ చేయడం కూడా పెరుగుతుంది. ఈ ప్రకటనతో అదానీగ్రూప్ షేర్ల మెజార్టీ కంపెనీల వాటాలు మంగళవారం లాభాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు మాత్రం ఒకశాతం వరకు నష్టపోయాయి. గత శనివారం సెబి చైర్మన్ మాధబి పురి బచ్‌పై అమె రికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌తో సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలు, సెబి విశ్వసనీయతపై దాడి అని, తమ వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నం అంటూ మాధవి, ఆమె భర్త ధావల్ పేర్కొన్న గంటల వ్యవధిలోనే హిండెన్‌బర్గ్ మరోసారిస్పందించింది. ఆమెకు వాటాలున్న కన్సల్టింగ్ సంస్థలకు సంబంధించిన వ్యవహారంలో ఎటువంటి తప్పుచేయలేదని ఆమె నిరూపించుకోవాలని సవాలు విసిరింది. బెర్ముడా/మారిషస్ ఆఫ్‌షోర్ ఫండ్లలో తనకు పెట్టుబడులు ఉన్నట్లు ఆమె ఒప్పుకొన్నారని, అదానీ సంస్థలో డైరెక్టరుగా ఉన్న తన భర్త బాల్యమిత్రుడు ఆ ఫండ్‌ను నిర్వహించినట్లు కూడా ధ్రువీకరించారని హిండెన్ బర్గ్ పేర్కొంది.

## ఆ కాల్స్‌ను వెంటనే ఆపండి: ట్రాయ్ ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** స్పామ్ కాల్స్‌కు సంబంధించి టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ కీలక ఆదేశాలు ఇచ్చింది. అన్ రిజిస్టర్డ్ టెలీ మార్కెటర్ల నుంచి ప్రమోషనల్ కాల్స్, ప్రీ రికార్డెడ్ లేదా కంప్యూటర్ జనరేటెడ్ కాల్స్‌ను తక్షణమే నిలిపివేయాలని టెలికం కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమలు చేయాలని సూచించింది. స్పామ్ కాల్స్‌పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ ఆదేశాలు ఇచ్చింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అన్‌రిజిస్టర్డ్ టెలీ మార్కెటర్ల నుంచి వస్తున్న కాల్స్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆయా అన్ రిజిస్టర్డ్ టెలీ మార్కెటర్ల డేటాను సమర్పించాలంటూ టెల్కోలకు ట్రామ్ ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఈ క్రమంలోనే మంగళవారం ఆ తరహా కాల్స్‌ను తక్షణం నిలిపివేయాలని సూచించింది. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా ఈ తరహా కాల్స్ చేస్తే రెండేళ్ల పాటు యాక్సెస్‌ను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఆ సంస్థను రెండేళ్ల వరకు బ్లాక్ లిస్ట్‌లో పెడతామని పేర్కొంది. తక్షణ ఆదేశాలు పాటిస్తూనే స్పామ్ కాల్స్‌పై ఏమేం చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని టెల్కోలను ట్రాయ్ ఆదేశించింది. ఎప్పటిలాగే ప్రతినెలా ఒకటో తేదీ, 16వ తేదీన సంబంధిత డేటాను సమర్పించాలంది. ఈ అంశంపై గత వారం జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్, వొడాఫోన్ ఐడియా, టాటా టెలీ సర్వీసెస్ వంటి మొబైల్ కంపెనీల చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్లతో ట్రాయ్ చీఫ్ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడడం విశేషం.

## క్షీణించిన స్టాక్ సూచీలు



**ముంబై, ఆగస్టు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో స్టాక్‌నసలో అమ్మకాలకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, ఎఫ్ఐఐల విక్రయాలు కూడా ఇందుకు తోడయ్యాయి. ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3.5 శాతం మేర నష్టపోవడం సూచీల పతనాన్ని శాసించింది. ఆ బ్యాంకు వెయిటేజీని రెండు దశల్లో పెంచుతామంటూ ఎంఎస్‌సిఐ ప్రకటించడమే దీనికి కారణం. సెన్సెక్స్ ఉదయం 79,552.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లోకి వచ్చినా, వెంటనే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే బాటలో పయనించింది. ఇంట్రాడేలో 78,889.38 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 692.89 పాయింట్ల నష్టంతో 78,956.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 208 పాయింట్లు నష్టపోయి 24,139 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.99గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, టాటా స్టీల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, రిలయన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

## వాణిజ్యం

## యూనికామర్స్ 110% లాభంతో లిస్టింగ్




**ముంబై, ఆగస్టు 13:** యూనికామర్స్ ఇ-సొల్యూషన్స్ కంపెనీ లిస్టింగ్‌లో అదరగొట్టింది. మంగళవారం ఈ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.108తో పోలిస్తే ఎన్ఎస్ఇలో షేరు ఏకంగా 117.59శాతం లాభంతో రూ.235 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. అటు బిఎస్ఇలో 112.96శాతం ప్రీమియంతో రూ.230వద్ద అరంగేట్రం చేసింది. గతవారం ముగిసిన ఈ ఐపిఒకి 168 రెట్ల స్పందనలభించింది. యూనికామర్స్ ఇ-సొల్యూషన్స్ ఐపిఒ ధరల శ్రేణిని కంపెనీ రూ.102-108గా నిర్ణయించింది. ఐపిఒకు వచ్చిన కొన్ని గంటల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. ఐపిఒ కోసం 1,40,84,681 షేర్లను అందుబాటులో ఉంచగా, 2,37,11,72,994 బిడ్లు దాఖలయ్యాయి. సబ్‌స్క్రిప్షన్ ముగిసే సమయానికి నాన్ ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్లు 252.46 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ బయ్యర్లు విభాగంలో 138.75 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగంలో 130.99 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. 2012లో యూనికామర్స్ ఇ-సొల్యూషన్స్ స్థాపించారు. ఇది భారత్‌లో లెన్స్‌కార్ట్, టిసిఎస్, మామాఎర్త్, ఇమామీ, సెల్లో వంటి ప్రముఖ కంపెనీలకు సాఫ్ట్‌వేర్ సేవలు అందిస్తోంది. ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, సిఎల్ఎస్ఎ ఇండియా ఈ సంస్థకు బుక్ రన్నింగ్ మేనేజర్‌లుగా ఉన్నాయి. ఫస్ట్ క్రై మాతృ సంస్థ బ్రెయిన్‌బీ సొల్యూషన్స్ కూడా మంగళవారం మార్కెట్లోకి వచ్చింది. దీని ఇష్యూ ధర రూ.465 కాగా, ఎన్ఎస్ఇలో 40శాతం లాభంతో రూ.651తో ట్రేడింగ్‌ను ప్రారంభించింది. బిఎస్ఇలో 34.41శాతం ప్రీమియంతో 625 రూపాయల వద్ద లిస్టయింది. ఈ ఐపిఒకు 12.22 రెట్ల స్పందన లభించింది. ఐపిఒ కోసం 4,96,39,004 షేర్లను అందుబాటులో ఉంచగా, 60,64,29,472 బిడ్లు దాఖలయ్యాయి. 4,194 కోట్ల రూపాయల విలువైన ఐపిఒలో రిటైల్ పోర్షన్‌లో 2.31 రెట్లు, ఎన్ఐఐ కేటగిరి 4.68 రెట్లు, క్యూఐబి కోటాలో 19.30 రెట్లు దాఖలయ్యాయి.

## వచ్చే నెల జిఎస్‌టి కౌన్సిల్ భేటీ..




**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** జిఎస్‌టి మండలి తదుపరి సమావేశం తేదీ ఖరారైంది. సెప్టెంబర్ 9న కౌన్సిల్ భేటీకానుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో కౌన్సిల్ 54వ సమావేశం జరగనుందని జిఎస్‌టి కౌన్సిల్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. చివరి సారిగా జూన్ 22న భేటీ అయ్యింది. తదుపరి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిఎస్‌టి విషయంలో అత్యున్నత నిర్ణయాక మండలి అయిన జిఎస్‌టి కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థికమంత్రితో పాటు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. వచ్చేనెల జరగబోయే ఈ సమావేశంలో రేట్ల హేతుబద్ధీకరణపై చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పన్ను శ్లాబులను కుదించే అవకాశం ఉంది. గత సమావేశంలోనే ఈ మేరకు నిర్మలా సీతారామన్ ప్రకటన చేశారు. బీహార్ డిప్యూటీ సిఎం సుమంత్ చౌదరి దీనిపై ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. బీమాపై జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చిన వేళ ప్రస్తుతం ఉన్న జిఎస్‌టిని తగ్గించే అవకాశమూ ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.